


2వ పేజీలో..

నల్లగొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ యూనిట్‌ని ప్రారంభించి మంత్రి కోమటిరెడ్డి

2వ పేజీలో..


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 06, ఏప్రిల్ 2025 | 16 పేజీలు




# అంతా.. రామమయం

## శ్రీ కోదండ రామస్వామి ఆలయాలు ముస్తాబు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : శ్రీరామనవమి వేడుకలకు శ్రీ కోదండరామ స్వామి దేవాలయాలు ముస్తాబ్ అయ్యాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా దేవాలయాల్లో వేడుకల నిర్వహణకు ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు ఏర్పాటు పూర్తి గావించారు. శనివారము పలుచోట్ల శ్రీరామనవమి వేడుకలు ప్రారంభించారు. సీతారాముల కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు సిద్ధమవుతున్నారు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయాలు సిద్ధమయ్యాయి. విద్యుత్ దీపాలతో ఆలయాలను ఆకర్షణీయంగా అలంకరించారు. అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో సీతారాముల కళ్యాణాన్ని నిర్వహించేందుకు కళ్యాణాన్ని తిలకించేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు చర్యలు తీసుకున్నారు. హిందువులు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే పండుగ శ్రీరామనవమి.

- శ్రీరామనామ స్మరణతో మారుమోగనున్న ఆలయాలు
- ధర్మ సంస్థాపనార్థం అవతరించిన శ్రీ మహావిష్ణువు
- ఏడవ అవతారం రామాయణాన్ని పారాయణం
- నేడు శ్రీరామనవమి పర్వదినం






2 లో..

# కదులుతున్న.. అవినీతి డొంక

## అక్రమార్కుల గుండెల్లో పరిగెడుతున్న రైళ్లు

- నిర్వీర్యం అవుతున్న సహకార సంఘాలు
- సెక్షన్ 51 ఇంక్వేరీలో కాగితాలకే పరిమితం
- గుట్టురట్టు అవ్వకుండా పడరాని పాట్లు
- అక్రమాలపై కొరడా ఝులిపించడానికి సిద్ధమవుతున్న అధికారులు

భువనగిరి, ప్రభాతవార్త :

తవ్విన కొద్ది సహకార సంఘాల్లో అవినీతి అక్రమాలు వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో కొన్ని సహకార కేంద్రాలు వద్ద కొనుగోలు నిర్వహణ చేపట్టినందుకు వచ్చిన కమీషన్‌ను కనికటున కాకిలెక్కలు సృష్టిస్తున్నారు. 2017 -18 ఖరీఫ్ సీజన్ నుంచి 2023 -24 రబీ వరకు సుమారుగా రూ.35,16,552 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రూ.5,33,790 మంది రైతుల దగ్గర ఖరీదు చేసి

2 లో..



సెల్ మాయలో.... సొమ్ములు హాం ఫట్....

# సైబర్ పడగ నీడలో.. హుజూర్‌నగర్

- బలవుతున్న అమాయకులు
- అవగాహన సదస్సులు నిర్వహించినా తగ్గని కేసులు
- లక్షలు పోగొట్టుకుంటున్న బాధితులు
- తెలిసిన కేసులు కొన్ని..... తెలియనివి ఎన్నో.....
- డబ్బులు పోతే..... ఇక ఇంతే సంగతులు....
- రికవరీ చేసినా... దొరకని నేరస్తులు...

హుజూర్‌నగర్ (గరిడేపల్లి), ఏప్రిల్ 5, ప్రభాతవార్త :

సైబర్ నెరగాళ్లు హుజూర్నగర్ నియోజకవర్గ ప్రజలపై పడగ విప్పుతున్నారు...... సైబర్ నేరాల బారిన పడి బాధితులు లక్షల రూపాయలు పోగొట్టుకుంటున్నారు...... డబ్బుల పోయిన విషయం బయటకు తెలిస్తే పరువు పోతుందని భయపడి జరిగిన

# కోదాడ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో అగ్నిప్రమాదం

## తృటిలో తప్పిన పెను ప్రమాదం



3వ పేజీలో..

# కదులుతున్న అవినీతి డొంక

**(మొదటి పేజీ తరువాయి..)**

సుమారుగా 7,71,47,04,366లు రైతుల ఖాతాలో ప్రభుత్వం జమ చేసింది. ప్రభుత్వం ఆర్థికంగా చితికిపోయి అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడుతున్నా సహకార సంఘాలకు చేయూత అందించాలనే లక్ష్యంతో 2017 -18 నుంచి ప్రతి ధాన్యం కొనుగోలు నిర్వహణ బాధ్యతను అధిక మొత్తంలో సహకార సంఘాలకు అప్పగించింది. క్వింటాల ధాన్యం తూకం వేసి మిల్లర్లకు ఎగుమతి చేసేందుకు కమీషన్ రూపకంగా సహకార సంఘాలకు క్వింటాల ధాన్యానికి రూ.32లు చొప్పున ప్రతి సీజన్‌లో కమీషన్ రూపకంగా లక్షల రూపాయలు రైతుల ఖాతాలో జమ అవుతున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో 21 సహకార సంఘాల పరిధిలో ధాన్యాన్ని తూకాలు కొనుగోలు చేసినందుకు ప్రభుత్వం నుంచి సుమారుగా 67,28,86,782లు సహకార సంఘాలకు విడుదల చేసింది. నిండు గల్లపెట్టెతో కళకళలాడుతున్న సహకార సంఘాలను జలగళ్ళ పీల్చి పిప్పి చేస్తూ నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నా అక్రమార్కులపై కొరడా ఝులిపించాల్సిన ఆడిటర్లు సైతం మొక్కుబడి తనిఖీలకే పరిమితం అయ్యి చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. దీంతో జిల్లాలో కొన్ని సహకార సంఘాల్లో అక్రమాల రాజ్యం ఏలుతున్నాయి. సహకార వ్యవస్థను నిలువునా దోచుకుంటున్నా ... వారి బాగోతాలను తీగ లాడితే అవినీతి డొంకలు కదులుతున్నాయి. సహకార సంఘాల్లో ధాన్యాన్ని తూకం వేయగా వచ్చిన కమీషన్‌ను కరగదీయడంపై కన్నేసిన అక్రమార్కులు తప్పుడు గణాంకాలు, కాకిలెక్కలు సృష్టిస్తూ అభివృద్ధి పనులు చేపట్టినట్లు బిల్లులు సృష్టిస్తూ లక్షల రూపాయల దుర్వినియోగానికి పాల్పడుతు న్నారన్న ఆరోపణలు జిల్లాలో గుప్పుమంటున్నాయి. కొన్ని సహకార సంఘాల పరిధిలో పెట్రోల్‌బంకుల, గోదాంల, సహకార సంఘాల భవనాల నిర్మాణాల పేరిట నిర్మాణాలు చేపట్టి చేసిన పనికి రెండితలు తప్పుడు రికార్డులు సృష్టించి నిధులను బోన్ చేస్తున్నారని ఆరోపిస్తూ కొన్ని సంఘాలపై జిల్లా, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెళ్ళిణ సంఘటనలు సైతం లేకపోలేదు. లక్షల రూపాయలను కరగదీస్తూ ఏర్పాటు చేసిన పెట్రోల్‌బంకులు యేండ్లు గడిచిపోతున్నా ప్రారంభానికి నోచుకోకుండా పోతున్నా అటువైపు కన్నెత్తి చూసే నాథుడే కరువయ్యారు. ప్రధానంగా దత్తప్పగూడెం, చిరగూడూరు గ్రామంలో లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన పెట్రోల్‌బంకులు నిరూపయోగంగానే దర్శనమివ్వాల్సిన దుస్థితి దాపురించింది.

**-వ్యక్తిగత రుణాల పేరిట భారీ దోపిడి**

జవసత్వాలు లేని సహకార సంఘాలకు ఆర్థిక పరిపుష్టి కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు బాధ్యతలను సంఘాలకు అప్పగిస్తే వచ్చిన డబ్బులను పారదర్శకంగా రైతు సంక్షేమ అభివృద్ధి పనులను చేపట్టాల్సిన కొన్ని సొసైటీల నిర్వహకులు నిధుల కరగదీయడం వైపు దృష్టి సారిస్తున్నారే తప్ప క్షేత్రస్థాయిలో ఉపయోగకరమైన పనులు చేపట్టడం లేదన్న ఆరోపణలు లేకపోలేదు. జిల్లా పరిధిలోని కొన్ని సొసైటీలు అడ్డగోలుగా వ్యక్తిగత రుణాలను మంజూరు చేస్తున్నారే తప్ప తిరిగి రికవరీ చేయడంలో నిర్లక్ష్యం చూపుతుండడంతో దివాళా తీసే పరిస్థితులు నెలకొన్నాయి. కాగా మోత్కూరు, అడ్డగూడూరు సహకార సంఘాల్లో సిబ్బందికి నెల వారీ వేతనాలు చెల్లించడానికే పడరాని పాట్లు పడుతున్నారు.

**-కాగితాలకే పరిమితం అయిన సెక్షన్ 51 ఇంక్వైరీలు**

నిబంధనలను తుంగలో తొక్కుతూ నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపణలు వచ్చినా సహకార సంఘాలపై సమగ్ర విచారణ జరిపించాలని, రాష్ట్ర కో.ఆపరేటివ్ ఉన్నతాధి కారులు సెక్షన్ 51 ఇంక్వైరీకు ఆదేశించినా విచార ణలు మాత్రం ముందుకు కదలడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. యాదాద్రి భ/వనగిరి జిల్లా వలిగొండ సహకార కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యక్తిగత రుణాల కింద 1400ల మంది లబ్ధిదారులకు బైక్ రుణాలు ఇచ్చారని, 2014 నుంచి 2023 మధ్యకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల పేరిట అడ్డగోలుగా నిబంధనలకు విరుద్ధంగా నిధులను ఖర్చు చేశారని, 2015 -17 సంవత్సరం మధ్యకాలంలో బైలా విరుద్ధంగా క్యాష్ క్రెడిట్‌లోన్‌లు ఇచ్చారని, 2020వ సంవత్సరంలో ఎటువంటి హామీలు లేకుండా 5 ట్రాక్టర్‌లోన్‌లు ఇచ్చారని, అందులో ఇప్పటికి కొంతమంది తిరిగి లోన్ కట్టడం లేదంటూ ఆ సొసైటీ పరిధిలోని కొంతమంది ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేయడంతో మార్చి 18, 2025న ఆర్సీ నెంబర్.2/51 ప్రకారం సెక్షన్ 51 కింద విచారణ జరపాలటూ స్పష్టమైన ఆదేశాలను జారీ చేశారు. నెల రోజులు కావస్తున్నా .. విచారణ నివేదిక ఉన్నతాధికారులకు చేరలేదని తెలుస్తుంది. ఆర్థిక వ్యవహారాలను నిజాయతీగా చూడాల్సిన కొందరు ఆడిటర్లు దొడ్డిదారి బేరాసారాలు కుదుర్చుకుని ఉన్నతాధికారులకు తప్పుడు చేరవేస్తున్నందునే సహకార సంఘాల్లో నిధుల దుర్వినియోగానికి అడ్డుకట్ట పడడం లేదన్న ఆరోపణలు లేకపోలేదు. జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా నిధులను వినియోగిస్తూ రైతులకు పారదర్శకమైన సేవలను అందించాలనే బృహత్కర లక్ష్యంతో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నా యాదాద్రి భువనగిరి జిల్లాలో మాత్రం ఆడిటర్లు మాత్రం అక్రమార్కులతో చేతులు కలుపుతుండడంతో యద్దేశ్చగా లక్షల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అవుతున్నాయన్నా ఆరోపణలు ఉన్నాయి. సెక్షన్ 51 ఎంక్వైరీ విచారణపై వలిగొండ సీఈవోను ప్రభాతవార్త వివరణ కోరగా ... తమ సొసైటీలో ఎటువంటి నిధుల దుర్వినియోగం జరగకపోయిన వ్యక్తిగత రుణాలు తీసుకుని బైకులు కొనుగోలు చేసిన వ్యక్తులు బైకుల తాళాలు తమకు ఇవ్వనందునే ప్రత్యేక విచారణకు ఆదేశించారంటూ పేర్కొనడం గమనార్హం.

# సైబర్.... పడగ నీడలో.... హుజూర్‌నగర్

**(మొదటి పేజీ తరువాయి..)**

నష్టాన్ని, మోసాన్ని కనీసం తోటి వారితో పంచుకునేందుకు, అధికారులకు ఫిర్యాదు చేసేందుకు కూడా ముందుకు రావడం లేని సంఘటనలు అనేకం ఉన్నాయి..... సైబర్ నేరాల బారిన పడి తెలివైన వారు కూడా అమాయకులుగా మిగిలిపోయే పరిస్థితి నెలకొని ఉంది... ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం సెల్ ఫోన్ ద్వారా ఇన్ కమింగ్ వాయిస్ తో అప్రమత్తంగా ఉండాలని మెసేజ్ లు అందిస్తున్నప్పటికీ ఫలితం అనుకున్న స్థాయిలో దక్కటం లేదు... సైబర్ నేరగాళ్ల బారిన పడి డబ్బులు పోగొట్టుకున్న వారు ఫిర్యాదులు చేసినప్పటికీ డబ్బులు తిరిగి వచ్చిన దాఖలాలు ఇంతవరకు కనిపించడం లేదు..... పొరపాటున సైబర్ నేరగాళ్ల భారిన పడి డబ్బులు పోగొట్టుకుంటే ఇక అంతే సంగతులు అనే పరిస్థితి కనిపిస్తుంది...... సెల్ ఫోన్ మాయాజాలంలో ఎంతో కొంత ఆర్థికంగా బలపడి ఉన్న వారంతా నేడు సెల్ ఫోన్ తో ప్రతి నిమిషం అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి నెలకొని ఉంది...... సెల్ ఫోన్ రింగ్ అయితే గతంలో వెంటనే ఫోన్ లిఫ్ట్ చేసి మాట్లాడేవారు....... ఇప్పుడు ఆ పరిస్థితి లేదు.... ఫోన్ రింగ్ అయితే అది తెలియని నెంబర్ తో కాల్ వస్తే ఫోన్ లిఫ్ట్ చేయాలంటే భయపడే పరిస్థితులు కనిపిస్తున్నాయి..... హుజూర్నగర్ నియోజక వర్గంలోని అనేక గ్రామాల్లో ఇటీవల జరుగుతున్న సైబర్ నేరగాళ్ల మోసాలు తాజాగా నెలకొన్న పరిస్థితులకు సాక్ష ్యంగా నిలుస్తున్నాయి. లక్ష నుంచి 20 లక్షల వరకు మరికొంతమంది అంతకంటే ఎక్కువే పోగొట్టుకున్న బాధితుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది..... సైబర్ మోసాలు జరుగుతున్నాయని తెలిసినప్పటికీ ఎక్కడో ఒక దగ్గర ఈ మోసాలకు అమాయకులు బలవుతూనే ఉన్నారు.... సెల్ ఫోన్ ద్వారా మోసాలకు పాల్పడుతున్న సైబర్ నేరగాళ్లు చాలా తెలివిగా పోలీసులు, సిబిఐ అధికారులు ఇచ్చే ట్రీట్మెంట్ స్థాయిలో అమాయకులను, అంతో కొంతో తెలివైన వారిని కూడా వశపరచుకుని సైబర్ నెరగాళ్ల ఆధీనంలోకి తీసుకొని మోసానికి పాల్పడతున్న సంఘటనలు ఒకింత ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి.... ఇటీవల గరిడేపల్లి మండలం అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో సైబర్ నేరగాళ్ల బారిన పడి 18 లక్షలు పోగొట్టుకున్న సంఘటన విధితమే.... ఈ సంఘటనే కాక గరిడేపల్లి మండలంలో మరి కొంతమంది కూడా డబ్బులు పోగొట్టుకున్న జాబితాలో ఉన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇటీవల కాలంలో గరిడేపల్లి మండలం సుభాష్ నగర్ గ్రామంలో ఒకరు గడ్డిపల్లిలో ఒకరు నేరేడుచర్ల పట్టణంలో ముగ్గురు, హుజూర్నగర్ మండలంలో ఇద్దరు, మఠంపల్లి మండలంలో ఇద్దరు సైబర్ నేరగాళ్ల బారిన పడిన వాళ్ళలో ఉన్నారు. అంతేకాక సైబర్ నెరగాళ్లు గ్రామాల్లో ఆర్థికంగా ఉన్నత స్థాయిలో ఉన్నవారిని గుర్తించే పనిలో పడ్డట్టు కొన్ని సంఘటనలు సాక్ష్యంగా నిలుస్తున్నాయి. గరిడేపల్లి మండలంలో ఆర్థికంగా బలంగా ఉన్న కొంతమంది వ్యక్తుల సెల్ నెంబర్ల ఆచూకీ కోసం ఇతర వ్యక్తుల సెల్ నెంబర్ కి ఫోన్ చేసి తెలుసుకుంటున్నట్లు సమాచారం. మండల కేంద్రమైన గరిడేపల్లిలో కొద్దిరోజుల క్రితం ఒక ఆర్థికంగా ఉన్న రైతు సెల్ నెంబర్ కోసం సైబర్ నేరగాళ్లు ఆరా తీసినట్లు గా సమాచారం. హుజూర్నగర్ నియోజకవర్గ పరిధిలో ఉన్న ఏడు మండలాల్లో 2023 నుంచి ఇప్పటివరకు 55 సైబర్ కేసులు అధికారికంగా నమోదైనట్లు తెలిసింది. ఇవేకాక ఫిర్యాదు చేయని వ్యక్తులు సైబర్ నేరగాళ్ల బారిన పడి నష్టపోయిన వాళ్లు చాలామంది ఉన్నారు. పోలీసు వర్గాల లెక్క ప్రకారం హుజూర్నగర్ లో 16 కేసులు, గరిడేపల్లి మండలంలో 8 కేసులు, మఠంపల్లిలో 15, మేళ్లచెరువులో 5, నేరేడుచర్లలో 8, పాలకవీడు మండలంలో 3 సైబర్ కేసులు నమోదైనట్లు సమాచారం. హుజూర్నగర్ సిఐ చరమంద రాజు ఈ విషయంపై ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఇటీవల సైబర్ నేరాలు పెరిగిన మాట వాస్తవమైన అన్నారు. సైబర్ నేరాల నియంత్రణ కోసం పాఠశాలల్లో, గ్రామాల్లో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల జిల్లా ఎస్పీ నూతనంగా ఏర్పాటు చేసిన ప్రజా భరోసా కార్యక్రమం ద్వారా కూడా గ్రామాల్లో సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు సీఐ చరమందరాజు తెలిపారు. గత ఏడాది జరిగిన లోక్ అదాలత్ లో సైబర్ నేరాల ద్వారా నష్టపోయిన బాధితులకు రిఫండ్ చేయించడంలో హుజూర్నగర్ పోలీస్ సర్కిల్ కార్యాలయం ప్రథమ స్థానాన్ని పొందిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కొంతమంది బాధితులకు డబ్బులు రిఫండ్ చేసినప్పటికీ సైబర్ నేరానికి పాల్పడిన వ్యక్తులను పట్టుకోవడంలో కొన్ని ఇబ్బందులు ఎదురవు తున్న కారణంగా ఫలితాలు సాధించలేక పోతున్నట్లు తెలిపారు. సైబర్ నేరానికి పాల్పడిన దొంగలను గుర్తించడంలో వారిని పట్టుకోవడం కోసం పోలీసు యంత్రాంగం నూతన సాంకేతిక పరిజ్ఞానంతో తీవ్ర ప్రయత్నం చేస్తున్నట్లు ఆయన వివరించారు. ప్రజలు అందరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

విద్యావంతులు సైతం తెలివైన వాళ్లు కూడా ఈ సైబర్ నేరాల బారిన పడుతున్న సంఘటనలు ఇటీవల అనేకం చోటు చేసుకుం టున్న విషయం వాస్తవమే అని తెలిపారు. అపరిచితుల ఫోన్ నెంబర్లకు ఎలాంటి వ్యక్తిగత వివరాలను బ్యాంకు ఖాతా నెంబర్లను, ఆధార్ నెంబర్ ను ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వవద్దని ఆయన సూచించారు.

బ్యాంకు ఎకౌంట్లో ద్వారా సైబర్ నేరగాళ్ల భారిన పడి మోసపోయిన వారు వెంటనే 1930 నెంబర్ కు సమాచారం అందించాలని కోరారు. తద్వారా బ్యాంకు ఎకౌంటు ద్వారా సైబర్ నేరగాళ్ల అకౌంట్ కు డబ్బులు ట్రాన్స్ఫర్ అయిన విషయాన్ని గుర్తించి సంబంధిత అకౌంట్ ను ఫ్రీజ్ చేయించి అవకాశం ఉంటుందని దాని ద్వారా పోయిన డబ్బులను కొంతమేరకైనా రికవరీ చేసే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. అనేకమంది బాధితులు ఫిర్యాదు చేసిన వెంటనే సంబంధిత బ్యాంక్ అధికారులతో మాట్లాడి అకౌంట్లో ఫీజు చేసి తద్వారా పోగొట్టుకున్న డబ్బులను రికవరీ చేసి కోర్టు ద్వారా బాధితులకు అందజేసిన సంఘటనలు ఉన్నాయన్నారు. జరుగుతున్న సంఘటనలను దృష్టిలో పెట్టుకొని హుజూర్నగర్ నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాలలో సైబర్ నేరాలపై మరింత అవగాహన పొందే విధంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ప్రజలు కూడా అప్రమత్తతో ఉండి పోలీసులమని, సిబిఐ అధికారులమని, బ్యాంకు అధికారులమని చెప్పి ఎవరైనా ఫోన్ ద్వారా వివరాలు అడిగితే ఇవ్వవద్దని వెంటనే సంబంధిత విషయాన్ని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు.

# అంతా రామమయం

**(మొదటి పేజీ తరువాయి..)**

శ్రీరాముడు త్రేతా యుగంలో జన్మించాడు. వసంత రుతువులో చైత్ర శుద్ధ నవమి గురువారము పునర్వసు నక్షత్రపు కర్కాటక లగ్నంలో అభిజిత్ ముహూర్తంలో అంటే మధ్యాహ్నం 12 గంటల సమయంలో జన్మించాడు. ఆయన జన్మించిన రోజును శ్రీరామ నవమిగా జరుపుకుంటారు. 14 సంవత్సరాలు అరణ్యవాసము రావణ సంహారము అనంతరం శ్రీరాముడు సతీసమేతంగా అయోధ్యలో పట్టాభిషిక్తుడయ్యాడు. మీ శుభ సంఘటన కూడా చైత్ర శుద్ధ నవమి రోజు జరిగింది. అందుకే నవమి రోజు శ్రీరామనవమి వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకుంటారు. తెలంగాణ రాష్ట్రంలో భద్రాచలంలో సీతారామ కళ్యాణము కన్నుల విందుగా జరుగుతుంది. శనివారము భద్రాచలంలో వేడుకలు ప్రారంభమయ్యా యి. ప్రభుత్వం తరఫున స్వామివారి కళ్యాణం సందర్భంగా పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. భక్తి పారవశ్యాన్ని చాటుకుంటారు. రామాయణం ప్రకారం అయోధ్యకు రాజైన దశరధుడికి ముగ్గురు భార్యలు. కౌసల్య, సుమిత్ర, కైకేయి. ఆయన బాధ అంతా సంతానం గురించి. సంతానం లేకపోతే రాజ్యానికి వారసులు ఉండరని బాధపడ్డారు. ఈ క్రమంలో వశిష్ట మహాముని రాజుకు పుత్ర కామేష్టి యాగం చేయమని సలహా ఇచ్చాడు. రుష్య శృంగ మహామునికి యజ్ఞాన్ని నిర్వహించే బాధ్యతను అప్పజెప్పమన్నాడు. అదేవిధంగా కైకేయి భరతుడికి సుమిత్ర లక్ష ్మణ శత్రజ్ఞులకు జన్మనిచ్చారు. శ్రీరామచంద్రుడు ధర్మ సంస్థాపనార్థం అవతరించిన శ్రీమహా విష్ణువు ఏడవ అవతారం. రావణుని అంతమొందించడానికి అవతరించాడు. ఈ మధ్యకాలంలో చేసిన జ్యోతి శాస్త్ర పరిశోధనల ఆధారంగా శ్రీరాముడు క్రీస్తుపూర్వం శాలివాహన శకం 5114 జనవరి 10న జన్మించి ఉండవచ్చని భావిస్తున్నారు. ఇది ఇలా ఉండగా ఆలయాల్లో శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహిస్తారు. బెల్లం మిరియాలు కలిపి తయారు చేసే పానకము ప్రతి ఒక్కరూ సేవిస్తారు. కళ్యాణ అనంతరం పానకాన్ని అందజేస్తారు. ఉత్సవమూర్తుల ఊరేగింపు రంగు నీళ్లు చల్లుకుంటూ ఉత్సాహంగా నిర్వహిస్తారు. శ్రీరామనవమి సందర్భంగా రామాయణాన్ని పారాయణం చేస్తారు. సీతారాముల తో పాటు లక్ష ్మణుడిని ఆంజనేయ స్వామిని కూడా ఆరాధిస్తారు.శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే సహస్రనామ తత్తుల్యం రామనామ వరాననే శ్లోకాన్ని నేడు ఆలయాల్లో భక్తులు పటిస్తారు. శ్రీరామ నామంతో ఆలయాలు మారుమోగుతాయి. అంతా రామమయం అంటూ భక్తులంతా సీతారాములను పూజిస్తారు. రామనామ స్మరణ మిక్కిలి జ్ఞానాన్ని జన్మరాహిత్యాన్ని కలిగిస్తుంది. శ్రీరామనవమి సందర్భంగా గ్రామ వీధుల్లో పందిళ్లు వేసి సీతారాముల కళ్యాణము నిర్వహిస్తారు. గృహాల్లో రాముని పూజించి వడపప్పు పానకము నైవేద్యం పెడతారు. నేడు శ్రీరామనవమి అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఏర్పాట్లు సిద్ధం చేశారు.

# నల్లగొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ యూనిట్‌ని ప్రారంభించి మంత్రి కోమటిరెడ్డి

నల్లగొండ ప్రభాతవార్త ఏప్రిల్ 5

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల ద్వారా పేద ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రుల మాదిరిగానే ఉచిత వైద్య సేవలను ప్రభుత్వం అందిస్తున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో 23.75 కోట్ల రూపాయలతో నిర్మించిన క్రిటికల్ కేర్ యూనిట్ ను ప్రారంభించారు . రానున్న సంవత్సర కాలంలో అన్ని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన అన్ని వసతులు కల్పిస్తామని తెలిపారు. గాంధీ,ఉస్మానియా ఆసుపత్రులలో లివర్, కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలల్లోనే 22 కోట్ల ఎల్ఓసిలు ఇవ్వడం జరిగిందని, ఉదయం ఎల్ఓసికి దరఖాస్తు చేసుకుంటే సాయంత్రంలోగా ఎల్ ఓ సి ఇస్తున్నామన్నారు. హైదరాబాద్, వరంగల్ తర్వాత అతిపెద్ద పట్టణాలలో నల్గొండ ఒకటని, నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో అన్ని రకాల వైద్య సౌకర్యాలు కల్పించడం జరిగిందని, గాంధీ, నీలోఫర్ తర్వాత ఎక్కువ ప్రసవాలు ఇక్కడ జరుగుతున్నాయని అన్నారు. హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి ,నార్కెట్పల్లి అద్దంకి జాతీయ రహదారి ఉండడం క్రిటికల్ కేర్ యూనిట్ అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. కేవలం సంవత్సర కాలంలో క్రిటికల్ కేర్ యూనిట్ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. దేవరకొండ లాంటి మారుమూల గిరిజన ప్రాంతాలలో సైతం ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల వైద్య సేవలను ప్రభుత్వ ఆసుపత్రులలో అందించడం జరుగుతున్నదని తెలిపారు.50 పడకలతో అధునాతన సౌకర్యాలతో నిర్మించిన ఈ క్రిటికల్ కేర్ యూనిట్లో డయాలసిస్ యంత్రాలు క్రిటికల్ కేర్ యంత్రాలు అడ్వాన్స్ మానిటరింగ్ యంత్రాలు పేషెంట్ మానిటర్లు 24/7 కేర్ యంత్రాలు ఉన్నాయి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ ఆసుపత్రి సూపరింటెండెంట్ అరుణకుమారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ వేణుగోపాల్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఆస్పత్రి వైద్యులు,ఇతర అధికారులు ,టి ఎస్ ఎం ఐ డి సి ఈ ఈ జైపాల్ రెడ్డి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జీవన ఉపాధి సరిగ్గా లేక మత్స్యకారుడు ఆత్మహత్య

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఏప్రిల్ 5*

నాగార్జునసాగర్ జలాశయంలో మత్స్యకారుల కుటుంబాలు చేపలవేట చేస్తూ జీవనం కొనసాగిస్తునారు, జలాశయంలో గత కొంతకాలంగా చేపల వేట విధానంలో అనేక మార్పులు రావడంతో నదిలో క్రమక్రమంగా మత్స్య సంపద అంతరించిపోయే ప్రమాదాలు ఉన్నాయి అని పలుమార్లు మత్స్యకార సంఘాల నాయకులు ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు,ఇందులో భాగంగా నాగార్జునసాగర్ పైలాన్ కాలనీకి చెందిన చోడిపల్లి దేవుడు,వయస్సు 45 సంవత్సరాలు, అతను గత 30 సంవత్సరాలుగా నాగార్జునసాగర్ జలాశయంలో చేపల వేట చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు,అతనికి ముగ్గురు అమ్మాయిలు, గత ఐదు సంవత్సరాల నుంచి నదిలో చేపల వేట క్రమంగా తగ్గడంతో జీవన ఉపాధి లేక మూడు సంవత్సరాల క్రితం అతని భార్య



ముగ్గురు పిల్లలను తీసుకొని అతని దగ్గర నుంచి పుట్టింటికి వెళ్లిపోయింది, అతను వాళ్ళ అమ్మ దగ్గర జీవనం కొనసాగించే వారు,చేపలవేట విధానం లో అనేక మార్పులు రావడంతో జీవన ఉపాధి సరిగ్గా లేక మనస్థాపానికి గురైన శుక్రవారం చోడిపల్లి దేవుడు తన నివాసంలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు, ఈ సంఘటన తెలుసుకున్న అతని అమ్మ వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు,ఫిర్యాదు మేరకు ఘటన స్థలానికి విజయపురి టౌన్ ఎస్ఐ సంపత్ గౌడ్ చేరుకొని పరిశీలించారు,పోస్టుమార్టం నిమిత్తం ఏరియా కమల నెహ్రూ హాస్పిటల్ కు తరలించారు, అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు స్థానిక ఎస్సై తెలిపారు.

## గొప్ప నాయకుడు బాబు జగ్జీవన్ రామ్

: ఎస్సై సతీష్ రెడ్డి,

కాంగ్రెస్ మండల అధ్యక్షులు

**హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 5:** కులరహిత సమాజం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని హాలియా ఎస్ఐ సతీష్ రెడ్డి అనుమల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డిలు అన్నారు. జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం హాలియా మున్సిపాలిటీ కార్యాలయం ముందు ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత జగ్జీవన్ రామ్ అని కొనియాడారు ఆయన జీవితాంతం అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నతుడని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకూర్ నారాయణ గౌడ్, మాజీ హాలియా మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, టౌన్ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ జూపల్లి శీను, మైనార్టీ సెల్ నియోజవర్గ అధ్యక్షుడు మజహార్ మొయినుద్దీన్, ఓబీసీ మండల అధ్యక్షుడు పిల్లి ఆంజనేయులు, డైరెక్టర్ గొర్ల ఈదయ,



యూత్ కాంగ్రెస్ నియోజవర్గ అధ్యక్షుడు భానుచందర్ రెడ్డి, మంద సైదులు గౌతమ్, సోమశేఖర్, మాజీ యూత్ కాంగ్రెస్ అనుముల మండల అధ్యక్షుడు నకిరేకంటి సైదులు మాదిగ, ప్రసాద్ నాయక్, చెరుపల్లి ముత్యాలు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఎడవెల్లి రంజిత్, బూడిద విజయ్, వర్కాల శ్రీనివాస్ రెడ్డి, కొండ కొండలు, గార్లపాటి గోవర్ధన్, సత్యనారాయణరెడ్డి, సింగారపు నాగేష్, పోలే మధు, బూడిద ఏసు, వూర వెంకటయ్య, గార్లపాటి శేఖర్, యడవెల్లి రాంబాబు, తక్కలపల్లి రవి, యాకోబు, జీవన్, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

*పెద్దవూర ఏప్రిల్ 5 ప్రభాత వార్త*



పెద్దవూర మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో ఉన్నటువంటి భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావు 117 వ జయంతి కార్యక్రమాన్ని దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పై దండ శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావ్ దేశానికి, దళిత జాతి కొరకు చేసిన సేవలను కొనియాడినారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులుగా జాతీయ నాయకుల విగ్రహాల కమిటీ అధ్యక్షులు పులిమల కృష్ణారావు గారు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాళ్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఆడెపు రాజ అర్జున మాదిగ ఆడపు నాగార్జున మాదిగ, మాజీ సర్పంచ్ వీరబోయిన వెంకటయ్య, పులిచెర్ల మాజీ సర్పంచ్ వీరబోయిన వెంకటయ్య, మాజీ కోఆప్షన్ నెంబర్ ఎండి హైమద్ అలీ, పులిచెర్ల మాజీ ఎంపీటీసీ బుడిగపాక లక్ష్మణ్ మాదిగ, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ ఆడెపు లింగయ్య రామలింగయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు బొంగరాల వెంకటేశ్వర్లు మాదిగ, మాజీ సర్పంచ్ దుబ్బ రవి మాదిగ, బుడిగపాక సత్యనారాయణ, తరి నాగయ్య, ఆదిమల్ల ఎల్లయ్య ఆడెపు సైదులు, ఒక దేవదాస్, కోకా తరి ఎంకన్న, శ్రీను,మల్లేపల్లి రవీందర్, మేదరి ఈ దయ ఊరే ప్రభాకర్ తగరం శ్రీను పూరి వెంకటయ్య ఉంగరాల విష్ణు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## గుడిపల్లి మండల కేంద్రంలో డాక్టర్ జాగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

*పెద్ద అడిశర్ల పల్లి, 05,ఏప్రిల్, ప్రభాతవార్త:*

అంబేద్కర్ విగ్రహా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో అంబేద్కర్ సీనియర్ నాయకులు యర్ర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జాగ్జీవన్ రామ్ దళిత జాతి అభ్యునతి కి చాలా కృషి చేసారన్నారు యువత ఆయన అడుగుజాడల్లో నడుస్తూ దళిత జాతిని చైతన్య పరిచి అభివృద్ధి చేయడానికి కృషి చేయాలనీ అన్నారు ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యర్ర యాదగిరి అంబేద్కర్ విగ్రహా నిర్మాణ కమిటీ అధ్యక్షులు యర్ర సైదులు ప్రధాన కార్యదర్శి బోడ నాగరాజు లీళిశిలీగిబి గుడిపల్లి మండల అధ్యక్షులు యర్ర వంశీ గోసంగి స్వామి యర్ర యాదయ్య యర్ర సైదులు యర్ర కోటేష్ కత్తుల రమేష్ వట్టేపు శివ మాదారు శంకర్ వట్టేపు సైదులు వై రామలింగం బోడ అంజి తోటకూర నాగరాజు వై వెంకన్న తదితరులు పాల్గొన్నారు



## ఎం ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావు జయంతి

*హాలియా, ప్రభాత వార్త, ఏప్రిల్ 5:*



ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి హాలియా మున్సిపాలిటీలో జిల్లా ఉపాధ్యక్షుడు గడుసు సైదీష్ మాదిగ, మండల అధ్యక్షులు ప్రసాద్ మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎం ఈ ఎఫ్ రాష్ట్ర నాయకులు మంద సైదుల్ రావు గౌతమ్, మేడిపల్లి మోహన్ రావు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాల ఏసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బూడిద విజయ్, నకరికంటి సైదులు, వెంకటయ్యా, రావుల పాటి రవిశంకర్, ఎడవెల్లి రంజిత్, యేసు రాజు, సేలం రాజు, పాస్టర్ గోవర్ధన్, రావులపాటి ఎల్లయ్య, బరపాటి సైదులు, శేఖర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## పట్టణ పోలీస్ స్టేషన్లో అగ్ని ప్రమాదం

...తృటిలో తప్పిన తప్పిన పెను ప్రమాదం



**కోదాడ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** పట్టణ పోలీస్ స్టేషన్లో శనివారం మధ్యాహ్నం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బయట వ్యక్తులు చెత్తను తగలబెడుతున్న క్రమంలో స్టేషన్లో వివిధ నేరాలతో సీజ్ చేసిన కార్లకు చెత్త నుండి గాలికి వచ్చిన నిప్పురవ్వలు అంటుకోవడంతో కార్లకు మంటలు చెలరేగి కాలి పోయాయి. స్పందించిన పోలీసులు ఫైర్ సిబ్బందితో మంటలు ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు.వివిధ నేరాల్లో పట్టుబడిన వాహనాలు అగ్నికి దగ్ధం అయినాయి.గుర్తు తెలియని వ్యక్తులు చెత్తను కాల్చేందుకు నిప్పు పెట్టడంతో గాలి వాటానికి వాహనాలకు నిప్పు రవ్వలు అంటుకోవడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో స్టేషన్ యార్డులో ఉన్న మూడు ఆటోలు, ఒక సుమో, ఒక కారు, ఒక ట్రాలీ పాక్షి కంగా దగ్ధమైనాయి. దీంతో టౌన్ పోలీసులు అగ్నిమాపక సిబ్బంది కలిసి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. సమీపంలో పెట్రోల్ బంక్ ఉండటం మంటలు అదుపులోకి రావడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## మహిళ మెడలోంచి పుస్తెలతాడు అపహరణ



**ఆలేరు ఏప్రిల్ 5 ప్రభాతవార్త** వాకింగ్ కు వెళ్లిన మహిళ మెడలోంచి పుస్తెల తాడును అపహరించుకు పోయిన సంఘటన శనివారం వేకువ జామున ఆలేరులో జరిగింది. పోలీసులు, బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం ఆలేరు సిల్క్ నగర్ కు చెందిన చింతకింది చంద్రకళ శనివారం ఉదయం 5.30 గంటలకు బహదూర్ పేట వైపు ఎప్పటిలాగానే వాకింగ్ కు వెల్లింది. బహదూర్ పేట బైపాస్ వంతెన (ఆర్ యూబీ) సమీపంలోకి చేరిన క్రమంలో ఒకవ్యక్తి బైకుపైన వచ్చి కొద్దిదూరంలో బైకును నిలిపి ఉంచాడు. అనుమానం రాకుండా కాలినడకన చంద్రకళ వెనుకగా అనుసరించారు. నిమిషాల వ్యవధిలోనే అమె మెడలోని పుస్తెల తాడును లాగాడు. చంద్రకళ ఎదురు తిరగడతో పెనుగులాట జరిగింది. ఈక్రమంలో చంద్రకళ కిందపడిపోగా అపరిచితఖి వ్యక్తి బైకుపై బహదూర్ పేట వైపు పారిపోయాడు. చంద్రకళ లేచి చూసుకోగా మెడలోని నాలుగున్నర తులాల రెండు వరుసల పుస్తెలతాడు, పుస్తె, గంటెపుస్తె కనబడ లేదు. విషయం తెలిపిన స్థానికులు అక్కడికి చేరుకుని పోలీసులకు సమాచారం అందించారు. యాదగిరిగుట్ట గ్రామీణ సీఐ ఎం.కొండల్రావు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ, ఎస్ ఐ తెలిపారు.

## తాగిన మత్తులో...డబ్బుల కోసం కన్నతల్లిని కడతేర్చిన తనయుడు

*బీబీనగర్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:*

డబ్బుల కోసం తాగిన మత్తులో కన్నతల్లిని కడతేర్చిన కొడుకు ఉదంతం బీబీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్త తండాలో జరిగింది. సీఐ యం.ప్రభాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం కొత్త తండా గ్రామానికి చెందిన భానోతు మోజి(56) ను కన్న కొడుకు బానోతు శ్రీను శుక్రవారం రాత్రి తాగిన మత్తులో డబ్బుల కోసం గొడవపడి కొట్టి చంపినట్లు తెలిపారు. తేజావత్ హాంకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని నిందితుడు బానోతు శ్రీనును అరెస్టు చేసి భువనగిరి కోర్టులో ప్రవేశపెట్టి జైలుకు తరలించినట్లు సీఐ యం. ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

## వడదెబ్బ సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



నడిగూడెం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త: ఎండాకాలంలో సాధారణంగా ఉండవలన వడదెబ్బ తగిలే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా బయట పనిచేసే ఉపాధి హామీ కూలీల లాంటి వారు ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి నడిగూడెం పల్లె దావకాన డాక్టర్ హరినాథ్ గారు తెలియజేశారు. ఎండాకాలంలో ఉదయం 11 గంటల తర్వాత, సాయంత్రం నాలుగు గంటల లోపు బయట తిరగకుండా ఉండాలని, ఎండాకాలంలో కాటన్ దుస్తులు వాడాలని, తలకు టవల్ లాంటివారు వస్త్రం చుట్టుకోవాలని, తరచూ శుభ్రమైన త్రాగునీటిని తీసుకోవాలని చెప్పారు. వడదెబ్బ తగిలితే పెద్ద వారిలో శరీర ఉష్ణోగ్రత 104 కన్నా ఎక్కువ ఉంటుంది. తలనొప్పి ఆందోళన మైకము , మూర్ఛ కండరాల బలహీనత లేదా తిమ్మిరి వికారము మరియు వాంతులు హృదయ స్పందన పెరగడం శ్వాస తీసుకోవడం పెరగడం లాంటి లక్షణాలతో గమనించవచ్చు. చిన్నపిల్లల్లో ఆకలి లేకపోవడం విపరీతమైన చిరాకు మూత్ర విసర్జన తగ్గడం గుంతలు పడిన కండ్లు లేకపోవడం మూర్ఛ, ఏదైనా శరీరబాగా నుండి రక్తం స్రావం జరగవచ్చు. కావున ఎండాకాలంలో ప్రజలందరూ వడదెబ్బ తగలకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకొని గురికాకుండా ఉండాలని కోరారు. ఉపాధి హామీ కూలీలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను ఎలా కలుపు కొని తాగాలో వివరించి, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, ఏఎన్ఎం లు సుజాత, రాధ, ఆశాలు శ్రీ లక్ష్మీ ్మ సునీత సైదమ్మ లక్ష్మి ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.




## కళ్యాణ మండపానికి విరాళం



నడిగూడెం, ఏప్రిల్ 5, ప్రభాత వార్త: నడిగూడెం శ్రీ కోదండ రామస్వామి దేవస్థానానికి అనుసంధానంగా నిర్మిస్తున్న కళ్యాణ మండపానికి దాతలు ముందుకు వచ్చి విరాళం అందజేశారు. ఎన్టీఆర్ జిల్లా చందాపురం గ్రామ వాస్తవ్యులు బోనాల వెంకట సత్యనారాయణ, నాగలక్ష్మి ్మ దంపతులు వారి కుమారుడు కోడలు బలరాముడు, సాయి స్పందన 28 వేల రూపాయలు విరాళంగా అందజేశారు. దాతలను ఆలయ కమిటీ అధ్యక్షులు వెంకటరత్నం కార్యదర్శి వెంకట సత్యనారాయణ కోశాధికారి వందనపు సూర్య ప్రకాశరావు గజ్జి అప్పారావు కొండా దుర్గారావు అర్చకులు వరదాచార్యులు అభినందించారు. దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందజేయాలని వారు కోరారు.

## ఆర్థిక సహాయం

నడిగూడెం, ఏప్రిల్ 5, ప్రభాత వార్త:



మండల కేంద్రమైన నడిగూడెం కు చెందిన దేవరంగుల ఎల్లయ్య మృతి చెందడంతో శనివారం కుటుంబ సభ్యులకు ఉద్యమకారుడు బడుగుల వెంకటేష్ యాదవ్ 2 వేల రూపాయలు ఆర్థిక సహాయం మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి గ్రామ శాఖ అధ్యక్షుడు భువనగిరి ఉపేందర్, నాయకులు రఫీ, జలీల్, లింగరాజు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సిరిపురం గ్రామానికి చెందిన సిఐటియు నాయకులు మృతుని కుటుంబ సభ్యులకు రూ.4, 500 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బండారు శ్రీనివాస్ వట్టికూటి శ్రీనివాస్ జమ్ముల వెంకటేశ్వర్లు రాయపూడి శ్రీనివాస్ కొత్తపల్లి చిట్టి కృష్ణ విజయ్ లింగయ్య వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం





కోదాడ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త: అట్టడుగు వర్గాల అభ్యున్నతి, దేశాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ జగ్జీవన్ రామ్ అని బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ ఆర్ కె మూర్తి అన్నారు. శనివారం జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా కోదాడ కోర్టులో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ నాయకులు, న్యాయవాదులతో కలిసి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, సంఘసంస్కర్తగా తన పరిపాలన దక్షతతో అఖండ భారతవానికి విశేష సేవలు అందించిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను సాధించాలన్నారు. దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు అని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చింతకుంట్ల రామిరెడ్డి, ఎలక్షన్ ఆఫీసర్ పాలేటి నాగేశ్వరరావు, మేకల వెంకట్రావు, శరత్ బాబు, కృష్ణయ్య, రాజయ్య, హనుమంతరావు, యశ్వంత్, రామారావు, వెంకటేశ్వర్లు, రామకృష్ణ, రహీం, మహిళ న్యాయవాదులు పాల్గొన్నారు. దళిత సంఘాల ఆధ్వర్యంలో.....బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు, భారతదేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అనిజిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ ,సుధీర్ లు అన్నారు. శనివారం జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా దళిత సంఘాల ఆధ్వర్యంలో అన్ని పార్టీల నాయకులతో కలిసి కోదాడ పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ఉప ప్రధానిగా!! బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి!! కొరకు అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి దేశం కోసం జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు అని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. జగ్జీవన్ రామ్ ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఏపూరి రాజు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో టి ఎమ్మార్పీఎస్ దక్షి ణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతాబాబు మాదిగ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కంభంపాటి శ్రీనివాస్ మాదిగ, ఎం ఈ ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్, మాజీ కౌన్సిలర్ గంధం యాదగిరి, గంధం పాండు, గంధం బంగారు, పంది తిరపయ్య, కర్ల కాంతారావు, గుండెపంగు రమేష్, చీమ శ్రీనివాస్, గంధం రంగయ్య, నందిగామ ఆనంద్, కర్ల విజయరావు, ఏపూరి సత్యరాజు, ఎస్ కే బాజన్, బచ్చలకూరి నాగరాజు, భూక్య రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి



నడిగూడెం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త: మాజీ ఉప ప్రధాని బడుగు బలహీనుల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు మండల కేంద్రమైన నడిగూడెంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి నాయకులు అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దళితుల అభ్యున్నతికి ఎంతగానో కృషి ఉప ప్రధానిగా కేంద్ర మంత్రిగా విలువైన సేవలు అందించారన్నారు. ఆయన ఆశయాలను సాధించాలన్నారు. స్థానిక ఎస్సై అజయ్ కుమార్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ మండల ఎంపిపి అధ్యక్షులు మిట్టగనుపుల మోషే మాదిగ ఎక్స్ జడ్పిటిసి బాణాల కవిత నాగరాజు బీఎస్పీ పార్టీ కోదాడ ఇంచార్జ్ మాతంగి ఏసుబాబు మాజీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దున్నరాజు మాజీ బిజెపి అధ్యక్షులు దున్న సతీష్ పాతకోట్ల శ్రీను సూర్యాపేట ఎంఎస్ఎఫ్ కన్వీనర్ పండిట్ నవీన్ కుమార్ భీమయ్య సుధీర్ మల్లేష్ దున్నభిమన్యు ఏఎస్ఐ జనార్దన్ ప్రసాదు నరేష్ తదితరులు పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్లో కూడా ఎస్సై అజయ్ కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## సీతారామ కళ్యాణానికి సర్వం సిద్ధం.

. కోదాడ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :



పట్టణంలోని ప్రధాన రహదారిపై గల శ్రీ కోదండ రామ స్వామి వారి దేవస్థానము ఆదివారం జరగనున్న శ్రీరామనవమి వేడుకలకు ముస్తాబయింది. మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న కోదండ రామాలయ కళ్యాణ ప్రాంగణము నందు లోక కళ్యాణం కొరకు ప్రతి సంవత్సరము జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం జరుపటకు ఆలయ ధర్మకర్తలు నాగు బండి రంగయ్య , నాగు బండి రఘురామ్, సాయి ఆశ్రిత దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించనున్న స్వామివారి కళ్యాణ మహోత్సవానికి వచ్చే భక్తుల కొరకు చలువ పందిళ్లు, చల్లని తాగునీరు, పానకము, తీర్థ ప్రసాదాలు ఏర్పాటు చేయడం జరిగిందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని కనులారా తిలకించవలసిందిగా ఆలయ ధర్మకర్తల కమిటీ సభ్యులు కోరారు. కాగా ఇట్టి ఏర్పాట్లకు సహకరించిన మున్సిపల్ కమిషనర్ రమాదేవి, మున్సిపల్ సిబ్బందికి, నిర్వాహకులకు ఆలయ ధర్మకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆలయాలు ముస్తాబు

నడిగూడెం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త: శ్రీరామనవమి వేడుకలకు మండలంలోని శ్రీ కోదండ రామస్వామి దేవస్థానాలు ముస్తాబయ్యాయి. సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మండలంలోని నడిగూడెం, రత్నవరం, శ్రీరంగాపురం, చాకిరాల, రామాపురం, సిరిపురం, వల్లపురం, వేణుగోపాలపురం గ్రామాలలోని శ్రీ కోదండ రామస్వామి దేవాలయాలు ముస్తాబయ్యాయి. ఆలయ అర్చకులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. నడిగూడెంలో నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపంలో వేడుకలను నిర్వహించనున్నారు. సిరిపురం శ్రీ కోదండ రామస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి.

## ఘనంగా జగ్జీవన్ రావ్ జయంతి

మునగాల ఏప్రిల్ 5 ప్రభాతవార్త



మునగాలలో జగ్జీవన్ రావు జయంతి వేడుకలను ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. తాసిల్దార్ ఆంజనేయులు మాట్లాడుతూ మాజీ ఉప ప్రధానిగా సేవలందించిన మహనీయుడు జగ్జీవన్ రావు అన్నారు. బడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లు రామారావు ,స్వప్న ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ తదితరులు పాల్గొన్నారు.

## రామాలయానికి రూ 61 వేలు నగదు అందజేత

మునగాల ఏప్రిల్ 5 ప్రభాతవార్త



శ్రీరామనవమి పర్వదిన సందర్భంగా స్థానిక రామాలయం ఆలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదానం కార్యక్రమాని ఉత్తం పద్మావతి యువసేన వ్యవస్థాపకులు తోగాటి వేలాద్రి హైమావతిదంపతులు రామాలయ కమిటీ సభ్యులకు 61 వేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాలయ ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దేవినేని సీతారామయ్య, చలసాని మాధవరావు, శాఖమూడి అప్పారావు, కొప్పుల వెంకట నరసింహారెడ్డి , దేవినేని రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# ఉచిత బియ్యం ఇచ్చేది కేంద్ర ప్రభుత్వామే

ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 5 ప్రభాతవార్త:

ఉగాది నుంచి సన్నబియ్యం అందిస్తామని చెప్పిన రాష్ట్ర కాంగ్రెస్ సర్కార్ ప్రజలకు ఇచ్చేది కేవలం ఒక్క కిలో మాత్రమేనని బిజెపి సోషల్ మీడియా భువనగిరి పార్లమెంట్ కో కన్వీనర్ గాడిపల్లి ఉదయ్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని కోరటికల్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు రేషన్‌దుకాణాల వద్దకు రేషన్ బియ్యం అందిస్తున్నదన్ని, కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వమేనని కరోనా కాలం నుంచి నేటి వరకు కుటుంబంలో ఉన్న ప్రతీ ఒక్కరికి 5 కిలోల బియ్యం ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ నాయకులు రేషన్ దుకాణాల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. రేషన్ దుకాణల వద్ద స్లిప్‌లపై



ఏమి రాసి ఉందో లబ్ధిదారులకు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రాగటి సురేష్, బూత్ అధ్యక్షులు కోల సోమేష్, పల్లపు విజయ్ కుమార్, మండల యూత్ నాయకులు మేటె సాయి కుమార్, జోగు అజయ్, నవీన్, గణేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి వార్త



## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఘన స్వాగతం

వలిగొండ ఏప్రిల్ 5 ప్రభాతవార్త:



మండలంలోని సంగం గ్రామం వద్ద ఉన్న భీమ లింగేశ్వర స్వామిని శనివారం బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దర్శించుకోగా స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఆమెకు గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సురకంటి మురళీధర్ రెడ్డి, మాజీ సర్పంచులు కీసరి రాంరెడ్డి, కాసుల కృష్ణ, తాడూరి యాదగిరి బిఆర్ఎస్ నాయకులు వరికుప్పల మల్లేశం, జక్కుల వెంకటేశం, కీసరి మల్లారెడ్డి, లింగస్వామి, వెంకట్ రెడ్డి, శివ శంకర్, రామాంజనేయులు, ఉదయ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పథకాన్ని వినియోగించుకోవాలి

ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 5 ప్రభాతవార్త:



మండలంలోని మోరిపిరాల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ పథకాన్ని శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ నాయకులు మల్లెపూల అంజయ్య, దేవి రెడ్డి శంకర్ రెడ్డి, అంబోజు శంకరయ్య, కొమిరెల్లి నర్సి రెడ్డి, గుణిగంటి శేఖర్, శీలోజు ఉప్పలాచారి, బొంగు రాములు, ముప్పిడి అంజయ్య, దేవి రెడ్డి భారతమ్మ, సామ వెంకటరెడ్డి, కొత్తపల్లి మారయ్య, ముద్దసాని శంకరయ్య, దేవల్ల శ్రీధర్, మండలం నాయకులు మామిడి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా జగ్జీవన్ రావు జయంతి వేడుకలు

రామన్నపేట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని స్థానిక సుభాష్ సెంటర్లో కాంగ్రెస్ నాయకులు మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను పలువురు నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, కాంగ్రెస్ నాయకులు జినకల ప్రభాకర్, వనం చంద్రశేఖర్, మహమ్మద్ నాసర్, కేశవదాస్ వెంకటేష్, జిల్లా వెంకటేష్, కొత్తపల్లి అబ్రహం కుమార్, రామిని రమేష్, సాల్వేరు లింగం, మహమ్మద్ అక్రమ్, గరిక సత్యనారాయణ, కోట సుధాకర్, గురుకు శివ, అమర్, కొమ్ము శేఖర్, బొడ్డు సాలయ్య, బొడ్డు శంకరయ్య, మీర్జా ఖలీల్ బేగ, మహమ్మద్ అజాద్ తదితరులు పాల్గొన్నారు

## ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్ లో విద్యార్థి ప్రతిభ

రామన్నపేట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్ ఎగ్జామ్ లో మండల కేంద్రంలోని వివేకానంద డివైన్ మోడల్ స్కూల్ కి చెందిన 5వ తరగతి విద్యార్థిని పున్న హర్ష సాయి రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు సాధించగా, జల్లెల నసీన్ తేజ విద్యార్థి ఏడవ ర్యాంకు సాధించాడు. శనివారం పాఠశాల ఆవరణలో జరిగిన 25వ పాఠశాల వార్షికోత్సవ సమావేశంలో పాఠశాల వ్యవస్థాపకులు ఘనతను సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా శాలువాలతో సత్కరించి వారిని అభినందించారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి

### బిజెపి రాష్ట్ర కార్యదర్శి జయశ్రీ

భువనగిరి రూరల్ ఏప్రిల్ 5 ప్రభాతవార్త

:భారతీయ జనతా పార్టీ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక ఎంఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర కార్యదర్శి, జిల్లా ఇన్చార్జి జయశ్రీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి గరీబ్ కళ్యాన్ అన్న యోజన పథకం ద్వారా ప్రజలు ఎవరు పస్తులతో ఉండకూడదు అని పేద ప్రజలకు కరోనా సమయం నుంచి ఉచిత బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఒకే దేశం, ఒకే ఎన్నిక కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని, అటల్ బిహారీ వాజ్పేయి శతజయంతి ఉత్సవాలు, మూసి ప్రక్షాళన లాంటి కార్యక్రమాలు జిల్లాలో స్థానిక సమస్యలను పరిష్కరించి కార్యకర్తలు ప్రజల్లో ఉండాలని తద్వారా రాబోయే ఎన్నికలలో మెరుగైన ఫలితాలు సాధించాలని కార్యకర్తలకు, నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య, దాసరి మల్లేశం, మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, గూడూరు నారాయణ



రెడ్డి, వేముల అశోక్, చందుపట్ల వెంకటేశ్వర్లు, పడమటి జగన్మోహన్ రెడ్డి, పట్నం రోజా, చందా మహేందర్, సుర్వి శ్రీనివాస్, మాయ దశరథ, వై జయంతి, ఎన్నాం శివకుమార్, రత్నపురం బలరాం, మేడికోటేష్, యాదిరెడ్డి, బడుగు జాంగిర్, చంద్రశేఖర్ పట్నం కపిల్, ఆకుతోట రామకృష్ణ, చీరిక సురేష్ రెడ్డి నీలం రమేష్, శ్రీశైలం, రాళ్లబండి కృష్ణచారి, మంగు నరసింహారావు, కానుకుంట్ల రమేష్, నాగు వినోద్ వివిధ మండల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం

బీబీనగర్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



:బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్ గుప్తాలు పేర్కొన్నారు. మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని కార్మిక సంక్షేమానికి ఆయన చేసిన సేవలు మరవలేనిదని అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి, సమసమాజ స్థాపనకు జీవితకాలం శ్రమించిన మహనీయుడు భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సంధిగారి బసవయ్య, మాజీ ఎంపీపీ టం టం లక్ష్మయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, హోలియో దాసరి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు టం టం జహంగీర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి నాయకులు చెంగల్ వెంకట కిషన్ రావు, పిట్టల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

అడ్డగూడూరు, ఏప్రిల్ 05 ప్రభాత వార్త:

ధ్యానం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శనివారం మండల కేంద్రంతోపాటు చౌల్లరామారం గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధ్యానం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారుల చేత మోసపోకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలన్నారు. ధాన్యాన్ని ఆరబెట్టుకుని నాణ్యతగా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. ప్రభుత్వం క్వింటాలుకు ఏ గ్రేడ్ ధాన్యం రూ. 2320, బీ గ్రేడ్ ధాన్యం రూ. 2300 రేటును నిర్ణయించిందన్నారు. నిర్వాహకులు తరుగు పేరుతో రైతులను దండి కొట్టొద్దు అన్నారు. ఏదైనా అవకతవకలు జరిగితే తనకు తెలియకుండానే విచారణ జరుగుతుందన్నారు.. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని మహిళా సమైక్య సభ్యులను తెలుసుకున్నారు. ఆడపడుచులకు నాణ్యమైన చీర అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నిరంజన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సి రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చెడే చంద్రయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాలెంల విద్యాసాగర్, చిత్తలూరు సోమయ్యా, నాయకులు ఇటికాల చిరంజీవి, గుడెపు పాండు, బాలెంల సైదులు, రమేష్‌తహశీల్దారు శేషగిరిరావు, ఏవో పాండురంగాచారి, ఏపీఎం వేంకటేశ్వర్లు, ఏఈఓ దయాకర్, సీసీ ప్రసాద్, యాదయ్య, వీవోఏలు వీరలక్ష్మి ‌మ్మ , సుజాత మహిళా సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మి మ్మ, స్వప్న, రైతులు పాల్గొన్నారు.



# వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలి

### ....సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి



**మునుగోడు,5ఏప్రిల్,ప్రభాతవార్త:** వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా యుద్ధప్రాతిపదిక చర్యలు చేపట్టి సమస్యను పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం మునుగోడు నియోజకవర్గంలో త్రాగునీటి సమస్యపై నల్లగొండ, యాదాద్రి భువనగిరి నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులతో, అధికారులతో కలిసి క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. క్షేత్రస్థాయిఇలో ఎదుర్కొంటున్న సమస్యలను ఆయా మండలాల నాయకులు అధికారుల దృషికి తీసుకొచ్చారు. మునుగోడు నియోజకవర్గానికి మిషన్ భగీరథ నీరు అందించే వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లైన లింగోటం, ఉదయ సముద్రంలనుంచి ప్రతి రోజు సరఫరా అయ్యే నీటి సరఫరా, వాటర్‌ట్యాంకుల వివరాలు, ప్రజలకు పూర్తి స్థాయిలో అందుతున్నాయా, పైప్‌లైన్ కనెక్టివిటి, అంతర్గత పైప్‌లైన్ కనెక్టివిటి తదితర త్రాగునీటికి సంబందించిన వివరాలను సంబందిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ లలో ఉన్న పాత ట్యాంకులను రంగుల వేసి మిషన్ భగీరథ ట్యాంకులుగా మార్చాలని, బోరు నీరు కలువకుండా కేవలం మిషన్ భగీరథ నీరుమాత్రమే నింపి ప్రజలకు సరఫరా చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అందుకు తగిన ప్రతిపాదనలు తయారుచేసి ఇవ్వాలని అధికారులకు తెలిపారు. గ్రామపంచాయతీ సెక్రటరీలు ఎప్పటికప్పుడూ పర్యవేక్షిస్తూ బోర్‌నీళ్లు కలవకుండా చూడాలని అన్నారు. ఈ వేసవిలో త్రాగునీటి సమస్య అధిగమించేందుకు అవసరమైన చోట బోర్లను ప్రతి మండలంలో ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని స్థానిక నాయకులను ఆదేశించారు. సందిత అధికారులను సమన్వయం చేసుకుంటూ ఎప్పటికప్పుడు త్రాగునీటి సమస్య లేకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ సమావేశంలో నల్లగొండ జిల్లా మిషన్ భగీరథ ఎస్ఈ నాగేశ్వర్‌రావు, యాదాద్రి జిల్లా ఎస్ఈ కృష్ణయ్య, మిషన్ భగీరథ ఈఈలు, డిఈలు, ఏఈలు, మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ మహాలక్ష్మి, చేయూత పథకాలు ఇవ్వాలి

### ...బిజెపి డిమాండ్



**చండూరు,5ఏప్రిల్,ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా ఆసరా పెన్షన్లు రూ. 4వేలు, మహాలక్ష్మి పథకం ద్వారా అర్హత కలిగిన మహిళ లందరికీ ప్రతి నెలా రూ. 2500 ఇవ్వాలని బిజెపి మున్సిపల్ అధ్యక్షులు పందుల సత్యంగౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నోటికి వచ్చిన హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం పదిహేను నెలలు గడుస్తున్నా ఏ ఒక్క హామీని సంపూర్ణంగా అమలు చేయకపోవడం సిగ్గుచేటని తీవ్రంగా విమర్శించారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 10వ వార్డులో అర్హతకలిగిన పెన్షన్ దారులు, మహిళలనుండి ధరఖాస్తులను స్వీకరించారు. భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో అర్హులందరితో కలిసి తహసీల్దార్ కార్యాలయం ఎదుట త్వరలో ధర్నా నిర్వహిస్తామని ప్రకటించారు. మోసపూరిత వాగ్దానాలతో అధికారం చేపట్టి మొండి చెయ్యి చూపెడుతున్న కాంగ్రెస్ పాలనపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారన్నారు. రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి కోమటి వీరేశం, జిల్లా ఉపాధ్యక్షులు సోమ నరసింహ, జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి, సింగిల్‌విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పేర్ల గణేష్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మాదగోని నాగార్జున, మున్సిపల్ అధికార ప్రతినిధి భూతరాజు స్వామి, ఓబిసి మోర్చా మున్సిపల్ అధ్యక్షుడు గండు శ్రీకాంత్, తోకల రవీందర్, బూతు అధ్యక్షుడు మాల్కెడి రాజేష్‌ఖన్న, భూతరాజు గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# చెరువులను విడతలవారిగా అభివృద్ధి చేయాలి

### ...సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



**మునుగోడు,5ఏప్రిల్,ప్రభాతవార్త:** మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 501 చెరువులను విడతలవారిగా అభివృద్ధి చేయాలని, చెరువులకు వచ్చే నీటి సహజ మార్గాలను పటిష్టం చేయాలని స్థానిక శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో నీటిపారుదలశాఖ అధికారులు, మండల ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వర్షాకాలంలో ప్రతి నీటిబొట్టును ఒడిసిపట్టి చెరువులకు మల్లించేలా ఫీడర్ ఛానల్స్‌ను పటిష్టం చేసుకోవాలని సూచించారు. విడతలవారిగా అభివృద్ధికి ఎస్టిమేషన్స్‌ను వేసి ఉన్నతాది కారులకు ప్రపోజల్స్ పంపించారు, చెరువుల పూడికతీత, చెరువుకట్టలను పటిష్ట పరచడం, నీటి నిలువ సామర్థ్యాలను పెంచేవిదంగా పనులు చేపట్టాలన్నారు. మునుగోడు మండలంతోపాటు నాంపల్లి, చండూరు, గట్టుప్పల్, మర్రిగూడ మండలాల్లోని ఫీడర్‌ఛానల్స్ పనులు పూర్తి చేసి వీటి పరిధిలోని చెరువులను వర్షపు నీటితో నింపాలన్నారు. అభివృద్ధి పనులలో భాగంగా భూసేకరణ అంశాలను ఎప్పటికప్పుడు క్లియర్ చేయడానికి సంబందిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనులు పూర్తి చేయాలన్నారు. రాబోయే మూడున్నర సంవత్సరాలలో విడతలవారిగా నీటి వనరులను పటిష్ట పరుచుకొని నియోజకవర్గంలో నీటి కొరత లేకుండా చూడాలని అధికారులకు, నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో చండూరు ఆర్డీవో శ్రీదేవి, ఎమ్మార్వోలు తెలంగాణ రిటర్న్ ఇంజనీర్స్ ఫోరంనాయకులు శ్యాం ప్రసాద్‌రెడ్డితో పాటు రిటైర్డ్ అధికారులు, మాల్ డివిజన్‌డిప్యూటి ఎస్ఈ భద్రు, ఈఈ ఎలమంద, మర్రిగూడ డివిజన్ ఈఈ రాములు, చౌటుప్పల్ డివిజన్ ఈఈ మనోహర్, డిఈలు, ఏఈలు పాల్గొన్నారు.

# సీతారామంజనేయస్వామి ఆలయంలో విశిష్ట పంచామృత అభిషేకాలు

**చండూరు,5ఏప్రిల్,ప్రభాతవార్త:**

చండూరు మున్సిపాలిటీ పరిధిలోని లకినేనిగూడెం గ్రామంలో గల సీతారామంజనేయస్వామి ఆలయ సప్తమ వార్షికోత్సవాల సందర్భంగా శనివారంరోజు సీతారాములు, ఆంజనేయస్వామి, ముత్యాలమ్మ దేవతలకు అర్చకులు పున్న వేణు మంత్రోపదేశంతో విశిష్ట పంచామృత అభిషేకాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో చండూరు మున్సిపాలిటీ తాజా మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సామ యాదవరెడ్డి, మాజీ చైర్మన్‌లు చిలుకూరి శేఖర్‌రెడ్డి, సామ వెంకట్‌రెడ్డి, ఆర్‌టిసి వెంకట్‌రెడ్డి, గౌరవ సభ్యులు కళ్లెం సురేందర్‌రెడ్డి, నల్ల కృష్ణయ్య, కారింగు శ్రీనివాసులు, చొప్పరి లింగయ్య, నల్ల యాదయ్య, కాసాల మాధవరెడ్డి, సామ సత్తిరెడ్డి, సింగపురం సంజీవరెడ్డి, కారింగు రాజు, సమా రవీందర్‌రెడ్డి, సామ రాంరెడ్డి, జక్కలి నరేష్, కారింగు చంద్రశేఖర్, కళ్లెం సైదిల్‌రెడ్డి, సామ ప్రవీణ్‌రెడ్డి, బల్బులు పరమేష్, యాస యాదిరెడ్డి, కారింగు సైదులు, తదితరులు పాల్గొన్నారు.






# ఎండి జనరల్ ఫిజీయషియన్ పట్టా పొందిన.డాక్టర్ నాగిళ్ల రవితేజ

**చండూరు,5ఏప్రిల్,ప్రభాతవార్త:**




చండూరు పట్టణ కేంద్రానికి చెందిన డాక్టర్ నాగిళ్ల నరసింహ కుమారుడు నాగిళ్ల రవితేజ్ఞ ఎండి జనరల్ ఫిజీయషియన్‌లో ఎస్‌విఎస్ మెడికల్ కాలేజి మహబూబ్ నగర్ నుండి పట్టా పొందారు. ఈ సందర్భంగా రవితేజను చండూరు పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు అభినందించారు.

# బాబు జగ్జీవన్‌రామ్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

**మునుగోడు,5ఏప్రిల్,ప్రభాతవార్త:**





కుల రహిత సమాజం కోసం పాటు పడిన బడుగు బలహీన వర్గాల నేత, భారత తొలి ప్రధాన మంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 118వ జయంతిని మండల కేంద్రంలోని బాబు జగ్జీవన్‌రామ్ భవనంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్‌రామ్ యువజన సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా దుబ్బ రవి, ప్రధాన కార్యదర్శిగా పందుల రవితేజ, ఉపాధ్యక్షుడిగా పందుల వెంకన్న, కోశాధికారిగా దుబ్బ పురుషోత్తం, సహాయ కార్యదర్శిగా పందుల నరేష్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యంకోసం సామాజిక సమానత్వం కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఆదర్శనేత బాబు జగ్జీవన్‌రామ్ అని కొనియాడారు. ఆయన ఆశయసాధనలను ముందుకు తీసుకువెళ్లేవిదంగా మండలంలో పని చేస్తామని, అందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు దుబ్బ గోపాల్, పందుల పర్వతాలు, దుబ్బ వెంకన్న, పందుల పరమేష్, పందుల భాస్కర్, పందుల అశోక్, పందులరాజేష్, దుబ్బ ముత్తయ్య, పందుల లింగస్వామి, బోయపర్తి సురేందర్, దుబ్బ ప్రభాకర్, పందుల దగ్గి, ఇరిగి కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యంను వినియోగించుకోవాలి

**కొండమల్లేపల్లి,5ఏప్రిల్,ప్రభాతవార్త:**



రేషన్ దుకాణాల ద్వారా ప్రభుత్వం అంది స్తున్న సన్నబియ్యంను లబ్దిదారు లందరూ వినియోగించు కోవాలని టిపిసిసి సభ్యులు, పిఏసిఎస్ చైర్మన్ డా. వేణుధర్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన మండలంలోని కొల్‌ముంతల్‌పహాడ్‌లో రేషన్‌షాపు వద్ద సన్నబియ్యం పంపిణీని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొల్‌ముంతల్‌పహాడ్ మాజీ సర్పంచ్‌లు రమావత్ రవినాయక్, మాడ్గుల లక్ష్మి యాదగిరి, మాజి ఎంపిటిసి రమావత్ రాణి రాజునాయక్, బంజారా సంఘం అధ్యక్షుడు లాలు నాయక్, భాస్కర్‌నాయక్, బొడ్డుపల్లి దశరథ, బొడ్డుపల్లి మల్లయ్య, బాబు, పాండునాయక్, డీలర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రలో చిరస్థాయిగా నిలిచివుండే గొప్ప దార్శనికుడు బాబు జగ్జీవన్ రామ్

బాబూ జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నేతి విద్యాసాగర్ మాజీ ఎమ్మెల్సీ దైద రవీందర్



**నకిరేకల్ ప్రభాతవార్త ఏప్రిల్ 5** బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాజీ ఎమ్మెల్సీ నేతి విద్యాసాగర్ దైద రవీందర్ నకిరేకల్ పట్టణంలోని సాయిబాబా గుడి వద్ద ఉన్న వారి విగ్రహం వద్ద పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని.. బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్పూర్తి దాయకమని, దళిత సమాజాభివృద్ధికోసం వారు చేసిన సేవలు గొప్పవని కొనియాడారు. దేశ స్వాతంత్ర్య సమరయోధుడిగా, గొప్ప రాజకీయవేత్తగా, సామాజిక సమానత్వం కోసం తన జీవితకాల పోరాటం చేసిన సంస్కరణ శీలిగా భారతదేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచివుండే గొప్ప దార్శనికుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఉపప్రధాని పదవితో పాటు, పలు మంత్రిత్వ శాఖలు చేపట్టి ఆయా రంగాల్లో తనదైన ముద్రను, భారతదేశ పురోభివృద్ధికి పునాదులు వేసారని అన్నారు. దళితులు, వెనుకబడిన తరగతులు, అణచివేతకు గురైన వర్గాల ఉన్నతి కోసం, వారి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటాలు, కార్మికోద్యమాలను నడిపారని తెలిపారు. కార్మికశాఖ మంత్రిగా, కార్మిక సంక్షేమ విధానాలకు బాటలు వేసిన బాబూ జగ్జీవన్ రామ్ ... కార్మిక లోక పక్షపాతి అని కీర్తించారు. జీవిత పర్యంతం పేదలు, పీడిత వర్గాల సంక్షేమం, హక్కుల సాధన కోసం పనిచేసిన బాబు జగ్జీవన్ రామ్ ప్రజలు ప్రేమగా పిలుచుకునే 'బాబూజీ' గా ప్రఖ్యాతులయ్యారని తెలిపారు... ఈ కార్యక్రమంలో నేతి విద్యాసాగర్ దైద రవీందర్ పూ జర్ల శంబయ్య మున్సిపల్ చైర్ పర్సన్ చౌగోని రజిత శ్రీనివాస్ మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి శ్యామల శ్రీనివాస్ ఎమ్మార్వో మున్సిపల్ కమిషనర్ బాలయ్య మాచర్ల సైదులు గార్లపాటి రవీందర్ రెడ్డి గాజుల సుకన్య శ్రీనివాస్ లింగాల వెంకన్న వంటిపాక యాదగిరి పందిరి సతీష్ చెనగోని రాజేష్ గౌడ్ మాచర్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకుడు

కామ్రేడ్ చెరుకు శ్రీరాములు సంతాప సభ



**నకిరేకల్ ప్రభాతవార్త ఏప్రిల్ 5** సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకుడు కామ్రేడ్ చెరుకు శ్రీరాములు సంతాప సభ శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో సి పి ఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకుడు అంబటి చిరంజీవి అధ్యక్ష తన నిర్వహించడం జరిగిందిఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఎం. డేవిడ్ కుమార్, బీసీపీ రాష్ట్ర నాయకులు గాజుల శ్రీనివాస్, సిపిఐ ఎంఎల్ జనశక్తి రాష్ట్ర నాయకులు బొమ్మ కంటి కొమరయ్య టిఆర్ఎస్ టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లగాటి ప్రసన్న రాజ్ బహుజన మహాజన సంఘం జిల్లా కన్వీనర్ కాశీరాం సాదుల నరసయ్యలు ముఖ్యవక్తులుగా పాల్గొని మాట్లాడుతూ.. కామ్రేడ్ చెరుకు శ్రీరాములు నమ్మిన సిద్ధాంతం కోసం చివరి శ్వాస వరకు నిలబడ్డాడని అన్నారు. తన సొంతగ్రామం డి.కొత్తపల్లి లో విప్లవ నాయకుడు యానాల చంద్రారెడ్డి స్ఫూర్తితో జరిగిన భూస్వామ్య, సారా వ్యతిరేక పోరాటంలో, జీతాగండ్ల సమ్మెల్లో, కూలిరేట్ల పెంపుకోసం జరిగిన పోరాటాలలో క్రియాశీలకంగా పాల్గొన్నడని అన్నారు. రైతు కూలీ ఉద్యమాలలో గ్రామ కూలీలను ఏకం చేశాడని అన్నారు. దోపిడీ లేని వ్యవస్థ కోసం మార్క్సిజంలేనినిజం వెలుగులో ప్రజలను కదిలించాడని అన్నారు. వ్యవస్థలో అసమానతలు, వర్గ దోపిడీ అంతం అయ్యే వరకు వరకు కామ్రేడ్ చెరుకు శ్రీరాములు ప్రజల హృదాయాలల్లో చిరస్థాయిగా ఉంటాడని అన్నారు. శ్రీరాములు కు నివాళు లర్పిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్య క్రమంలో చెరుకు శ్రీరాములు కుమారుడు చెరుకు సతీష్,సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ బీ కొత్తపల్లి గ్రామ సీనియర్ నాయకులు సంపేట కాశయ్య, పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి పజ్జూరు ఉపేంద్ర, పి వై ఎల్ జిల్లా కార్యదర్శి బీవీ చారి, ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు బొడ్డు శంకర్, బురుగు సత్తయ్య, బిసిపి జిల్లా నాయకులు బల్లికొండ లింగయ్య, సత్తయ్య డి రెడ్డి సత్తిరెడ్డి భయం లింగయ్య సంజీవ పిట్టల అనిల్ బొంగరాల నరసింహ పాల్గొన్నారు

# నేడు జరిగే కవి సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య



**నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 5** శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సోమేశ్వర శివ జ్ఞానపీఠం ట్రస్ట్ చెరువుగట్టు ఆధ్వర్యంలో వసంత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీ సీతారామ స్వామి వారి కళ్యాణ మహోత్సవం అనంతరం కవి సమ్మేళనంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేట తెలుగు శాఖ అధ్యక్షులు, ప్రముఖ కవి డాక్టర్ తండు కృష్ణకౌండిన్య.కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.ట్రస్టు అధ్యక్షులు శ్రీమతి పోతులపాటి అరుణ రామలింగేశ్వర శర్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కవి సమ్మేళనంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఉభయ రాష్ట్రాల నుండి సుమారు70 మంది కవులు పాల్గొంటున్నట్లు ప్రతిపాదనలు వచ్చినట్టు వారు తెలిపారు.కవి సమ్మేళన మహోత్సవం సిలువేరు సాహితీ సంస్థ, తేజస్విని సాహితీ సంస్థల అధ్యక్షులు సిలువేరు లింగమూర్తి,పెందోట సోముల పర్యవేక్షణలో జరుగు తుందని తెలిపారు.ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయ కీర్తి పురస్కార గ్రహీత ఎన్.వి.రఘువీర్ ప్రతాప్,ప్రముఖ సినీ పాటల రచయిత బండారు దానయ్య,విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రేగట్టె గోపాల్ రెడ్డి,సుధా బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్,ప్రముఖ కథా రచయిత మేరెడ్డి యాదగిరి రెడ్డి,కవులు పున్న అంజయ్య,పెరుమాళ్ళ ఆనంద్, భానుశ్రీ కొత్వాల్,డాక్టర్ సాగర్ల సత్తయ్య,డాక్టర్ ఝాన్సీ ఆత్మీయ అతిథులుగా పాల్గొననున్నారు. కార్యక్రమంలో తేజస్విని సాహితీ సంస్థ కన్వీనర్ పగిడిమర్రి వెంకటాచారి, ట్రస్ట్ ఉపాధ్యక్షులు రాజేందర్ శర్మ,ధర్మాధికారి జయారపు రామకృష్ణ కోశాధికారి హరికృష్ణ శర్మ,కొండోజు కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహానుభావుడు..జగ్జీవన్‌రామ్

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 5



అణగారిన వర్గాల అభ్యున్నతికి, సమసమాజ స్థాపనకు జీవితకాలం శ్రమించిన మహనీయుడు,భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి సందర్భంగా నార్కట్‌పల్లి పరిధిలోని ఎంపీడీవో కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.నార్కట్‌పల్లి మండలంకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య,పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్,మాజీ జడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య యాదవ్,సత్యనారాయణ, ఎస్.కె.సమద్ తదితరులు పొల్లొన్నారు.




# సీతారాముల మంగళ స్నానాల కార్యక్రమంలో పాల్గొన్న గాజుల సుకన్య శ్రీనివాస్

నకిరేకల్ ప్రభాతవార్త ఏప్రిల్ 5



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో గ శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి కార్యక్రమంలో భాగంగా శనివారం రోజు శ్రీరాముడి, సీతామాలక్ష్మి లకు మంగళ స్నానాలు, పెళ్లి కూతుర్ని పెళ్లి కుమా రుడిని చేసిన కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్ పర్సన్ చౌగొని రజిత శ్రీనివాస్ , కౌన్సిలర్లు మహిళా కాంగ్రెస్ నాయకులు మహిళా భక్తులతో కలిసి పాల్గొని పై కార్యక్రమానికి ఆహ్వానించిన శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్టు కమిటీకి కృతజ్ఞతలు , ధన్యవాదాలు తెలియజేసిమున్సిపల్ చైర్ పర్సన్ చౌగోని రజిత శ్రీనివాస్ గాజుల సుకన్య శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు నకిరేకల్ మున్సిపల్ కౌన్సిలర్ యాట మధుసూదన్ రెడ్డి కౌన్సిలర్ య సారపు వెంకన్న కాంగ్రెస్ నాయకురాలు గోలి పద్మ పాల్గొన్నారు

# నిత్యావసర సరుకుల పంపిణీ

చిట్యాల, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



మున్సిపల్ మాజీ కో ఆప్షన్ సభ్యుడు పాటి మాధవరెడ్డిఅరుణ దంపతుల కుమారుడు పాటి వరుణ్ రెడ్డి జన్మదిన వేడుకను పురస్కరించుకుని శనివారంఇటీవల రహదారి ప్రమాదంలో తీవ్ర గాయలపాలై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న రామదాసు అనే పేద కార్మికుడికి 25 కిలోల బియ్యం, వెయ్యి రూపాయలను అందజేశారు.ఈ కార్యక్రమంలో చిట్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జనగాం రవీందర్ గౌడ్, కార్యదర్శి రేగులగడ్డ నరసింహ గౌడ్, కోశాధికారి కొల్లోజు శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు వరకాంతం భాస్కర్ రెడ్డి, వనమా వెంకటేశ్వర్లు, ఏనుగు క్రాంతి రెడ్డి, గంగాపురం భాస్కర్ గౌడ్, పొన్నం లక్ష్మయ్య గౌడ్, బాలగోని రాజు గౌడ్, పంతంగి కరుణాకర్ గౌడ్, నల్ల మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రావు కు ఘన నివాళులు



**చిట్యాల, ఏప్రిల్ 5, ప్రభాతవార్త** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావ్ జయంతిని ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక కనకదుర్గ దేవాలయం సెంటర్లో జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ బోడ స్వామి, ఎద్దులపూరి కృష్ణ, పోకల అశోక్, యేసురత్నం, దేశపాక రాజేష్, గంగాపురం గణేష్, జిట్టా భిక్షం, గంటపాక స్వామి, సత్తయ్య, కొనేటి కృష్ణ తదితరులున్నారు.

# యువత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్‌ను ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలి

**రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్**



**నల్గొండ .ప్రభాతవార్త .ఏప్రిల్ 5** శనివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అంటరాని వారికి తన జీవితాన్ని అంకితం చేశారని, అందరూ సమానంగా ఉండాలని, అంటరాని తనమన్నదే ఉండకూడదని, అంటరాని తనం నిర్మూలనకు కృషి చేశారన్నారు. వ్యవసాయ, రక్షణ శాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా ఎన్నో మార్పులను తీసుకొచ్చారని, ప్రత్యేకించి వ్యవసాయంలో హరిత విప్లవానికి కృషి చేశారన్నారు. ఈరోజు దేశంలో ఎగుమతులు ఉచ్చ స్థాయిలో ఉన్నాయంటే దానికి కారణం జగ్జీవన్ రామ్ అని అన్నారు.జగ్జీవన్ రామ్ కూతురు మీరా కుమార్ లోక సభ స్పీకర్ గా తెలంగాణ బిల్లును పాస్ చేయడంలో ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు. నల్గొండ జిల్లాలో అభివృద్ధిలో భాగంగా ఈనెల 7న అడ్వాన్స్డ్ టెక్నాలజీ కేంద్రాన్ని ప్రారంభించనున్నామని ,దీని ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించడం ప్రత్యంకించి దళితులకు ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేయడం అభినందనీయమని పోలీస్ శాఖను అభినందించారు. ప్రతి ఒక్కరూ క్రమ పద్ధతిలో జీవన విధానం మలచుకొని ముందుకు వెళ్లి జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేసినప్పుడే ఆయనకు నిజమైన నివాళులర్పించినవారమవుతామని అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్ ను బాగు చేయించేందుకు 25 లక్షల రూపాయలను జిల్లా జనరల్ ఫండ్ నుండి ఇవ్వాలని ఆయన జిల్లా కలెక్టర్ తో కోరారు. అంతేకాక తన ఎమ్మెల్యే నిధుల నుండి మరికొంత మొత్తాన్ని ఇస్తామన్నారు. రాజీవ్ యువ వికాసం కింద దళితులకు స్వయం ఉపాధి అవకాశాలు ఎన్నో ఉన్నాయని ,వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా దళిత యువతకు అయిన విజ్ఞప్తి చేశారు .జిల్లా కేంద్రంలో ఎస్సి స్టడీ సెంటర్ ను ఏర్పాటు చేస్తామని, అంతేగాక వన్ టౌన్ లో ఉన్న లైబ్రరీ పూర్తిగా శిథిలావస్థలో ఉన్నందున దాని స్థానంలో మోడల్ లైబ్రరీని కడతామని, ఎస్ ఎల్ బి సి వద్ద 25 ఎకరాలలో అన్ని వర్గాల వారికి 6 నుండి 12వ తరగతి వరకు చదివేందుకు యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ను ఏర్పాటు చేస్తున్నామని, ఇందుకు ప్రభుత్వం 30 కోట్ల రూపాయలు ఇదివరకే మంజూరు చేసిందని వచ్చే నెలలో టెండర్లు పిలవనున్నామని మంత్రి వెల్లడించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఎలాంటి వనరులు లేని బీహార్ లాంటి అత్యంత వెనుకబడిన "ఆరా" ప్రాంతం నుండి వచ్చిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అంచలంచలుగా ఎదుగుతూ భారత ఉప ప్రధానిగా అయ్యారని, వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని, ప్రతి ఒక్కరూ వారి వ్యూహాన్ని నేర్చుకోవాలన్నారు. గంగ పరివాహక ప్రాంతంలో గ్రీన్ రెవల్యూషన్ తీసుకురావడంలో,ఆ ప్రాంతాన్ని వీట్ బౌల్ గా ఎలా చేయాలో అన్న విషయమై ఆయన చేసిన అధ్యయనం గొప్పదన్నారు. ఆయన సందేశాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు బాగా చదువుకోవాలని కోరారు. వ్యవసాయ శాఖ మంత్రిగా, రక్షణ శాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా తన స్పష్టమైన మార్పు చూయించారన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గొప్ప సంఘసంస్కర్త, స్వాతంత్ర సమరయోధుడని, ప్రతి ఫోర్టు పోలియోలో తనదైన ముద్రను వేశారన్నారు. దళిత వర్గాల్లో ఆయన చేసిన కృషి మరువలేనిదని, ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు.ఈ సందర్భంగా వారు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంతకు ముందు మర్రి గూడా చౌరస్తాలో ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్, చక్రాల రామరాజు, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, దున్న యాదగిరి,బుర్ర సుధాకర్ తదితర దళిత నాయకులు మాట్లాడారు.

# శాంతి భద్రతల తో పాటు, సామాజిక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఏప్రిల్ 5** జిల్లా పోలీస్ యంత్రాంగం ఆధ్వర్యంలో శనివారం నల్గొండ జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాబ్ మేళాలో కనీసం 30 వేల బేసిక్ పే నుండి ఉద్యోగాలు ఇవ్వడం సంతోషమని అన్నారు. పోలీసులు 24 గంటలు పని చేసే ఉద్యోగులుగా ప్రజల భద్రతతో పాటు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ముఖ్యంగా నల్గొండ జిల్లాలో పోలీస్ తరఫున ఇంత పెద్ద జాబ్ మేళా నిర్వహించడం జిల్లాలో మొదటిదని అన్నారు.ఈ జాబ్ మేళాలో ఉన్నత చదువులు చదివిన వారు కూడా ఉద్యోగాల కోసం వచ్చారని అన్నారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో మరో జాబ్ మేళాను త్వరలోనే నల్గొండ లో ఏర్పాటు చేస్తామన్నారు. మాదక. ద్రవ్యాల రహిత జిల్లాగా నల్గొండ జిల్లాను తీర్చిదిద్దడంలో మిషన్ పరివర్తనను అమలు చేయడం, అలాగే ఇతర సామాజిక సేవా కార్య క్రమాలను చేయడం అభినందనీయమన్నారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఇలాంటి సామాజిక కార్యక్రమాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన వారికి నియామక పత్రాలను అందజేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ మాట్లాడుతూ మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన వారు మొదటిసారి వేతనం తక్కువగా ఉన్నప్పటికీ నిరాశపడవద్దని, అనుభవం కోసం కృషి చేయాలని,తాను కూడా మొదటి సారి 18000 / రూపాయల ఇంటర్న్షిప్ తో బొంబాయి లో పని చేశానని తెలిపారు. ఎంత దూరంలో ఉద్యోగం వచ్చినా పనిచేయాలని, భవిష్యత్తులో మంచి అవకాశాలు పొందేందుకు ఇది ఉపయోగ పడుతుందని అన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ పోలీస్ ఆధ్వర్యంలో పరేడ్ మైదానంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు 112 కంపెనీలు వచ్చాయని, సుమారు 2500 ఖాళీలు ఈ జాబ్ మేళాలో భర్తీ చేయనున్నామని, 4,000 మంది అభ్యర్థులు ఇప్పటివరకే రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. ఇప్పటివరకు ఎక్కువగా 45 వేల జీతానికి ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని అన్నారు. యువత సంఘవిద్రోహ శక్తులుగా తయారు కాకుండా ఇలాంటి జాబ్ మేళాలు నిర్వహించడం ద్వారా వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో ఈ జాబ్ మేళా ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉద్యోగాలు పొందిన వారు మొదటి ఉద్యోగం అని తేలికగా తీసుకోకుండా, కష్టపడి పని చేయాలని ,రానివారు నిరాశ పడవద్దు అని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రెండు నెలల క్రితం యువతేజం అనే కార్యక్రమాన్ని ప్రారం భించామని, ప్రతి గ్రామంలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ ను ఏర్పాటు చేశామని చెప్పారు .జాబ్ మేళాలో హాజరైన వారందరికీ ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా భోజన సదుపాయం కల్పించడం పట్ల ఆయన రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఏ ఎస్పీ మోనిక వందన సమర్పణ చేయగా, డీఎస్పీ శివరాంరెడ్డి, జాబ్ కోఆర్డినేటర్ రవి తదితరులు పాల్గొన్నారు.

# బాబూ జగ్జీవన్ రామ్ కు ఎమ్మెల్యే బాలునాయక్ ఘన నివాళి

**దేవరకొండ, ఏప్రిల్ 05, ప్రభాతవార్త:** సంఘ సంస్కర్త, స్వాతంత్ర సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఘన నివాళి అర్పించారు. శనివారం పట్టణంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద ఉన్న తన నివాసంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం బాబూ జగ్జీవన్ రామ్ పోరాటం చేశారని , ఆయన జీవితాంతం సాగించిన పోరాటం ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఎమ్మెల్యే కొనియాడారు. భారతదేశానికి ఆయన అందించిన సేవలు చాలా గొప్పవని అభి వర్ణించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు,

నల్లగొండ వార్త

# శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



**దేవరకొండ, ఏప్రిల్ 05, ప్రభాతవార్త:** సకల గుణదాముడు, ఏకపత్నీవ్రతుడు, పితృవాక్పరిపాలకుడు శ్రీరాముని జీవితం తరతరాలకు ఆదర్శప్రాయమని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ పేర్కొన్నారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం నియోజకవర్గ ప్రజలందరికీ ఆయన శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రవీంద్ర కుమార్ మాట్లాడుతూ ఏటా వసంత ఋతువులో చైత్ర శుద్ధ నవమి రోజు వైభవంగా జరిగే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షి ంచారు. ఎన్ని కష్టాలు ఎదురైనా శ్రీరామచంద్రుడు ఏనాడూ ధర్మాన్ని వీడలేదన్నారు. లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాల కోర్చిన సీతారాముల పవిత్ర బంధం అజరామరమైనదని తెలిపారు. కష్టనష్టాలలోనూ ఒకే మాట ఒకే బాటగా సాగిన జగదభిరాముడు మనందరికీ ఆదర్శప్రాయుడని, పుణ్య దంపతులు సీతారాముల కళ్యాణం ఈ లోకానికి పండుగ రోజుని తెలియజేశారు. నియోజకవర్గ ప్రజలందరికీ రాములవారి ఆశీస్సులు లభించాలని ప్రార్థించారు. అలాగే శుభాలు కలిగేలా శ్రీ సీతారాముల ఆశీస్సులు నిండుగా లభించాలని కోరుకుంటున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.

# కబడ్డీ పోటీలను ప్రారంభించిన సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి

*పెద్ద అడిశర్లపల్లి,05, ఏప్రిల్ ప్రభాత వార్త:*



పీఏ పల్లి మండలం అంగడిపేట గ్రామపంచాయతీ లోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో వద్ద శనివారం నాడు శ్రీరామనవమి సందర్భంగా సూర్య హాస్పిటల్ ఎండి డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక శారీరక ఉల్లాసానికి ఎంతో గాను దోహదపడతాయని ఆయన అన్నారు, పోతిరెడ్డి పాడు తొలి గ్రామంలో మండల స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు,ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ చైర్మన్ తేరా మణిపాల్, కాంగ్రెస్ నాయకులు కున్ రెడ్డి రాజ శేఖర్ రెడ్డి,తాల్ల మల్లయ్య,తూటిపల్లి నాగేష్,వీరమళ్ళ సతీష్, గణపురం శంకర్, నిమ్మల సత్యనారాయణ,బుయ్య కోటి ముదిరాజ్ ,జినుకల వెంకటయ్య, తాళ్ల సత్తయ్య, నిమ్మల రంగయ్య,జినుకల రామాంజీ,నిమ్మల శంకర్,తదితరులు పాల్గొన్నారు,

# సీతారామచంద్రుల తలంబ్రాల బుకింగ్



**డిండి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త** శనివారం రోజున డిండి మండల కేంద్రంలో భద్రాద్రి శ్రీ సీతారామ చంద్రుల తలంబ్రాల బుకింగ్ ను ఆర్టీసీ సిబ్బంది చేయించారు. ఇంటి వద్దకే శ్రీరాముల వారి తలంబ్రాలు కార్య క్రమాన్ని దిగ్విజయం చేయడం జరిగిందని ఆర్టీసీ సిబ్బంది వివరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అంబటి ఆంజనేయులు,ఎస్ఐ రాజు ఎంపీడీవోలను కలిసి సీతారామచంద్ర తలంబ్రాలు బుకింగ్ చేయించారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్ఆర్టిసి దేవరకొండ డిపో కార్గో ఎగ్జిక్యూటివ్ హరిలాల్, కండక్టర్ ఏలే తిరుపతయ్య తదితరులున్నారు.

# విద్యార్థులు సొంత పరిజ్ఞానంతో భవిష్యత్ రూపొందించుకోవాలి

## ఉత్తమ ఇంజనీర్లను తయారు చేయడమే లక్ష్యం:జెడి లక్ష్మీనారాయణ,ఎమ్మెల్యే పల్లా

*అనంతగిరి ఏప్రిల్ 05 ప్రభాత వార్త:*

విద్యార్థులు సొంత పరిజ్ఞానంతో భవిష్యత్ రూపొందించుకోవాలని మాజీ సిబిఐ సంయుక్త సంచాలకులు,జై భరత్ నేషనల్ పార్టీ స్థాపకులు జేడీ లక్ష్మీనారాయణ అన్నారు.శనివారం మండల పరిధిలోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన 24వ వార్షికోత్సవం వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా వారు హాజరై మాట్లాడారు భవిష్యత్తులో తల్లి తండ్రులని,గ్రామాన్ని అవగా హన చేసుకుని అవసరమైన సేవాగుణం అలవ ర్చుకోవాలని అన్నారు.ప్రతిఒక్కరు ముందు చూపుతో, పరిసరాలను గమనిస్తూ క్రమశిక్షణ, నూతన సాంకేతికఆవిష్కరణలు,వివిధ రంగాలలో విషయ పరిజ్ఞానం తోటి సంసిద్ధం కావాల న్నారు.డ్రగ్స్ లాంటి దురాలవాట్లకు దూరంగా ఉండి అబ్దుల్ కలాం,ఎల్లాప్రగడ సుబ్బారావు, వరప్రసాద్,సునీత విలియమ్స్ లాంటి వారి ద్వారా సాంకేతిక నైపుణ్యంను అవగాహన పరుచుకోవాలన్నారు.ఇష్టంగా చదివి కష్టాలను అధిగమించాలన్నారు.అనురాగ్ కళాశాల






వ్యవస్థాపకుడు పల్లా రాజేశ్వర రెడ్డి మాట్లాడుతూ కళాశాల 2001లో ప్రారంభించి నాణ్యమైన విద్య తోపాటు చక్కటి బోధన,అనుభవం ఉన్న సిబ్బంది ద్వారా గ్రామీణ ప్రాంతంల్లో దాదాపు అన్ని సౌకర్యాలు కల్పించడం ద్వారా ఉత్తమ ఇంజనీర్లు తయారు చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు.కళాశాలలో చదువుతున్న ప్రతి ఒక్కరినీ కుటుంబ సభ్యులుగా భావించి సకల సౌకర్యాలు కల్పించి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దుతున్నామన్నారు.ఇంగ్లీష్ కమ్యూనికేషన్స్ ద్వారాఆత్మవిశ్వాసం పెంపొందించుకొని కుటుంబ తమ గ్రామాలను అభివృద్ధి చేసుకొని ప్రపంచ స్థాయి గుర్తింపు పొందాలన్నారు.అందుకు తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.మరో అతిధి ఈ ఫామ్ సిస్టమ్స్ అధిపతి ఇమ్మానుయేల్ గోస్లా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేనిని గుడ్డిగా అనుసరించవద్దన్నారు.సేవాగుణంతో సమస్యలున్న వారిని ఉదార స్వభావంతో అక్కున చేర్చుకోవాలన్నారు.కృత్రిమ మేధా జ్ఞానం ద్వారా అన్ని అంశాలపై స్వయంగా అవగాహన చేసుకోని ఇతరులకు అందించాలన్నారు.అనంతరం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి సురేష్ కుమార్ కళాశాల వార్షిక నివేదికను కళాశాలలో సాధించిన విజయపరంపరలను చదివి వినిపించారు.ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిన్నా ఈశ్వరయ్య మాట్లాడుతూ వార్షిక నివేదికలో విద్యార్థుల ప్లేస్మెంట్, ఫ్యాకల్టీ విద్యార్థుల వివిధ పరిశోధన, ఆవిష్కరణలు తెలిపారు.కళాశాలలో వివిధ రంగాల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన వారికి బోధన సిబ్బందికి విద్యార్థులకు ప్రశంసాపత్రం, అవార్డును అందజేశారు. విద్యార్థిని విద్యార్థులు పలు సాంస్కృతిక అంశాలను ప్రదర్శించి అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సొసైటీ ట్రెజరర్ వెనెపల్లి వెంకటేశ్వరరావు,వివిధ విభాగాల అధిపతులు, బోధన సిబ్బందికి, ఇంజనీరింగ్, ఫార్మసీ, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు సేవలందించని వేదికలు




## రైతు వేదికలకు కరువైన రక్షణ నిర్వహణకు నిధులు మంజూరు చేయని ప్రభుత్వం స్వీపర్లకు వేతనాలు ఇస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారులు

*నేరేడుచర్ల ఏప్రిల్ 5 ప్రభాతవార్త*

రైతులకు ఆధునిక వ్యవసాయ పరిజ్ఞానం అందించడం కోసం గత ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన రైతు వేదికలకు నిర్వహణకు నిధులు మంజూరు చేయకపోవడంతో నిరుపయోగంగా ఉన్నాయి, గత ప్రభుత్వం 5 వేల ఎకరాలకు ఒక క్లస్టర్ గా విభజించి 22, లక్షల రూపాయలు వెచ్చించి రైతు వేదికలు నిర్మించారు, సూర్యాపేట జిల్లాలో 88, హుజూర్నగర్ నియోజకవర్గం లో 25, నేరేడుచర్ల మండలంలో 4 రైతు వేదికలు నిర్మించారు, ఈ రైతు వేదికల్లో ప్రతి మంగళవారం, ప్రతి శుక్రవారం ల లో రైతు నేస్తం పేరుతో వ్యవసాయంలో అనుసరించాల్సిన నూతన విధానాలను, ఆధునిక రైతులతో సమావేశాలు నిర్వహించి రైతులకు పలు సలహాలు సూచనలు అందజేసేవారు, ప్రస్తుతం ప్రభుత్వం ప్రతి మండలానికి ఒక రైతు వేదిక కు వీడియో కాన్ఫరెన్స్ కోసం పరికరాలు అందజేయడంతో మండలంలోని రైతులందరూ వ్యవసాయ అధికారి వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రతి మంగళవారం ఈ ఒక్క రైతు వేదికలో మాత్రమే వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారు, దీంతో మిగిలిన రైతు వేదికలకు వద్దకు రైతులు గాని అధికారులు గానీ నిత్యం వెళ్ళకపోవడం, గ్రామాలకు దూరంగా ఉండడంతో రాత్రుల సమయంలో పలువురు పలు రకాలుగా ఉపయోగించుకుంటున్నారు, గతంలో ప్రభుత్వం రైతు వేదికల నిర్వాణ కోసం, స్వీపర్ వేతనం, సమావేశాల ఏర్పాటు తదితరాల కోసం నెలకు 9 వేల రూపాయలచొప్పున కేవలం నాలుగు నెలలు మాత్రమే నిధులు మంజూరు చేశారు, తర్వాత నిర్వహణ నిధులు రాకపోవడం, వీడియో కాన్ఫరెన్స్ పరికరాలు ఇవ్వకపోవడంతో ఈ వేదికలను ఉపయోగించుకోకపోవడంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు, ఆయా రైతు వేదికలకు స్వీపర్



కు నెలకు 2 వేల రూపాయల వేతనం సొంతంగా ఇస్తున్నామని వ్యవసాయ విస్తరణ అధికారులు వెల్లడించారు, మండలంలోని జానల్ దిన్న రైతు వేదిక గ్రామానికి దూరంగా ఉండటం వలన గుర్తు తెలియని వ్యక్తులు తలుపులు, బాత్రూం లోని సామాగ్రిని ధ్వంసం చేసి, ఫ్యాన్లు, సుమారు 40 కుర్చీలు దొంగిలించుకుని పోగా వ్యవసాయ అధికారులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కూడా చేశారు, ప్రభుత్వం ఈ రైతు వేదికల నిర్వాణకు నిధులు మంజూరు చేసి అటెండర్ స్వీపర్ లను నియమించి నట్లయితే రైతులకు ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించి సూచనలు సలహాలు తెలియజేసే అవకాశం ఏర్పడి రైతు వేదికలు ఉపయోగం లోకి వస్తాయని పలురైతులుఅభిప్రాయపడుతున్నారు నిర్వహణకు నిధులు లేకపోవడంతోనే రక్షణ కరువు... వ్యవసాయ అధికారి జావేద్ రైతు వేదికలకు ప్రభుత్వం నిర్వహణకు నిధులు ఇవ్వకపోవడం వల్లనే రక్షించలేకపోతున్నామని నేరేడుచర్ల మండల వ్యవసాయ అధికారి జావేద్ తెలిపారు, వ్యవసాయ విస్తరణాధికారులే ఆయా రైతు వేదికలకు స్వీపర్ కు సొంత ఖర్చులతో వేతనాలు



ఇస్తున్నప్పటికీ రాత్రి సమయంలో పలువురు పలు రకాలుగా రాత్రి సమయంలో ఉపయోగించుకుంటూ ధ్వంసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, మండలానికి ఒక రైతు వేదికలో నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్ సమావేశాలకు సైతం సొంత ఖర్చులే వెచ్చిస్తున్నామని పేర్కొన్నారు, మండలంలోని జానల్ దిన్న రైతు వేదికలో ఫర్నిచర్ దొంగతనానికి పాల్పడి తలుపులు బాత్రూములు అపహరించిన చేసిన విషయం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని తెలిపారు, రైతు వేదికల రక్షణ విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని

## ఘనంగా బాబు జగ్జీవన్‌రావు జయంతి వేడుకలు

*హుజూర్‌నగర్ రూరల్,ఏప్రిల్ 05,(ప్రభాతవార్త):*

బాబు జగ్జీవన్‌రావు 118వ జయంతి ని మండలంలోని వేపలసింగారం గ్రామంలో శనివారం అంబేద్కర్ యువజనసంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.బాబు జగ్జీవన్‌రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ జగ్జీవన్‌రావు భారత తొలిదళిత ఉపప్రధాన మంత్రి గా దేశానికి చేసిన సేవలను గుర్తు చేస్తూ ఆయన జీవితం స్ఫూర్తిదాయకం అన్నారు. అనంతరం కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్యసేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యుడు చడపంగు కోటేశ్వరరావు,ఎస్‌జిటి ఉద్యోగం సాధించిన మీసాల మోనిక లను కమిటీసభ్యులు ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో అంబేద్కర్ కమిటీ అధ్యక్షులు కలకండ రాకేష్,ఉపాధ్యక్షులు చడపంగు తరుణ్,యంఆర్‌పిఎస్ నాయకులు విజయ్‌కుమార్,పేరుపంగు అశోక్, చడపంగు వినోద్, క్రాంతికుమార్,యూత్‌సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల కల్యాణానికి ఆలయం ముస్తాబ్

*మునగాల ఏప్రిల్ 5 ప్రభాతవార్త*



శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణ మహోత్సవానికి మండల కేంద్రంలోని రామాలయం ముస్తాబ్ చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ దేవినేని .సీతారామయ్య ఆలయ అర్చకులు కందాల. శ్రీనివాస్ చార్యులు మాట్లాడుతూ రామాలయంలో ఈ వారం ఆదివారం సీతారాముల కళ్యాణాన్ని అత్యంత వైభవ పేతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వేడుకలకు భక్తుల అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు. పీటల మీద ఎస్సై ప్రవీణ్ కుమార్ అమిత దంపతులు మాజీ సింగిల్ విండో చైర్మన్ నల్లపాటి శ్రీనివాస్ ప్రమీల దంపతులు కూర్చొనున్నట్లు తెలిపారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నామన్నారు. కళ్యాణ అనంతరం ఊరేగింపు కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పురోహితులు వారణాసి. బుచ్చిరామయ్య వారణాసి కిషోర్ కందాల. పృథ్వి చార్యులు పాల్గొన్నట్లు తెలిపారు.

## సాయి మందిరానికి విరాళం

*నడిగూడెం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:*

సాయిబాబా మందిరానికి రూ.15,000నడిగూడెం గ్రామానికి చెందిన దివంగత మాదుగుల రవీంద్రనాథ్‌జ్ఞాపకార్థం వారి సతీమణి సుజాత ,కుటుంబ సభ్యులు శనివారం విరాళంగా అందజేసినట్లు సాయి సేవా సమితి అధ్యక్ష కార్యదర్శులు రేపాల పురుషోత్తం, ఎం.వి.రమణారావులు తెలిపారు. దాతలను కమిటీ సభ్యులు అభినందించారు.

## వైభవంగా ద్వార పాలకులు, శిఖరం పున: ప్రతిష్ట



*నేరేడుచర్ల ఏప్రిల్5 ప్రభాతవార్త*

కల్లూరు గ్రామంలో శ్రీ కోదండ రామాలయంలో నూతనంగా ఏర్పాటుచేసిన ద్వారపాలకులు, శిఖర పున: ప్రతిష లను శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో వేదమంత్రాలతో వైభవంగా నిర్వహించారు. వేద పండితులు కోదాడ వాలిలాల లక్ష్మీనారాయణ, నాగులపాటి రాఘవ శర్మ ఆధ్వర్యంలో శ్రీ కోదండ రామాలయం ట్రస్టు సహకారంతో సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహాలను ప్రత్యేక పూలతో అలంకరించి యజ్ఞ హోమాలు నిర్వహించారు. ఆదివారం జరగనున్న శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణానికి గ్రామస్తులు కుటుంబాలతో సహ అందరూ తరలివచ్చి కనులారా తిలకించాలని స్వామి కృపకు పాత్రులు కాగలరని కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రవీందర్ నాయక్, గ్రామ కార్యదర్శి ఇంజమూరి సైదులు, గ్రామ ప్రముఖులు చలసాని శ్రీనివాస్ రావు, కొడాలి భాస్కర్ రావు, కొడాలి పట్టయ్య, వల్లభనేని శ్రీహరి, చలసాని మాధవ రావు, కొంజేటి కరుణాకర్ రావు, చలసాని వెంకన్న, చలసాని నాగేశ్వరరావు, సిరికొండ జానకి రాములు, మేకపోతుల శ్రీనివాస్, పల్లెపంగు నాగరాజు, నందిపాటి గురువయ్య, బుడిగె రంగయ్య, బోనగిరి శ్రీనివాస్, సిరికొండ ప్రేమ్ కుమార్, మేకపోతుల నాగరాజు, సిరికొండ నవీన్, అనంతు వెంకన్న, సొల్లేటి వెంకటాచారి, మేకపోతుల పిచ్చయ్య, సంకబుడ్డి శ్రీనివాస్, అనంతు వెంకటేశ్వర్లు, గుడిగుంట్ల అశోక్, కొడాలి భార్గవ్, లక్మమల్ల నాగరాజు, కృష్ణ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు



## సద్వినియోగం చేసుకోవాలి

*కోదాడ , ఏప్రిల్ 5, ప్రభాతవార్త:*

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ ఏపూరి తిరుపతమ్మ, ఆర్డీవో సూర్యనారాయణ లు అన్నారు. శనివారం కోదాడ పిఎసిఎస్ పరిధిలోని తమ్మర, తొగర్రాయి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు.దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న

## ఘనంగా డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



*గుండాల, ఏప్రిల్ 5 ప్రభాతవార్త*

:గుండాల మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్ రావ్ 117 వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర హజ్ కమిటీ సభ్యుడు మహమ్మద్ షర్ఫోద్దీన్ మాట్లాడుతూ.. పదవులు అలంకారానికి కాదని, అభ్యున్నతి ముఖ్యం అని, కుల నిర్మూలనకు అకుంఠిత పోరాటం, పరిపాలన దక్షత బాబు జగ్జీవన్ రామ్ దని కొనియాడారు. స్ఫూర్తికి కట్టుబడి మహోన్నతుడి ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధన మండల కమిటీ ప్రధాన కార్యదర్శి సిరిపురం దశరథ, మండల ఉపాధ్యక్షుడు అన్నె పర్తి రాములు, యాదాద్రి డి.సి.సి ఉపాధ్యక్షుడు ధ్యాప కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఏలూరి రామ్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ లింగాల భిక్షం, మాజీ ఆల్దా డైరెక్టర్ ఇమ్మడి దశరథ, దేవన బోయిన లింగయ్య, దేవన బోయిన ఐలయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు అన్నె పర్తి యాదగిరి, మాజీ ఎంపీటీసీ కొంగరి ఎల్లయ్య, అన్నె పర్తి రాజమల్లు, పాల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పథకం పేదలకు గొప్ప వరం

**డిసిసి ఉపాధ్యక్షులు ధ్యాప కృష్ణారెడ్డి**

*గుండాల, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :*



పౌర సరఫరాల శాఖ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేసే పథకం పేదలకు గొప్ప వరం లాంటిదని మాజీ ఎంపీపీ, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ధ్యాప కృష్ణారెడ్డి అన్నారు. సన్న బియ్యం పథకం ప్రారంభంలో భాగంగా శనివారం మండలంలోని తుర్కలశాపురం గ్రామంలో ని రేషన్ షాప్ లో లబ్దిదారులకు అందజేశా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డుదారులకు ఒక్కొక్కరికి ఆరు కేజీల చొప్పున ప్రతినెల బియ్యం అందించటం జరుగుతుందని తెలిపారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ లింగాల బిక్షం గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలూరు రామ్ రెడ్డి, నాయకులు ఇమ్మడి దశరథ పొన్నగాని నారాయణ కొర్న నరేష్, చుక్క యాదయ్య, బోనాశి కొండయ్య ,జక్కుల అశోక్ ,వంగూరు మల్లయ్య, గడ్డం సుధాకర్, పొన్నగాని సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

## బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు

*మద్దిరాల /ఏప్రిల్ 5: ప్రభాతవార్త:*



మండలంలోని చందుపట్ల గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వంగూరి రమేష్ మాట్లాడుతూ ఒకవైపు దేశ స్వతంత్రం కోసం పోరాడుతూనే మరోవైపు సమన్వత్వం కోసం అలుపెరగని పోరాటం చేసిన రాజకీయ సామాజిక విప్లవ యోధుడు బాబు జగ్జీవన్ రామ్ జాతి జనులను విద్యావంతులుగా ఆత్మ అభిమానం కలవారిగా చేయాలన్నదే ఆయన లక్ష్యం అని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పచ్చిపాల సుమతి వెంకన్న కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి కొమ్ము వీరస్వామి పరాల మహేష్ బోనగిరి ఆంజనేయులు పాల్వాయి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సాయం అందచేత

*మాడుగులపల్లి, ఏప్రిల్ 05ప్రభాతవార్త*



కుక్కడం గ్రామానికి చెందిన నయీమ్ రోడ్డు ప్రమాదం లో గాయపడి చికిత్స పొందుతూ శనివారం మరణించగా విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ యువనాయకుడు గడ్డం పురుషోత్తం రెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఖర్చుల నిమిత్తం ఐదు వేల రూపాయలను అందచేశారు.వారి వెంట కాంగ్రెస్ నాయకులు మాజీ జడ్పిటిసి పుల్లెంల సైదులు,కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మునుగోటి యాదయ్య, బట్టు మాధవ రెడ్డి ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పందిరి అశోక్ తదితరులు ఉన్నారు.

## శ్రీ రామ నవమికి విగ్రహాల వితరణ

*మాడ్గులపల్లి, ఏప్రిల్ 05ప్రభాత వార్త*



మండలం తోపుచర్ల గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రతియేటా అంగరంగ వైభవంగా నిర్వహించే శ్రీరామనవమి వేడుక లలోపూజలు నిర్వహించే సీత,రామ,లక్ష్మణ,ఆంజనేయ,స్వామి విగ్రహాల కొనుగోలు కై, తోపుచర్ల మాజీ సర్పంచ్ పాతవి కావడంతో గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఏరెడ్ల పెద్ద రామచంద్ర రెడ్డి జ్ఞాపకార్థం కుమారుడు శ్రీనివాస్ రెడ్డి నలభై మూడు వేల రూపాయలను ఆలయ పూజారి వేణుగోపాలాచార్యులు, గ్రామ ప్రజల సమక్షంలో ఆలయ కమిటీ కి అందచేశారు.

## మండల కాంగ్రెస్ పార్టీ లో కోల్డ్ వార్

*మాడుగులపల్లి, ఏప్రిల్ 05ప్రభాతవార్త.*

మండలంలోని, కాంగ్రెస్ పార్టీలో ఒక్కసారిగా బయట పడ్డ విభేదాలు, మండల పార్టీలో ఒక గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఎన్నికల వరకు విదేశాలలో ఉంటూ, ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చాక. పార్టీని తమ చేతుల్లోకి తీసుకొని గ్రామంలో ఉన్న నాయకులు, కార్యకర్తల మధ్య బేధాభిప్రాయాలు సృష్టిస్తున్నారని, అదే క్రమంలో స్థానిక ఎమ్మెల్యే పై కుడా ఆరోపణలు చేస్తూ వాయిస్ రికార్డు ను సోషల్ మీడియా లో కి ఒదిలిన మండలంలోని, ఒ మాజీ కాంగ్రెస్ నాయకుడు, పార్టీ గెలుపు కోసం, ఎమ్మెల్యే గెలుపు కోసం, తన భార్య, పిల్లల నోటికాడి కూడు తెచ్చి మరీ ఖర్చు చేస్తే నన్ను, పార్టీ లో ఒంటరిని చేసే యత్నం చేస్తున్నారంటూ మాజీ సర్పంచ్ వాయిస్ రికార్డు ద్వారా సోషల్ మీడియాలో వదలగా చక్కర్లు కొడుతున్నది.ఇట్టి విషయం పై కాంగ్రెస్ నాయకులు స్పందించాలని డీ సి సి ని కలిసినట్లు తెలిపారు.

## ఆలయ చైర్మన్ గా ఎన్నికైన సంజీవకు ఘన సన్మానం


*తుంగతుర్తి. ఏప్రిల్ 5. ప్రభాతవార్త*

తుంగతుర్తి మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి ఆలయ చైర్మన్ గా ఎన్నికైన ఎనగందుల సంజీవకు పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ మేరకు ఆయనను శాలువాతో సన్మానించి చైర్మన్ గా అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యే సామేలుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు కోట రామస్వామి, ఎనగందుల గిరి, పెండెం గణేష్, గూడూరు శ్రీనివాస్, ఎనగందుల శ్రీనివాస్, జ్యోతిబసు, గణేష్, ప్రతాప్, వెంకన్న, యాదగిరి, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు



## మిర్యాలగూడ వార్త

## ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌కు అభినందనలు



*మిర్యాలగూడ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుల కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన కేతావత్ శంకర్‌నాయక్‌ను శనివారం మిర్యాలగూడ యాదవ సంఘం డివిజన్ అధ్యక్షుడు చిమట ఎర్రయ్యయాదవ్ మిర్యాలగూడపట్టణంలోని శంకర్‌నాయక్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం పుష్పగుచ్చం అందజేసిశాలువాలతో శంకర్‌నాయక్‌ను ఘనంగా సత్కరించారు. ఆయన వెంట చిమట వెంకటేశ్వర్లుయాదవ్, కంపసాటి మధుసూదన్‌యాదవ్, చిరంజీవి, వినయ్‌యాదవ్‌లున్నారు.

## కష్టం మిలింగ్ నిబంధనల మేరకు ధాన్యం కొనుగోలు చేయాలి

**-సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్**

*మిర్యాలగూడ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త*



కష్టం మిలింగ్ నిబంధనల మేరకు రైస్‌మిల్లర్లు ఖచ్చితంగా ధాన్యం కొనుగోలు చేయాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్‌నారాయణ్‌అమిత్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలు వేగవంతం చేసే చర్యల్లో భాగంగా శనివారం సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌మిర్యాలగూడ రైస్ మిల్లర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. హెచ్‌ఎంటి సహా అన్ని రకాల ధాన్యాన్ని మద్దతు ధరకుమిల్లర్లు కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇచ్చారు. తూకంలో తేడాలు లేకుండా చర్యలు చేపట్టడంతో పాటు ట్రాఫిక్‌జామ్ లేకుండాయాజమాన్యమే చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలనిమిల్లర్లను, రెవిన్యూ అధికారులను సబ్ కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో తహశీల్దార్లు హరిబాబు, జవహర్‌లాల్, సురేష్,మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), రాష్ట్ర నాయకులు కర్నాటి రమేశ్,డాక్టర్ బండారు కుశలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

*మాతవకల్.. ఏప్రిల్ 05.*

.మండల పరిధిలోని యడవల్లి, వెంకేపల్లి గ్రామాల సమీపంలో గల పాలేరు వాగు నుండి శుక్రవారం రాత్రి అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేంద్రనాథ్ తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలించినట్లయితే వాళ్లా చట్టం కింద కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మన ఇసుక మన వాహనం వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో బుకింగ్ చేసుకునే విధానం ద్వారానే ఇసుకను పొందాలని అక్రమంగా ఇసుకను తరలించవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుని పాత్ర గొప్పది



*హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :*
సమాజంలో విద్యాబుద్ధులు చెప్పే ఉపాధ్యాయుడి పాత్ర గొప్పదని ఏపీటీఎఫ్ పూర్వ అధ్యక్షులు ఏ.నరసింహా రెడ్డి అన్నారు. మఠంపల్లి మండలం పెదవీడు జడ్పీహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయుడు పి.దుర్గాప్రసాద్ పదవీ విరమణ కార్యక్రమం పట్ట ణం లోని కౌండిన్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సందర్భంగా జరిగిన విద్యా సదస్సులో ఆయన ప్రధాన ఉపన్యాసకుడిగా పాల్గొన్నారు ప్రజలను ఆలోచనల నుండి దూరం చేయడం ప్రభుత్వాలు ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నాయని ,అందుకు వ్యతిరేకంగా చైతన్యవంతమైన పౌర సమాజం ముందుకు రావాలని అన్నారు.మానవ వికాస వేదిక కేంద్ర కమిటీ అధ్యక్షులు సాంబశివరావు మాట్లాడు తూ మానవుని కేంద్రంగా ప్రపంచం పురోగమించాలని ,భావ వాదం దీనికి భిన్నంగా మానవ విలువల తిరోగ మనం వైపు తీసుకెళుతుందని ఆవేద న వ్యక్తం చేసారు.జన విజ్ఞాన వేదిక పూర్వ అధ్యక్షులు అందే సత్యం మాట్లాడుతూ అంబేద్కర్ చెప్పినట్లుగా విద్య ప్రాధాన్యత పట్ల సమాజం అప్రమత్తం కావాలన్నారు శాస్త్ర విజ్ఞానం పెట్టుబడితో మమేకమై అసమానతలను పెంచుతున్న విపత్కర పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేసారు.విజ్ఞాన దర్శిని అధ్య క్షులు టీ.రమేష్ మాట్లాడుతూ మను షులను మూఢ నమ్మకాల నుండి దూరం చేసి ,వాస్తవ ప్రపంచాన్ని అర్థం చేసుకునేలా ప్రోత్సహించే సామాజిక బాధ్యతను నేటి గురువులపై ఉంద న్నారు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న మాట్లాడుతూ మానవత్వాన్ని ముందుకు నడిపే ఏ ప్రయత్నానికైనా, సంస్థకైనా, వ్యక్తికైనా తన వంతు సహ కారాన్ని అందిస్తానని అన్నారు. సమాజ విశ్లేషణతో కూడిన తన ఆట పాటల తో సభను ఆయన ఉర్రూ తలూగించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన నృత్యాలు సభికులను అలరించాయి. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యా యులు రిటైర్డ్ ఉపాధ్యాయులు, పెన్షనర్లు, మేధావి వర్గం నాయకులు పాల్గొన్నారు.

## జగ్జీవన్‌రామ్ ఆశయాలను అమలు చేయాలి

*మేళ్లచెరువు ఏప్రిల్ 5 ప్రభాతవార్త*



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన జగ్జీవన్‌రామ్ జయంతి సభలో ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ మాటా ్లడుతూ జగ్జీవన్‌రామ్ పవిత్ర ఆశయాలను అమలు చేసేందుకు ప్రతి ఒక్కరు శ్రద్ధ చూపాలని పిలుపునిచ్చారు. జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమాలలో గోపిశెట్టి చం ద్రకళ,షేక్ అబ్దుల్ రహమాన్,కన్నెకంటి శైలజ,అలుగుబెల్లి సందీప్‌రెడ్డి,రాంబాబు,చక్రవర్తి,ఈశ్వరమ్మ,మరియమ్మతోపాటు పలుశాఖల అధికారులు, సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవిష్ణుసహస్రనామ పారాయణములు

*మేళ్లచెరువు ఏప్రిల్ 5 ప్రభాతవార్త*

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం లో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా శ్రీవిష్ణుసహస్ర నామపారాయణములు, పంచామృత అభిషేకములు, మంగళ హారతులు, దైవనామస్మరణ భజనలు, కీర్తనలు, పల్లకీ సేవలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో సుదర్శనం ప్రసాదాచార్యులు,మోహనకృష్ణ మాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవాచార్యులు, బట ్టర్ శేషు,జోష్యుల శ్రీరామచంద్రమూర్తి,స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య,బొర్రా రాజగోపాలాచార్యులు,మారేపల్లి పవన్‌కుమారా చార్యులు అధిక సం ఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కొట్టు రామకృష్ణ కుటుంబానికి ఆర్థిక సహాయం

*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 5 ప్రభాతవార్త*

పట్టణంలోని 18వ వార్డుకు చెందిన కొట్టు రామకృష్ణ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ కుటుంబ పోషణ భారంగా మారడంతో విషయం తెలుసుకొని పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు, 18వ వార్డు ఇంఛార్జ్ జక్కుల మల్లయ్య బియ ్యం, కూరగాయలు, నిత్యావసర వస్తువులు శనివారం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం.డి.అజీజ్‌పాషా,సమె ్మట సుబ్బరాజు,కోల మట్టయ్య,జింజిరాల సైదులు,జక్కుల నవీన్,అరుణ,ఊర్మిళ,శ్రావణి,భవాని,శేఖర్,భువనే

## కుల రహిత సమాజం కోసం కృషి చేసిన గొప్ప వ్యకి జగజ్జీవన్ రామ్



*హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 5, ప్రభాత వార్త*
భారతదేశంలో కుల రహిత సమాజం కోసం కృషి చేసిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస రావు, పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు లు అన్నారు. శనివారం హుజూర్ నగర్ పట్టణం లోని బీసీ సంఘం కార్యాల యంలో బాబు జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా అయన చిత్రపటానికి బీసీ సంఘం పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ నిరుపేదల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేసిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీసీ సంఘం ఉపాధ్యక్షులు చేపూరి నరసింహచారి, కొట్టు శేఖర్, గౌడ సొసైటీ అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణగౌడ్, ఎలక వెంకటేశ్వర్లు గౌడ్, తిరుమలశెట్టి మోహన్ రావు, కర్నె కృష్ణ, ఎస్ కే సైదులు, జక్కుల వెంకటేశ్వర్లు, కొణతం సుధాకర్ రెడ్డి, బైరీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్



*గరిడేపల్లి ఏప్రిల్ 5 ప్రభాతవార్త*
:మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో ఇటీవల చికిత్స పొందిన బాధిత కుటుంబాలకి శనివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మండల కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎస్.కె చాంద్ మియా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీత వారి గూడెం గ్రామానికి చెందిన కీత మల్లేశ్వరి కుటుంబానికి 65 వేల రూపాయలు, పిడమర్తి సత్యవతి కుటుంబానికి 15,500 రూపాయల చెక్కులను ఆయన అందజేశారు. రాష్ట్ర మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో బాధిత కుటుంబాలకి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు ఆయన తెలిపారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీత సోమయ్య, పాలెల్లి ముత్తయ్య, బండారు సైదులు, అంజయ్య, హుస్సేన్, రవి, సాయి, సుధాకర్ నాగయ్య, నాగరాజు, వేణు, రోశయ్య శ్రీను, జాను, చిన్న హుస్సేన్, కాశయ్య పాల్గొన్నారు.

## పేదల పెన్నిధి బాబు జగజ్జీవన్‌రామ్



*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 5 ప్రభాతవార్త*
సువిశాల భారతదేశంలో నిరుపేదల పాలిట పెన్నిధి బాబు జగజ్జీవన్‌రామ్ అని ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు చింతిరాల నాగయ్య అన్నారు. శనివారం పట్టణంలో బాబు జగజీ ్జవన్‌రామ్‌చిత్రపటానికి పలువురు పూలమాలలువేసి ఘనంగా నివాళులరి ్పంచారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సంఘం హుజూర్‌నగర్ అధ్యక్షులు మీసాల శరత్‌బాబు,మాజీ జడ్పీటిసి గల్లా వెంకటేశ్వర్లు,సూర్యాపేట జిల్లా ఎంజెఎఫ్ ఉపాధ్యక్షుడు ఒగ్గు విశాఖ,మంద వెంకటేశ ్వర్లు,మీసాల కిరణ్,మాజీ కౌన్సిలర్ బయ్యారపు రామారావు,ప్రధాన కార్యదర్శి మంద నాగరాజు,సోమపంగు రవీందర్,గుండెపంగు బాబు,రెడపంగు వెంకటేశ ్వర్లు,పల్లె క్రాంతి,రెడపంగు రాజేష్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఆధ్వర్యంలో బాబూ జగజీ ్జవన్‌రామ్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి మండల అధ్యక్షుడు మేళ్లచెరువు ముక్కంటి,ఎడవెల్లి వీరబాబు,గొట్టె ముక్కల రాము,రెడపంగు రాము,కోలపూడి యోహాన్,గంజి శివ,అనీఫ్,కందుకూరి రాము,మార్కె వీరబాబు, కస్తాల రవి,గోపాలదాసు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి





*నేరేడుచర్లఏప్రిల్ 5 ప్రభాతవార్త*
భారత మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను నేరేడుచర్లలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా శనివారం స్థానిక ప్రధాన కూడలి వద్ద బీసీ హక్కుల సాధన సమితి, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బంది, లైన్స్ క్లబ్ ల ఆధ్వర్యంలో వేరువేరుగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు పలువురు మాట్లాడుతూ ఆత్మ విశ్వాసమే ఆయుధంగా నవ భారత నిర్మాణానికి పునాదులు వేసిన మహానీయుడు, కుల రహిత సమాజం కోసం పోరాడిని ఆదర్శ నేత, దేశ స్వాతంత్రం కోసం సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ కుమార్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, మున్సిపల్ కమీషనర్ యడవల్లి అశోక్ రెడ్డి, డిస్టిక్ చైర్ పర్సన్ బట్ట మధు, గుండ్రెడ్డి సైదిరెడ్డి, కర్రీ సూర్యానారయణ రెడ్డి, తక్కెళ్ళ నాగార్జున, వెంకన్న, మారయ్య తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని సక్సెస్ చేయాలి



*చింతలపాలెం ( ప్రభాత వార్త) ఏప్రిల్ 5:*
బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని సక్సెస్ చేయాలని ఓబిసి మోర్చా రాష్ట అధికార ప్రతినిధి బొలిశెట్టి కృష్ణయ్య అన్నారు. శనివారం మండలంలోని దొండపాడు గ్రామంలో ఉమ్మడి మండలాల బీజేపీ ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆయనకు బీజేపీ మండల అధ్యక్షులు, నాయకులు ఘన స్వాగతం పలికి, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సమావేశంలో కృష్ణయ్య మాట్లాడుతూ మాజీ ప్రధాని అటల్ బిహార్ వాజపేయి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ప్రతి బీజేపీ నాయకుడు, కార్యకర్త ఇండ్లపై బీజేపీ జెండా ఎగురవేయాలన్నారు.. అదే విధంగా బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి గ్రామంలో ప్రతి బూతులో జరుపుకోవాలని, పార్టీ జెండాలను ఎగురవేయాలని సూచించారు. ఈ నెల 14 న అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహాల వద్ద స్వచ్ఛ భర్త కార్యక్రమ నిర్వహించాలన్నారు..ప్రజలకు జమిలి ఎన్నికలు, వక్ఫ్ బోర్డు విధి విధానాలు గురించి అవగాహన కల్పించాలన్నారు.. కార్యక్రమంలో ఉమ్మడి మండలాల అధ్యక్షులు పత్తిపాటి విజయ్, వీరబాబు, రేవూరు మాజీ సర్పంచ్ శ్రీను, నాయకులు లింగరాజు, నరసింహారావు, మస్తాన్, నాగరాజు, రమేష్, రాంబాబు, గురుస్వామి, తదితరులు పాల్గొన్నారు..

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

*నేరేడుచర్ల ఏప్రిల్ 5 ప్రభాత వార్త*

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హుజూర్ నగర్ సిఐ చరమందరాజు హెచ్చరించారు ఆయన శనివారం సాయంత్రం నేరేడుచర్ల పోలీస్ స్టేషన్లో నేరేడుచర్ల గరిడేపల్లి పాలకవీడు మండలాలకు చెందిన పాత నేరస్తులకు చట్టాలపై అవగాహన కలిగించారు గతంలో మీ పేర్ల మీద కేసులు నమోదయి ఉన్నందున ఎలాంటి ఘర్షణలకు వివాదాలకు దూరంగా ఉండాలని, ఏదైనా శాంతి పద్ధతులకు ఆటగా కలిగించే విధంగా ప్రవర్తిస్తే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల ఎస్ ఐ రవీందర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# అక్రమ గోవు రవాణా సంరక్షణ,- పాడి రైతులకు ఉచిత పంపిణీ

### ఆదర్శంగా నిలుస్తున్న చల్లూరు గోశాల

రాజాపేట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

గో సంపదను సేవించడం వల్ల కలిగే ప్రయోజనాలు అసాధారణమైనవని ధ్యాన్ ఫౌండేషన్ మార్గదర్శక కాంతి అయిన గురువు అశ్విని వివరించారు. తెలంగాణలో ధ్యాన్ ఫౌండేషన్ గోశాల 2014లో యాదగిరిగుట్ట ఆలయ ద్వారం నుండి 14 కి.మీ దూరంలో చల్లూరు గ్రామంలో 1000 చదరపు అడుగుల షెడ్‌తో, ఎనిమిది గొసంపదతొ ప్రారంభించారు. ప్రస్తుతం ఈ గోశాల 7 ఎకరాల వైశాల్యం లో ఉంది, ఇది పూర్తిగా కంచెతో అక్రమ వధ నుండి రక్షి ంచబడిన 1400 గోసంపదకు నిలయంగా ఉంది. ఆహారం, ఆశ్రయం, నీరు మందుల అన రాలను ధ్యాన్ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవకులు పూర్తిగా చేస్తున్నారు. ఆర్థికంగా ప్రధాన భాగాన్ని కూడా సేవకులు అందిస్తారు. పది మందికి పైగా కార్మికులు ఇద్దరు పారావెట్‌లను నియమించి ఈపశువుల సంక్షేమం కోసం పనిచేస్తు న్నారు. విచ్చలవిడి, గాయపడిన, అనారోగ్యంతో ఉన్న అనాథ గోసంపదను వధించడానికి అక్రమ రవాణాలో కబేలాలకి తరలిస్తుండగా రక్షి ంచారు. గ్రామస్తులు రైతులు వదిలివేసిన ముసలి ఉత్పాదకత లేని గోవులు పాడి యజమానులు వదిలివేసిన మగ దూడలు ఉంటాయని ధ్యాన్



ఫౌండేషన్ వాలంటీర్ హరీష్ అన్నారు. స్వచ్ఛంద సేవకుల వ్యక్తిగత సంరక్షణలో ప్రేమ తో పోషణ చేస్తారు. చెత్త తిని విచ్చలవిడిగా తిరిగే జంతువులకు ప్లాస్టిక్ తొలగింపు శస్త్రచికిత్సలు విరిగిన అవయవాలతో బాధపడే గోవులకు ప్రొస్థెటిక్ సర్జరీ లిఫ్టింగ్ యంత్రాలను ఉపయోగిస్తారు.. కసాయిదారుల నుండి రక్షి ంచబడిన పశువులకు పునరావాసం కల్పించే లక్ష ్యంతో పనిచేస్తున్న ధ్యాన్ ఫౌండేషన్, చనిపోయిన పశువుల ప్రేగులలో కిలోల కొద్దీ ప్లాస్టిక్‌ను కనుగొంది. వధశాలలకు రవాణా చేయబ డిన జంతువులను తరచుగా విద్యుత్ ప్రోడ్‌లతో షాక్‌కు గురిచేస్తారు, కొట్టడం, తన్నడం, లాగడం , ఎక్కువసేపు ఆహారం , నీరు లేకుండా చేస్తారు. గాయపడిన, అనారోగ్య జంతువులను ట్రక్కుల నుండి బయటకు లాగి చంపే అంతస్తులోకి లాగుతారు, ఇక్కడ వధ పద్ధతులు క్రూరంగా ఉంటాయి. ఈ పరిస్థితుల్లో గోవులు గోశాలకు వస్తాయి. అనుభవజ్ఞులైన వైద్యులు ,స్వచ్ఛంద సేవకుల సమక్షంలో చికిత్స చేస్తామని హరీష్ తెలిపారు. స్థిరమైన జీవనం వైపు ఒక అడుగుగా గోమూత్రం,గోవర్ నుండి పర్యావరణ అనుకూల ఉత్పత్తులను ఉత్పత్తి చేయడానికి గ్రామీణ ప్రజలను సన్నద్ధం చేసి శిక్షణ ఇస్తామని చెప్పారు. రైతులు స్వయం సమృద్ధిగా మారడానికి గేదెలను పంపిణీ చేయడం ద్వారా ఫౌండేషన్ కూడా భాగస్వామ్యం లభించినట్లు అయిందన్నారు. ప్రతి మానవుడు తమ కంటే బలహీనులను రక్షి ంచడం వారికి సహాయం చేయడం ధర్మం అని అశ్విని గురువు నమ్ముతారని అందులో భాగస్వామ్యులవుతున్నట్లు చెప్పారు. 45 పైగా గోశాలాలు, 2000 పైగా మహిళలకు ఉద్యోగం ఇవ్వడం, పేద పిల్లలకు ఉచిత పాఠశాలల్లో విద్యను అందించడం,ఆకలితో ఉన్నవారికి ఉచిత ఆహార పంపిణీ గురువు యొక్క ఆలోచన ప్రేరణ ద్వారా వ్యక్తమైందని చెప్పారు. ధ్యాన్ ఫౌండేషన్, బహుళ సంస్థల నుండి జాతీయ, రాష్ట్ర ప్రైవేట్ అవార్డులను గెలుచుకుం దని, గుర్తింపు పొందిన జంతు సంక్షేమ సంస్థ, భారత మత్స్య, పశుసంవర్ధక పాడిపరిశ్రమ మంత్రిత్వ శాఖ జంతు సంక్షేమ బోర్డులో నమోదు చేయబడిందని వివరించారు, రాష్ట్రంలో రెండు గోశాలలను నిర్వహిస్తోందని, ఒకటి చల్లూర్ గ్రామంలో శంషాబాద్‌లోని పెద్ద శాపూర్‌లో 3000 పైగా రక్షి ంచబడిన,

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

రాజపేట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

పట్టణ, మండలంలో శనివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జల గ్రామపంచాయతీ ఆవరణలో జగ్జీవన్ రావు ఫొటో కు పూలదండ సమర్పించి సేవలు కొనియాడారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచుల ఫోరమ్ ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, కో ఆపరేటివ్ డైరెక్టర్ భాగ్యరామ్ రెడ్డి, అంబేద్కర్ సంఘ నాయకులు చెవిటి బాబు, మన్నె కిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల్లూరు శ్రావణ్, గ్రామ బిజెపి అధ్యక్షుడు మునిగంటి వెంకటేశం తదితరు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది కార్యక్రమం నిర్వహించారు...బాబు జగ్జీవన్ రామ్ దళితుల కోసం కొట్లాడిన మహనీయుడు: , అణగారిన వర్గాన్ని అభ్యున్నతిలోకి తీసుకొచ్చేందుకు



పోరాడిన యోధుడు, పార్లమెంటేరియన్ గా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అని,ఆయన సామాజిక ఉద్యమాలు చేశారని, స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వాముల య్యారని, సత్యాగ్రహ ఉద్యమం చేశారని, నెహ్రూ క్యాబినెట్లో తక్కువ వయసున్న మంత్రి ఆయనే అని, 1935 నుండి 50 ఏళ్ల పాటు పార్లమెంటు సభ్యునిగా కొనసాగి ప్రపంచ రికార్డు సొంతం చేసుకున్నారని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్ అన్నారు. రఘునాథ్ పురం గ్రామంలో బాబు జగ్జీవన్ రావు జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గాడి పెల్లి శ్రవణ్ కుమార్, సిపిఎం ప్రధాన కార్యదర్శి రచ్చ నర్సింలు, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కలకుంట్ల కొమురయ్య, పోచయ్య, చల్లూరి చిన్న పోచయ్య, కలకుంట్ల సంపత్, కటకం నాగభూషణ్, కలకుంట్ల అరుణ్, కలకుంట్ల ప్రేమ్ కుమార్, కలకుంట్ల భరత్, కలకుంట్ల, చింటూ కలకుంట్ల సంపత్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులున్నారు. మండల ప్రజా పరిషత్తు అభివృద్ధి కార్యాలయం సిబ్బంది జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి రాజకీయ పక్షాల నాయకులు బీసీ సంఘాలు, దళిత సంఘాల నాయకులు ఆ మహనీయుడు భారత సమాజానికి చేసిన సేవలను కొనియాడారు.

## బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం



ఆలేరు ఏప్రిల్ 5 ప్రభాతవార్త

స్వాతంత్ర్య సమర యోధుడు, మాజీ ఉప ప్రధాన మంత్రి డా. బాబు జగ్జీవన్ రామ్ దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని బి ఎస్ పి నాయకులు సంగి నవీన్, దొంతుల సరేష్ లు అన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకొని శనివారం ఆలేరు మున్సిపల్ 6 వ వార్డు బహదూర్ పేట వార్డు కార్యాలయం లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక సంక్షేమానికి పాటుపడ్డారన్నారు. అంటరానితనం, కుల వివక్ష నిర్మూలనకు బాబు పోరాడారని, దళితుల అభ్యున్నతికి పాటుపడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజి వార్డు కౌన్సిలర్ రాయపురం నర్సింహులు, కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్,సిద్దిరాజు, అంగడి ఆంజనేయులు, కుళ్ళ సిద్దులు, నర్సింహులు,కమ్మంపల్లి శ్రీరాములు, వస్పరి స్వామి,పల్లె మహేష్, నాగరాజు, అంకిరెడ్డి కృష్ణ, శేఖర్, చిన్నం వెంకటేష్,పర్శి నరేష్, పవన్, సారయ్య, సంగి రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ ఆంజనేయ స్వామికి అష్టోత్తర కలశాభిషేకం



తుర్కపల్లి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

తుర్కపల్లి లోని శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం ఉదయం ఆంజనేయ స్వామికి అష్టోత్తర కళశాభిషేకం, పంచామృత అభిషేకం, మన్య సూక్త సహిత సకల దేవత హోమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ పురోహితుడు రమాకాంత్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సీత రామాంజనేయ స్వామి దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ నేడు శ్రీరామనవమి పురస్కరించుకొని సీతారాముల కళ్యాణ మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఉదయం 5: 30 నిమిషాలకు శ్రీ సీతారాముల వారికి పంచామృతాభిషేకాలు, మధ్యాహ్నం 12:42 నిమిషాలకు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం, మధ్యాహ్నం 1:45 నిమిషాలకు అన్నదాన కార్యక్రమం, సాయంత్రం 7 గంటలకు స్వామివారి పల్లకి సేవ నిర్వహిస్తున్నట్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.




## ధ్యాన మందిరానికి ఫ్యాన్ బహూకరణ

రాజాపేట, ఏప్రిల్ 5 ప్రభాతవా ర్త

రాజాపేటలోని శ్రీ శివ దుర్గ పిరమిడ్ ధ్యాన మందిరం కు కోనూరు వెంకటేశం వనజ దంపతులు శనివారం స్టాండ్ ఫ్యాన్ ను బహుమతిగా మాస్టర్ గౌటె బాలరాజుకు అందజేశారు.

## నేడు శ్రీరామనవమి వేడుకలు

రాజాపేట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



రాజాపేటలోని అతి పురాతన, మహిమాన్విత, కోరిన కోరికలు తీర్చే శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఆదివారం శ్రీ స్వామివారి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించనున్నారు. భద్రాచలంలో శ్రీ స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవ సమయంలోనే ఇక్కడ సాయి మందిరంలో కార్యక్రమం జరగనుందని అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాద వితరణ అన్న ప్రసాద వితరణ జరుగుతాయని ఆలయ కమిటీ తెలిపింది, సాయంత్రం భజన కోలాటతో పల్లకి సేవ ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆశీస్సులు పొందాలని కోరింది.

## యువత బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు




ఆలేరు ఏప్రిల్ 5 ప్రభాతవార్త

యువత డ్రగ్స్, బెట్టింగ్ యాపులకు అలవాటు అయ్యి తమ బంగారు భవిష్యత్తులను నాశనం చేసుకోవద్దని ఆలేరు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు మంగ కిరణ్ కుమార్ కోరారు. శనివారం ఆలేరు పట్టణం లో యూత్ కాంగ్రెస్ అధ్వర్యంలో స్థానిక ఇందిరా కాంగ్రెస్ భవనం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు కాగడాలు పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. యువత బెట్టింగ్ యాప్ లకు, డ్రగ్స్ కు, బానిసలు కాకుండా ఉండేందుకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశామని, యువత తమ తల్లిదండ్రులు కన్నా కలలను సాకారం చేయకుండా వారు ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. యువత దీనికి దూరం గా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ చంద్రిక, జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్, యశ్వంత్, జనరల్ సెక్రెటరీ ఎలిమినేటి సురేష్, ఆలేరు మండల అధ్యక్షులు బండపల్లి మహేష్ , ఉపాధ్యక్షులు అందె అఖిల్ ,రాజపేట అధ్యక్షులు, బల్ల మహేష్, యాదగిరిగుట్ట అధ్యక్షులు, సాయినాథ్, అరవింద తదితరులు పాల్గొన్నారు.

## నూతన అధ్యక్షుడిగా మిరియాల వనమా రాజు

ఆలేరు ఏప్రిల్ 5 ప్రభాత్తవార్త



ఆలేరు పట్టణం లో ఆలేరు బార్ అసోసియేషన్ ఎన్నికలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూకంటి రవీందర్ బలపరిచిన అభ్యర్థి మిరియాల వనమా రాజు నూతన అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులు గా,తుంగ హరికృష్ణ, ,చాంద్ పాషా కార్యదర్శిగా,రావుల రవీందర్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా,పారునది రవికుమార్, ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ. నా ఎన్నిక కు సహకరించిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పలువురు నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు.

సూర్యాపేట వార్త



## బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి

ప్రభాతవార్త,వడిగూడెం,(సూర్యాపేట)

శనివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్సు స్టాండ్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ పి.రాంబాబు, జిల్లా ఎస్పీ నరసింహ తో కలిసి పాల్గొన్నారు. ముందుగా కలెక్టర్ బస్టాండ్ సెంటర్ నందు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తదుపరి వేదిక మీద జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అంటరాని వారికి తన జీవితాన్ని అంకితం చేశారని, అందరూ సమానంగా ఉండాలని, అంటరానితనమన్నదే ఉండకూడదని, అంటరానితనం నిర్మూలనకు కృషి చేశారన్నారు. దేశంలో అత్యధిక కాలం పార్లమెంటరీ సభ్యుడుగా ఉన్న ఏకైక నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అని, వ్యవసాయ , రక్షణ శాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా ఎన్నో మార్పులను తీసుకొచ్చారని బీహార్ రాష్ట్రంలో పుట్టి పెరిగినా బ్రిటిష్ ప్రభుత్వం ఉన్నప్పుడు స్వాతంత్రం, హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ ముందుకు పోయే విధంగా కృషి చేశారని, ప్రత్యేకించి అంటరానితనం, కుల వివక్షత నిర్మూలనకు, కార్మికుల హక్కుల కోసం ఎంతో కృషి చేశారని, ఎన్నో మంత్రివర్గ శాఖలు సమర్థవంతంగా నిర్వహించారని 1971 లో రక్షణ శాఖ మంత్రిగా, 1974 లో కరువు వచ్చినప్పుడు సమర్థవంతంగా పాలన అందించారని అన్నారు. ఒక ఉప ప్రధాని స్థానంలో సమర్థవంతంగా పాలన అందించారని దళితుల అభ్యున్నతికి కృషి చేశారని, నేటి యువత బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని, మంచిగా చదువుకొని దేశ అభ్యున్నతకు పాటుపడాలని, ప్రతి ఒక్కరూ క్రమ పద్ధతిలో జీవన విధానం మలచుకొని ముందుకు వెళ్లి జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేసినప్పుడే ఆయనకు నిజమైన నివాళులర్పించిన వారమవుతామని అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి వనరులు లేని వెనుకబడిన ప్రాంతం నుండి వచ్చిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అంచలంచలుగా ఎదుగుతూ భారత ఉప ప్రధానిగా అయ్యారని, వారిని ఆదర్శంగా తీసుకొని



యువత ముందుకెళ్లాలని, ప్రతి ఒక్కరూ వారి వ్యూహాన్ని నేర్చుకోవాలన్నారు. ఆయన సందేశాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు బాగా చదువుకోవాలని కోరారు. జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గొప్ప సంఘసంస్కర్త, స్వాతంత్ర సమరయోధుడని, ప్రతి ఫోర్టు పోలియోలో తనదైన ముద్రను వేశారన్నారు. దళిత వర్గాల్లో ఆయన చేసిన కృషి మరువలేనిదని, ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. నేటి యువత సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, గ్రామాలలోని ప్రజలలో అవగాహన కల్పించుటకు నేటి యువత, ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. అంతకుముందు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు బాబు జగ్జీవన్ జయంతి సందర్భంగా కళ ప్రదర్శన ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణుమాధవ్, ఎస్సీ కార్పొరేషన్ అభివృద్ధి అధికారి బిఎస్ లత, ఇడి ఎస్సీ కార్పొరేషన్ శ్రీనివాస్ నాయక్, ఎస్టి కార్పొరేషన్ అభివృద్ధి అధికారి శంకర్ నాయక్, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ అధికారి నరసింహారావు, డిఎంహెచ్వో కోటాచలం, అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, సూర్యాపేట మాజీ శాసనసభ్యులు దోసపాటి గోపాల్, సూర్యాపేట మున్సిపల్ మాజీ చైర్మన్లు జుట్టుకొండ సత్యనారాయణ, అన్నపూర్ణ, మాజీ జెడ్పిటిసి జిడి భిక్షం, కుల సంఘ నాయకులు మట్టపల్లి సైదులు, కోట గోపి, నెమ్మది వెంకటేశ్వర్లు, బోలెదు వినయ్, ములకలపల్లి రాములు, బుజ్జ వీరయ్య, నిమ్మల శ్రీనివాసరావు, టీఎన్జీవో జిల్లా సెక్రెటరీ దున్న శ్యామ్, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు.

తిరుమలగిరి ఏప్రిల్ 5 ప్రభాతవార్త.



బాబు జగ్జీవన్ రామ్ జయంతి పురస్కరించుకొని తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఎల్సోజు చామంతి నరేష్ ఘన నివాళులు అర్పించారు అదేవిధంగా ఈ దేశానికి అణగారిన వర్గాలకు అభ్యుదయానికి కృషిచేసిన భారత అమూల్యరత్న గ్రహీత భారత దేశ ఉప ప్రధానిగా సేవలందించిన విషయాన్ని గుర్తు చేస్తూ ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం ను తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, జిల్లా యువజన ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆఫీస్, దొడ్డ రమేష్, ఆంగోతు రాములు నాయక్, మార్కెట్ యార్డు సిబ్బందులు సురేష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు ప్రేమ్ ప్రసాద్, రామోజీ, సంతోష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దాయం విక్రమ్ రెడ్డి కి నివాళులర్పించిన మాజీ మంత్రి

తుంగతుర్తి. ఏప్రిల్ 5.(ప్రభాతవార్త,



మండల పరిధిలోని వెంపటి లో అమరజీవి దాయం విక్రమ్ రెడ్డి శుక్రవారం అనారోగ్యంతోమరణించిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకల్ల జగదీష్ రెడ్డి శనివారం దాయం విక్రం రెడ్డి పార్థివ దేహం పై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి మాట్లాడుతూ. గ్రామ అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషించా రని అన్నారు. పరామర్శించిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య. శ్రీ రజాక్. శ్రీ రఘునందన్ రెడ్డి. జిల్లా నాయకులు గుండాగానీ రాములు గౌడ్ దుపటి రవి. శ్రీ రాంరెడ్డి.. రమేష్ సాయిలు. యాదగిరి జీడీ బిక్షం. నెమ్మాది బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## 20 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు

తుంగతుర్తి. ఏప్రిల్ 5. ప్రభాతవార్త



తుంగతుర్తి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 200405 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు శనివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పాఠశాలను వదిలి 20 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యులు అందరూ ఒకే వేదిక మీద కలుసుకున్నారు. విద్యార్థులు పాఠశాల స్థాయిలోని తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సైతం పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి ఆహ్వానించి వారిని ఘనంగా శాలువాలు, పూలమాలలతో సన్మానించి మెమొంటో అందజేశారు. అనంతరం గురువుల యోగక్షేమాలను తెలుసుకోవడంతో పాటు విద్యార్థులు ఒకరినొకరు తమ కుటుంబ పరిస్థితులు వారి యోగక్షేమాలను ఒకరికి ఒకరు చెప్పుకొని సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఆనాటి గురువులు కాసం మల్లయ్య పాలవరపు సంతోష్, పూర్వ విద్యార్థులు గోపగాని రమేష్ గౌడ్, చిందం కిరణ్, గోపగాని మధు, సాబిన్ కార్ సంతోష్, లక్ష్మణ్ అయ్యంగారు, వెలమ యాకయ్య, బోయిని వెంకన్న, యాటకారి సైదులు, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

తుంగతుర్తి. ఏప్రిల్ 5. ప్రభాతవార్త

సంఘ సంస్కర్త.. స్వాతంత్ర సమర యోధులు. మాజీ భారత ఉప ప్రధాని బాబు జగజీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను శనివారం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ బ డుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. తొలి కేంద్ర విద్యా శాఖ మంత్రిగా పనిచేసి ఎన్నో విద్య సంస్కరణలు చేపట్టాడని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండాగానీ రాములు గౌడ్. గ్రంథాలయ మాజీ చైర్మన్ గోపగాని రమేష్. కొండగడుపుల శ్రీకాంత్.. బొంకూరి మల్లేష్. బొజ్జ సాయి కిరణ్.. టీచర్ పాల్వాయి గురువయ్య.. గోపగాని వెంకన్న. తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వైఫల్యాలను ఎండకట్టుదాం

తుంగతుర్తి.ఏప్రిల్ 5. ప్రభాతవార్త



మండలం పరిధిలోని యేనేకుంట తండా లో ఎండిన పంట పొలాల్లో శనివారం నిరసన. వ్యక్తం చేసినా అనంతరం.ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య. మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 16నెలల పాలనా వైఫల్యాలను ఎండ గట్టెందుకు జరిగే వరంగల్ రజతోత్సవ సభకు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. అబద్ధాలతో అధికారానికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండాగానీ రాములు గౌడ్. మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపగాని రమేష్. గ్రామ నాయకులు పూర్యా నాయక్.. రమేష్ నాయక్.. విజయ్ నాయక్.. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

..నూతనకల్.. ఏప్రిల్ 05 ప్రభాత వార్త..

భారత మాజీ ఉప ప్రధాని స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్వాయి పరశురాములు మాట్లాడుతూ అనగారిన వర్గాల అభ్యున్నతికి, సమ సమాజ స్థాపనకై జీవితకాలం కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగాదారి లక్ష్మీ శ్రీకాంత్,ఇరుగు సోమయ్య,గంగాదారి పరుశురాములు,నకిరేకంటి చిరంజీవి, నవీల ఉపేందర్, బత్తుల మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల కమిటీ విస్తృత స్థాయి సమావేశం

మద్దిరాల/ ఏప్రిల్ 5: ప్ర54భాత వార్త

: మండల పరిధిలోని గోరంట్ల గ్రామంలో బిజెపి మండల కమిటీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా పాల్గొని మాట్లాడుతూ బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఏప్రిల్ ఆరో తేదీ నుండి 25 తారీకు వరకు మండల పార్టీ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు బూత్ కమిటీ అధ్యక్షులు పార్టీ యొక్క సంక్షేమ పథకాలు పార్టీ బలోపేతం కోసం వివిధ అంశాలపై ప్రణాళిక బద్ధంగా ఇన్చార్జులను నియమించి పార్టీ గ్రామాలలో ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడానికి ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి తెలంగాణలో ప్రభుత్వంలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు వడ్డానం కిరణ్ మాజీ జెడ్పిటిసి ఆకుల ఉప్పలయ్య, బెజ్జంకి విజయ్ రెడ్డి,విక్రమాచారి, శ్రీహరి, రాము,యాకయ్య, మల్లేష్, రమేష్,జనార్ధన్, బెజ్జంకి సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా డా॥బాబు జగ్జీవన్‌రావ్ జయంతి వేడుకలు

*చౌటుప్పల్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త*

దేశంలో సామాజిక న్యాయ సాధనకు కృషి చేసిన మహోన్నత సంఘ సంస్కర్త భారత మాజీ ఉప ప్రధాని డా॥బాబు జగ్జీవన్‌రావ్ అని మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. పురపాలక సంఘం కార్యాలయంలో శనివారం నిర్వహించిన జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, ఉబ్బు వెంకటయ్య, ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహాగౌడ్, రావుల స్వామి, కొండూరు వెంకన్న, పందుల రాజేష్, జంగయ్య, కామిశెట్టి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు జగ్జీవన్‌రావ్ 117వ జయంతి వేడుకల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులు తాడూరి పరమేష్, జిల్లా రమేష్, నూతన అధ్యక్షులు బాల్యం వెంకటాచలపతి, జక్కర్తి శేఖర్, ఎండి.ఖయ్యూం పాషా, న్యాయవాదులు ఇ.నాగరాజు, పి.పరమేష్ తదితరులున్నారు. అదే విధంగా ఎమ్మార్పీఎస్



ఆధ్వర్యంలో నిర్వహించిన జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో బోయ రామచంద్రం, ఊదరి వెంకటేష్ మహాజన్, బక్క శ్రీనాథ్, మేడి యాదయ్య, బొడ్డు శ్రావన్‌కుమార్, బోయ ఆరము, కొరగోని లింగస్వామి, ఆరుట్ల లింగస్వామి, సుక్క సుదర్శన్, చింతల సాయిలు, దొనకొండ కృష్ణ, మాంకాలి లింగస్వామి, చీమకండ్ల శ్రీనివాస్, బోదుల లింగస్వామి, బోయ సృజన్, భరద్వాజ్ తదితరులున్నారు.

## వేధిపులు తాళలేక కంపెనీ ఉద్యోగి ఒకరు మృతి

*చౌటుప్పల్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం ఎల్లబావిలో నివాసం ఉంటూ జీవనోపాధి పొందుతున్న తుంగతుర్తి మండలం పసునూర్ గ్రామానికి చెందిన షేక్ సయ్యద్(50) శుక్రవారం రాత్రి ఎల్లంబావిలో నివాసం ఉంటున్న ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతురాలి భర్త షేక్ జాన్బీ పోలీసులకు శనివారం చేసిన ఫిర్యాదులో ఇలా పేర్కొన్నారు. గత 20 సం.రాల క్రితం జీవనోపాధి కోసం వచ్చారు. అంతమ్మగూడెంలోని వర్ష బయటెక్ కంపెనీలో సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తూ జీవనం సాగించేవారు. కానీ ఇటీవల కంపెనీలో పనిచేస్తున్న కార్మికులు, తోటి ఉద్యోగులకు ఒకలాగా, స్యయద్‌కు మరోలా వేతనాల పెంపు చేయడంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. శుక్రవారం తనకు కంపెనీలో పనిచేయాలంటే బయమేస్తుందని, తనను ఎవ్వరో వెంటాడుతున్నారని తమ సామాగ్రిని చదురుకుని తమ ఊరికి వెళ్లిపోదామని చెప్పాడని తెలిపారు. తన పెద్ద కుమార్తె తాను ఒక గదిలో, తన ఇన్న కుమార్తె, భర్త మరో గదిలో పడుకున్నారన్నారు. మధ్యరాత్రి అతడి వద్ద పడుకున్న తన చిన్న కుమార్తెను తన వద్ద పడుకోమని చెప్పి పంపించాడు. ఉదయం లేచి చూడగా సీలింగ్ ప్యాన్‌కు నైలాన్ తాడుతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని, అతడి వద్ద ఒక కాగితంపై తన మృతికి కారణం శేఖర్ అని, ఫోన్ నెం.9948912544,9866912574 అని వ్రాసి ఉందన్నారు. శేఖర్ అనే వ్యక్తి నిత్యం వేదింపులకు గురి చేసేవాడని తనకు తెలిపేవాడని, ఈ మేరకు తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ మేరకు ఇన్స్‌పెక్టర్ మన్మదకుమార్ కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

## కెసిఆర్ ను కలిసిన ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ కీలక నేతలు

*భువనగిరి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త*

ఉమ్మడి జిల్లా పరిధిలోని బిఆర్ఎస్ ముఖ్య నేతలందరూ శనివారం మాజీ ముఖ్యమంత్రి ,బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును ఎర్రబెల్లిలోని ఫామ్ హౌస్ లో మర్యా దపూర్వకంగా కలిశారు. ఈనెల 27న వరంగల్ లో నిర్వపి ంచను న్న పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయడంలో భాగంగా కేసీఆర్ ను కలిశారు. జన సమీకరణ ఏర్పాట్లపై ప్రత్యేకంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి భారీగా తరలించే ఏర్పాట్లు చేయాలని కేసిఆర్ నేతలకు సూచించారు. కెసిఆర్ కలిసిన వారిలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ,బొల్లం మల్లయ్య యాదవ్,చిరుమర్తి లింగయ్య ,రవీంద్ర కుమార్ భాస్కరరావు మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, కంచర్ల భూపాల్ రెడ్డి ,చింతల వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు



## సంక్షేమ పథకాల అమలుల్లో కాంగ్రెస్ విఫలం

*సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలం చెందిందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చునగోని దేవేందర్ యాదవ్ ఆరోపించారు. మండలంలోని లచ్చమ్మగూడెం, వాచ్యతండా, పల్లగట్టుతండాల్లో కాంగ్రెస్ సంక్షేమ పథకాల అర్హుల నుంచి దరఖాస్తుల స్వీరణ కార్యక్రమాన్ని ఆయా గ్రామాల బిజెపి బూత్ కమిటీల ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు అధికారమే లక్ష్యంగా అమలుకు నోచుకోని హామీలను గుప్పించి నేడు విస్మరించడం సరికాదన్నారు. సేకరించిన దరఖాస్తులను మండల తహశీల్దార్, ఆర్డిఓ, కలెక్టర్లకు విన్నవించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి జక్కలి రాజు యాదవ్, బూత్ కమిటీల ఆధ్యక్షులు జక్కలి ఈశ్వర్, వాంకుడోతు హథీరాం, కేలోతు సంపత్, సాగర్ల లింగయ్య, జక్కర్తి భిక్షం, ఆత్కూరి రాములు, భాస్కర్, సూరపల్లి శివాజీ, సంతోష్, చిన్న రాజ్‌కుమార్, తరునోజు నవీన్‌చారి తదితరులున్నారు

## వేధిపులు తాళలేక కంపెనీ ఉద్యోగి ఒకరు మృతి

*చౌటుప్పల్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం ఎల్లబావిలో నివాసం ఉంటూ జీవనోపాధి పొందుతున్న తుంగతుర్తి మండలం పసునూర్ గ్రామానికి చెందిన షేక్ సయ్యద్(50) శుక్రవారం రాత్రి ఎల్లంబావిలో నివాసం ఉంటున్న ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతురాలి భర్త షేక్ జాన్బీ పోలీసులకు శనివారం చేసిన ఫిర్యాదులో ఇలా పేర్కొన్నారు. గత 20 సం.రాల క్రితం జీవనోపాధి కోసం వచ్చారు. అంతమ్మగూడెంలోని వర్ష బయటెక్ కంపెనీలో సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తూ జీవనం సాగించేవారు. కానీ ఇటీవల కంపెనీలో పనిచేస్తున్న కార్మికులు, తోటి ఉద్యోగులకు ఒకలాగా, స్యయద్‌కు మరోలా వేతనాల పెంపు చేయడంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. శుక్రవారం తనకు కంపెనీలో పనిచేయాలంటే బయమేస్తుందని, తనను ఎవ్వరో వెంటాడుతున్నారని తమ సామాగ్రిని చదురుకుని తమ ఊరికి వెళ్లిపోదామని చెప్పాడని తెలిపారు. తన పెద్ద కుమార్తె తాను ఒక గదిలో, తన ఇన్న కుమార్తె, భర్త మరో గదిలో పడుకున్నారన్నారు. మధ్యరాత్రి అతడి వద్ద పడుకున్న తన చిన్న కుమార్తెను తన వద్ద పడుకోమని చెప్పి పంపించాడు. ఉదయం లేచి చూడగా సీలింగ్ ప్యాన్‌కు నైలాన్ తాడుతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని, అతడి వద్ద ఒక కాగితంపై తన మృతికి కారణం శేఖర్ అని, ఫోన్ నెం.9948912544,9866912574 అని వ్రాసి ఉందన్నారు. శేఖర్ అనే వ్యక్తి నిత్యం వేదింపులకు గురి చేసేవాడని తనకు తెలిపేవాడని, ఈ మేరకు తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ మేరకు ఇన్స్‌పెక్టర్ మన్మదకుమార్ కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.




## ఎమ్మెల్యేను కలిసిన టిజిఆర్ ఎస్ఎ జిల్లా అధ్యక్షులు

*బొమ్మలరామారం ఏప్రిల్ 5 ప్రభాతవార్త :*



టీజీఆర్స్ఎ జిల్లా నూతన అధ్యక్షులు కొండం వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. రెవిన్యూ ఉద్యోగుల సమస్యలు బీర్ల ఐలయ్యకు వివరించారు. ప్రభు త్వం తరఫున రెవిన్యూ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వానికి విన్నవించాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బి పల్లవి, కార్యదర్శి వి. జయలక్ష్మి ్ర, గౌరవ అధ్యక్షులు మల్లికార్జున్ రావు, ఉపాధ్యక్షులు సునీల్ కుమార్, సైదా సాహెబ్, సురేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ లోకేందర్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్, గంజాయి రహిత సమాజ స్థాపన కోసం పాటుపడాలి

### ఎసిపి మధుసూదన్‌రెడ్డి



*చౌటుప్పల్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త*

డ్రగ్స్, రహిత సమాజ స్థాపన కోసం యువత పనిచేయాలని చౌటుప్పల్ ఎసిపి పటోళ్ల మధుసూదన్‌రెడ్డి అన్నారు. డ్రగ్స్, గంజాయి, ఆన్‌లైన్ బెట్టింగ్స్ నిర్మూలించాలని డివైఎఫ్ఐ జిల్లా వ్యాప్త సమరభేరి సైకిల్ యాత్రను విజయవంతం చేయాలని కోరుతూ రూపొందించిన వాల్ పోస్టర్లను శనివారం ఎసిపి కార్యాలయ ఆవరణలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో చెడు అలవాట్లకు యువత ఆకర్శితులౌతున్నారని, అటు వైపు వెళ్లకుండా యువజన సంఘాలు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఇన్స్‌పెక్టర్ మన్మదకుమార్, డివైఎఫ్ఐ నాయకులు జిల్లా కార్యదర్శి పల్లె మధుకృష్ణ, యానాల రాజశేఖర్‌రెడ్డి తదితరులున్నారు.

## బార్ అసోసియేషన్ ఎన్నికల్లో గెలుపొందిన ఖయ్యూం పాషాకు ఘన సత్కారం

*చౌటుప్పల్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త*

చౌటుప్పల్ జూనియర్ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో కార్యవర్గ సభ్యునిగా అత్యధిక మెజార్టీతో గెలపొందిన ఎండి.ఖయ్యూం పాషాను శనివారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రంలో మాజీ కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్‌గౌడ్, దండ అరుణ్‌కుమార్, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశం, కాలనీ వాసులు, ఎండి.బబహబూబ్, వెల్తూరి జంగయ్య, చింతల ప్రభాకర్‌రెడ్డి, కాసుల లక్ష్మయ్య, నలబెల్లి కిషన్, నోముల బుచ్చిరెడ్డి, గంట్ల శంకర్‌రెడ్డి, జగన్, గోపగోని వెంకటేశం, ఎండి.ఖాసీం, నాగరాజు, వినిల్, రాజు, హర్షద్, రెహాన్ తదితరులున్నారు.



# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి



*భువనగిరి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:*

సమానత్వం, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన డా. బాబు జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని ప్రిన్స్ కార్నర్ వద్ద నిర్వహించిన డా. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకల సందర్భంగా, జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, వివిధ సంఘ నాయకులతో కలిసి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డా. బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడిగా మాత్రమే కాకుండా, స్వాతంత్రం అనంతర భారత నిర్మాణంలో అపూర్వమైన సేవలు అందించిన మహనీయుడని అన్నారు. 1908 ఏప్రిల్ 5న జన్మించిన ఆయన, స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని, అనంతరం దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన గొప్ప నాయకుడిగా నిలిచారని తెలిపారు. ఆయన అత్యంత కాలం కేబినెట్ మంత్రిగా కొనసాగిన ఘనత గల నేత మాత్రమే కాకుండా, భారత మాజీ ఉప ప్రధాన మంత్రి గా, కార్మిక శాఖ మంత్రిగా, వ్యవసాయ మంత్రిగా, రక్షణ మంత్రిగా వివిధ కీలక బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. వ్యవసాయ మంత్రిగా పనిచేసి గ్రీన్ రివల్యూషన్‌ను సమర్థవంతంగా అమలు చేసి దేశాన్ని ఆహార ధాన్యాల పరంగా స్వయం సమృద్ధిగా మార్చిన వారని పేర్కొన్నారు. రక్షణ మంత్రిగా ఇండోపాక్ యుద్ధ సమయంలో భారతదేశానికి విజయాన్ని సాధించిపెట్టడంలో ఆయన నాయకత్వం విశేషమని, భారత స్వాతంత్రంలో ఆయన పాత్రను మరువలేమని అన్నారు. విద్యార్థులు ఆయన ఆదర్శంగా తీసుకొని తరతరాలుగా మార్చేది చదువు ఒక్కటేన ని కొనియాడారు. కష్టపడి చదువుకొని సమాజంలో ముందు ఉండాలని , భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి ఆర్థికంగా ఎదగాలన్నారు. సామాజిక విప్లవానికి ఆయన చేసిన కృషి అపూర్వమని, డా. బి. ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగానే ఆయన కూడా అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడారని తెలిపారు. అంటరానితనాన్ని నిర్మూలించేందుకు చేసిన కృషి సమాజానికి దిశానిర్దేశకంగా నిలిచాయని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన నేతగా బాబు జగ్జీవన్ రామ్ భారత చరిత్రలో నిలిచిపోయారని అభిప్రాయపడ్డారు. పట్టణంలోని మిగిలి ఉన్న అంబేద్కర్ భవన నిర్మాణ పనులు త్వరలో పూర్తి చేసుకొని విద్యార్థులు చదువుకోవడానికి ఒక మంచి అవకాశం లభిస్తుందన్నారు. నేటి యువత ఆయన జీవితం నుండి ప్రేరణ పొందాలాని, ఆయన ఆదర్శాలను అనుసరించాలని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వం యువకుల కోసం రాజీవ్ యువ వికాసం ప్రవేశపెట్టినందున ఈనెల 14 వ తేదీ వరకు గడువు ఉన్నందున ప్రతి ఒక నిరుపేద కుటుంబాలు దరఖాస్తు చేసుకొని ప్రభుత్వం అందించే రాయితీని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, ఎస్సీ కులాల సంక్షేమ, అభివృద్ధి శాఖ అధికారి వసంత కుమారి, ఈ.డి ఎస్సీ కార్పొరేషన్ శ్యాంసుందర్, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి యాదయ్య, ఇతర జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్ రాజలింగం, మాజీ మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్ , ఇతర ప్రజా ప్రతినిధులు, వివిధ కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకం

*బీబీనగర్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:*



సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకమని కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దూడల మధు గౌడ్ పేర్కొన్నారు. మండలంలోని జైనపల్లి గ్రామంలో ఆదివారం సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందజేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. సంక్షేమ పథకాలపై కొన్ని పార్టీలు తప్పుడు ప్రచారం చేయడాన్ని మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బెజ్జంకి నరేందర్ రెడ్డి నాయకులు మురిగాడి బాల నరసింహ్మా, మైలారం మహేష్, దొడ్డి వెంకటేష్, ఆరుముల్ల రాజు, తిక్క రమేష్, మైలారం కృష్ణ, బత్తుల జహంగీర్, సల్ల నవీన్, దూడల లింగం, పాండాల శ్రీకాంత్, మంగ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం

*ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 5 ప్రభాతవార్త:*



శ్రీరామనవమి వేడుకలను మండల వ్యాప్తంగా ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో శనివారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా వేకువ జాము నుంచి రామాలయాల్లో విశేష పూజలు నిర్వహించారు. అనంతరం సీతారాముల కల్యాణాన్ని కనులపండుగగా అర్చకులు జరిపించారు. మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఉత్సవ పోషకులు తుమ్మల సుజాత నర్సిరెడ్డి ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు యాస లక్ష్మా రెడ్డి, దిగోజు నర్సింహా చారి, కొడిత్యాల నరేందర్ గుప్తా, జన్నాయికోడే నగేష్, యాస కవిత ఇంద్ర రెడ్డి, పోతగాని మల్లేశం గౌడ్, ఏనుగు రాజి రెడ్డి, తుమ్మల మురళీధర్ రెడ్డి, బిసు ధనలక్ష్మి శ్రీ చందర్ గౌడ్, పంజాల నర్సయ్య గౌడ్ , కట్టెకోలా హన్మంతు గౌడ్, పాశం వినోద వెంకట్ రెడ్డి, నాగం లక్ష్మారెడ్డి, బత్తిని ఉప్పలయ్య, గుండెగాని ఐయిలయ్య, కందడి అనంత రెడ్డి, జక్కా శివారెడ్డి, గజరాజు కాశీనాద్, పొనగాని జహంగీర్ గౌడ్, కీసరి బాల్ రెడ్డి, బూరెడ్డి మల్లా రెడ్డి, ఏద్దు వెంకన్న, యాస కిరణ్ రెడ్డి, రంగ శేఖర్, చెరుకు విష్ణు, బూడిది శేఖర్, శిగ శ్రీను, బూడిది వెంకటేష్, జనగాం సోమేశ్, కీసరి గణేష్ రెడ్డి, ఉగ్గె నరేష్, లోడి వినోద్, గడ్డం హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 8న జరిగే రజక వృత్తిదారుల మండల సదస్సును జయప్రదం చేయండి

*రామన్నపేట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త*

రజక వృత్తిదారుల సమస్యలపై ఈనెల 8వ తేదీన రామన్నపేటలో జరిగే మండల సదస్సును జయప్రదం చేయాలని రజక వృత్తిదారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆవనగంటి స్వామి, జిల్లా నాయకులు బొడ్డుపల్లి లింగయ్య పిలుపునిచ్చారు. రామన్నపేట మండల కేంద్రం ఇతర గ్రామాల్లో తిరిగి కరపత్రం విడుదల చేసి వారికి తెలియజేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ రజక వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలు ఉపాధి కల్పన మార్గాలు అంశంపై సదస్సు జరుగుతుందని మండల వ్యాప్తంగా రజక వృతిదారులు పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు కొండూరి శంకర్, జిల్లా కమిటి సభ్యులు పొన్న ఉప్పలయ్య, వడ్లకొండ రమేష్, బోనగిరి శ్రీను, నడిగోటి రమేష్, అక్కెనపల్లి లింగయ్య, పొట్లచెర్వు శంకరయ్య, బొడ్డుపల్లి లింగస్వామి, మంద్ర మల్లేశం, అవనగంటి రవీందర్, పొట్లచెర్వు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

## ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

*భువనగిరి రూరల్ ఏప్రిల్ 5 ప్రభాతవార్త :*



ప్రభుత్వ పాఠశాలల బలోపేతం చేయుటకోసం బడ్జెట్‌లో 15!! నిధులు కేటాయించాలని, ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించాలని జిల్లా టియస్‌యుటిఎఫ్ శాఖ డిమాండ్ చేసింది. భువనగిరి గోపి విజ్ఞాన కేంద్రంలో శనివారం నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముక్కెర్ల యాదయ్య, మెతుకు సైదులు మాట్లాడుతూవిద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో కనీసం 15కేటాయించాలని క్రమంగా దీనిని 20కు పెంచాలని, వచ్చే విద్యా సంవత్సరం నుంచే ప్రాథమిక పాఠశాలల బలోపేతం కోసం ప్రత్యేక కేంద్రీకరణ జరగాలని, పాఠశాలల పర్యవేక్షణ వ్యవస్థను పటిష్టం చేయాలని కోరారు. వేసవి సెలవుల్లో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. బకాయి పడిన ఐదు వాయిదాల డిఎ ను వెంటనే విడుదల చేయాలని, పిఆర్సీ నివేదిక తెప్పించుకుని సంఘాలతో చర్చించి అమలు చేయాలని, ఉద్యోగులు, జర్నలిస్టుల ఆరోగ్య సంరక్షణ పథకం సక్రమంగా అమలు చేయాలని, సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి ఎంప్లాయీస్ జెఎసి ఆధ్వర్యంలో పోరాటానికి సిద్ధం కావాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు అక్కెనపల్లి వెంకటాచారి, మమత, కోశాధికారి ముత్యాలు, జిల్లా కార్యదర్శులు దొడ్డి స్వామి, రాజగోపాల్, సుధర్మారెడ్డి, కొణతం శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, రమణ రావు, శ్రీదేవి, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ రవి కుమార్, ఆడిట్ కమిటీ కన్వీనర్ జూకంటి కరుణాకర్ , సభ్యులు బాలయ్య, సాంస్కృతిక కమిటీ కన్వీనర్ దొడ్డి రవి, సోషల్ మీడియా కన్వీనర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు

*ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 5 ప్రభాతవార్త*

: సామాజిక సమానత్వం, అస్పృశ్యత నిర్మూలన కోసం బాబు జగ్జీవన్‌రాం చేసిన అవిశ్రాంత పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని భువనగిరి మోత్కూర్ మెయిన్ రోడ్డు వద్ద భారత మాజీ ఉప ప్రధాని డా,, బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా ప్రజా ప్రతినిధులు, దళిత సంఘాలు, కుల సంఘాలు, యువత సంఘాలు, వివిధ పార్టీల నాయకులు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జీవితమంతా దేశ సేవకు అంకితం చేసిన భారత నిర్మాణంలో నాలుగు దశాబ్దాలు అవిరాళ కృషి చేసిన మహోన్నతుడు బాబూజీ అని కొనియాడారు. బాబూజీ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. దేశ ఉప ప్రధానిగా దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం అన్నారు. సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన గొప్ప సంస్కర్త అని కొనియాడారు. కుల రహిత సమాజం కోసం, ఎస్సీ, ఎస్టీల శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడన్నారు. బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల్లో జగ్జీవన్‌రాం ఉత్సాహంగా పాల్గొనేవారని కీర్తించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ మండల ఇంచార్జీ మందుల లింగ స్వామి మాదిగ, శ్రీ రామలింగేశ్వర దేవస్థానం డైరెక్టర్ గట్టు శేఖర్ మాదిగ, సీనియర్ నాయకులు గట్టు రాములు మాదిగ, భూషి చంద్రయ్య మాదిగ, గట్టు శ్రీరాములు మాదిగ, మాదిగ విద్యార్థి సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల బాలరాజు మాదిగ, ఎమ్మార్పియస్ మండల, పట్టణ నాయకులు గట్టు జ్ఞానేశ్వర్ మాదిగ, మామిడి అనిల్ మాదిగ, మందుల విజయ్ మాదిగ, సూరారం మహేష్ మాదిగ, భూషి మహేష్ మాదిగ, మాదిగ ఉద్యోగుల సంఘం నాయకులు ఆడెపు భిక్షపతి మాదిగ, ముప్పిడి రాజు మాదిగ, కదిరే పరుశురాం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ

*బీబీనగర్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:*

మండలంలోని వెంకిర్యాల గ్రామానికి చెందిన మంద శేఖర్ కుటుంబానికి గాయపాక లక్ష్మయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు పాల భాస్కర్ గాయపాక ఆదివారం నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంద ఎల్లయ్య, యాకరి స్వామి, కుంట విజయభాస్కర్, చింతల సురేందర్, ఆకుల శ్రీశైలం, ఆకుల భాస్కర్, ఎండి. రఫీక్, ఆకుల లింగం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలునేడు కళ్యాణ మహోత్సవం





బీబీనగర్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

:యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నారు. స్వస్తి శ్రీ చాంద్రమానేన విశ్వవసు నామ సంవత్సరం చైత్ర శుద్ధ అష్టమి మొదలుకొని చైత్ర శుద్ధ ఏకాదశి మంగళవారం వరకు బ్రహ్మోత్సవాలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ టంటం లక్ష్మయ్య తెలిపారు. శనివారం అంకురార్పణం స్వస్తి వాచనం తో ఉత్సవాలు ప్రారంభమై రాత్రి ఎదురుకోళ్ళు కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. నేడు ఉదయం 11 గంటల 40 నిమిషాలకు శ్రీ స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితులు పరాంకుశం వేణు మాధవాచార్యులు లచే కన్నుల పండువగ నిర్వహించనున్నారు. సాయంత్రం స్వామివారి గరుడసేవ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏడవ తేదీ సోమవారం రాత్రి స్వామి వారి విమాన రథోత్సవం అంగరంగ వైభవంగా చేపట్టనున్నారు. 8వ తేదీ మంగళవారం సాయంత్రం 6 గంటలకు స్వామివారి చక్రవారి సేవ కార్యక్రమంతో ఉత్సవాలు ముగియనున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహి ంచనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ చైర్మన్ టం టం లక్ష్మయ్య కోరారు.

# సీతారామచంద్ర స్వామి ఆలయంలో పూజలు చేసిన ఎమ్మెల్సీ

భువనగిరి రూరల్ ఏప్రిల్ 5 ప్రభాతవార్త



:జిల్లా పర్యటనలో భాగంగా శనివారం భువనగిరికి విచ్చేసిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, కంచర్ల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందజేసి ఘనస్వాగతం పలికారు. అనంతరం మండల పరిధిలోని నందనం గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, జిల్లా మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ చింతల కృష్ణయ్య, బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పట్టణ, మండల అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, జనగాం పాండు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శులు రచ్చ శ్రీనివాస్ రెడ్డి, నీల ఓం ప్రకాష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి బీరు మల్లయ్య, జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, ఇట్టబోయిన గోపాల్, ఎనబోయిన జాంగిర్, తుమ్మల పాండు, కుశంగల రాజు,కంచి మల్లయ్య, సుభాష్ ,సురేష్, శివకుమార్,నాగు ,నితీష్ ,సూరజ్ సైదులు ,సతీష్ గౌడ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్‌రామ్ అశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

-మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త





బాబు జగ్జీవన్‌రామ్ అశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్118వ జయంతి సందర్భంగా అయన చిత్రపటానికి ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌తో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 35 ఏళ్ల కేంద్రమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఏకైక నాయకుడు బాబు జగ్జీవన్‌రామ్ అని, అనాటి స్వతంత్ర ఉద్యమం నుండి వారు నిత్యం బడుగు బలహీనవర్గాల తరుపు పోరాడుతూ ఎంతో మందికిస్ఫూర్తినిచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు గోపగాని మాధవి, సీనియర్ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, గాయం ఉపేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పొదిల శ్రీనివాస్, మాజీ ఎంపిటిసిబెజ్జం సాయి, గాలం వెంకన్నయాదవ్,25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, అమృతారెడ్డి, పట్టణ మహిళా అధ్యక్షురాలుఇంజమూరి లలిత, ధనావత్ భాస్కర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శనివారం డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతివేడుకలను ఎంపిడిఓ శేషగిరిశర్మ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ పి.కరుణాకర్‌రావు, ఉపకార నిర్వాణాధికారి నాగయ్య, జూనియర్ అసిస్టెంట్లు ఫెరోజ్‌ఖాన్, పోశయ్య,పంచాయతీ కార్యదర్శులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 118వ జయంతి సందర్భంగా అయన చిత్రపటానికి 35వ వార్డుమాజీ కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్ అధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నాయకులు దైద కాశయ్య, ఉబ్బపల్లి కాశయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ(ఆర్‌కె), గూడపూరి శ్రీనివాస్,చింతలచెరువు మురళి, దైద రవి, మహేష్, సృజన్, వెంకట్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.అదే విధంగామిర్యాలగూడ పట్టణ సమీపంలోని వైజంక్షన్‌రోడ్డు వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 118వ జయంతి సందర్భంగాతెలంగాణ మాదిక హక్కుల దండోరా అధ్వర్యంలో అయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర అధ్యక్షులు మొండికత్తి లింగన్న, ఇంచార్జి రేపూరి గురువయ్య, జిల్లా నరేందర్, మాతంగి సైదులు, ఇంజమూరి ఏడుకొండలు, అర్టిస్ట్ అజయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగాస్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో దళిత హక్కుల పోరాట సమితి అధ్వర్యంలో అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, దళిత హక్కుల పోరాట సమితిజిల్లా కో-కన్వీనర్ వల్లంపట్ల వెంకన్న, మండల కార్యదర్శి ఎండి సయ్యద్, జిల్లా యాదగిరి, దీరావత్ లింగానాయక్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# అట్టాహాసంగా సీతారామచంద్ర స్వామి కల్యాణోత్సవాలను ప్రారంభం

చౌటుప్పల్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త





చౌటుప్పల్ పట్టణంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థాన ఆవరణలో శ్రీరామ నవమి వేడుకలను శనివారం అట్టాహాసంగా ప్రారంభించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం విఘ్నేశ్వరపూజ, స్వస్తి వాచనం, దీక్షారాధన, అఖండ దీపారాధన, ధ్వజారోహణము, మంగళహారతి తదితర ధారి మ్రక కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు-సంధ్య దంపతులు, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, ధర్మకర్తలు కాంశెట్టి చంద్రశేఖర్, గుర్రం వెంకటేశం, వర్కాల వెన్నెల రవి, తూర్పాటి నర్సింహా, నాయకులు సుర్వి నర్సింహాగౌడ్, మొగుదాల రమేష్‌గౌడ్, గుజ్జుల సురేందర్‌రెడ్డి, మంచికంటి భాస్కర్‌గుప్తా, దాచేపల్లి ప్రకాస్‌గుప్తా, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, మునుకుంట్ల సత్యనారాయణగౌడ్, బొడిగె బాలక్రిష్ణగౌడ్, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, సామిడి రాఘవరెడ్డి, ఊడుగు మల్లేశం, కాంశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, సందగళ్ల విజయ సతీష్, బాల్యం వెంకటాచపతి, తాడూరి పరమేష్, మునుకుంట్ల జంగయ్యగౌడ్, పాశం రామాంజనేయులు, బొబ్బిళ్ల రాజేందర్, బొబ్బిళ్ల కాళేశ్వర్, దాడి సురేందర్‌రెడ్డి, నల్ల పర్వతాలు యాదవ్, వనం ధనుంజయ్య, బడుగు శ్రీరాములు, బడుగు బాలరాజు, గోశిక బాలనర్సింహా, గోశిక రవి, గోశిక నర్సింహా, వేద పండితులు పెద్ది సుధాకర్ ధర్మ, పెద్ది కిషోర్‌శర్మ, రోహిత్ మిశ్రా తదితరులున్నారు.

# శ్రీరామనవమి వేడుకలు ప్రారంభం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

శ్రీరామనవమి వేడుకలలో భాగంగా జిల్లా కేంద్రంలోని అలంకార్ సెంటర్ లో శ్రీ సీతారామ వసంత కళ్యాణ మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సీతారామ వసంత కళ్యాణ మహోత్సవం, 48వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం నుండి సోమవారం వరకు మూడు రోజుల పాటు నిర్వహించే వేడుకలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి.అంగరంగ వైభవంగా నిర్వహించే శ్రీరామనవమి వేడుకలకు స్వామి వార్ల ఉత్సవ విగ్రహాలను గీతా మందిరం నుండి అలంకార్ సెంటర్ లోని కళ్యాణ మండపం వరకు భక్తుల సీతారామ నామ స్మరణతో ఊరేగింపుగా తీసుకువచ్చారు. పోతుగంటి మనోహర్ మమత దంపతులచే సీతారామ కళ్యాణ వేడుకల ప్రారంభం సందర్భంగా కలశ స్థాపన కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం కళ్యాణ వేడుకలకు మహిళలు పసుపు కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం సీతారామ కళ్యాణ ఎదుర్కోలు మహోత్సవాన్ని నిర్వహించారు. నేడు అలంకార్ సెంటర్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కళ్యాణ మండపం వద్ద సీతారాముల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహక కమిటీ తెలిపారు. సీతారామ కళ్యాణ అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని అందించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు మీలా మహదేవ్, ప్రధాన కార్యదర్శి తోట శ్యాంప్రసాద్, పెద్దిరెడ్డి గణేష్, కాసం జగన్, వీర్లపాటి రమేష్, పోతుగంటి మనోహర్, మహంకాళి రమేష్, మురారిశెట్టి శ్రీధర్, గుడిపాటి సురేష్, అనిల్, ఉదయ్, గుడిపాటి రమేష్,బూర్ల మధు, రామినేని శ్రీనివాస్, యామా రవి, వందనపు రాజారావు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలి : విప్ బీర్ల ఐలయ్య

మోటకొండూర్ ఏప్రిల్ 5 ప్రభాత వార్త

అంబేద్కర్ రాసిన రాజ్యాంగఫలాలు అందరికీ అందాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో శనివారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ,జిల్లా ఇంచార్జి బొజ్జ సంధ్య రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగం అమలుకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువల పై ప్రజల్లో అవగాహన పెంచడంమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబెద్కర్ ని పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ మండలస్థాయిలోఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. గాంధీ అంబెద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. నేడు పేద బలహీన వర్గాలప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులే ముఖ్యం అన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు అంబెద్కర్ గాంధీ పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనల తో కూడిన ఒక పవిత్ర గ్రంథం అన్నారు రైతుల పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి ప్రభుత్వం 2వేల 858 కోట్లు ఖర్చు చేసి ప్రతి ఒక్క పేద కుటుంబానికి ప్రతి మనిషికి ఆరు కిలోల చొప్పున ప్రతి ఒకరికి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, మహిళల ను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ ఉద్దేశమని, ప్రభుత్వం ఏ సంక్షేమ పథకం ప్రారంభించిన ముఖ్యంగా ముందుగా మహిళలకు ప్రాధాన్యం ఇస్తుందని, అందులో భాగంగా మొదటిగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ,ప్రతి ఒక్క కుటుంబానికి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలు ద్వారా ప్రతి ఒక్క అర్హులకు సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని, ప్రతి ఒక్క కుటుంబానికి 500 కే గ్యాస్ ఇవ్వడం జరుగుతుందని, ప్రతి ఒక్క అర్హులైన పేద కుటుంబానికి ఇంటికి 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా సరఫరా చేయడం జరుగుతుందని, ప్రతి ఒక్క సంక్షేమ కార్యక్రమంలో మహిళలను చైతన్యం పర్చుతూ ముందంజలో ఉండేలా ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. ప్రభుత్వం వచ్చాక ఎన్నో బ్రిడ్జిలు నిర్మించి ఆలేరు నియోజకవర్గంలో 120 చెరువులు నింపి పంటలు సమృద్ధిగాపండించుకుంటున్నామని అన్నారు. నీళ్ల ,నిధులు, నియామకాలు అనేదే ప్రభుత్వ లక్ష్యమని దానికి అనుగుణంగా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. మండలంలో ప్రభుత్వ కార్యాలయాలను ఈ ప్రజా ప్రభుత్వంలో నిర్మించి తీరుతామని అన్నారు. మోటకొండూరు మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతామన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన గ్రామ శాఖ అధ్యక్షులను శాలువాతో బీర్ల ఐలయ్య సన్మానించారు కార్యక్రమంలో జై బాపు జై భీమ్, జై సంవిధాన్ జిల్లా ఇంచార్జ్ సంధ్యా రెడ్డి, కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, రాష్ట్ర నాయకులు య్నెల్లల సంజీవ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాస్కరుని రఘునాథరాజు, ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, డైరెక్టర్ లు ఇల్లందుల మల్లేష్ గౌడ్, తండ రంగయ్య, మాజీ జడ్ పి టి సి కోంతం మోహన్ రెడ్డి, జిల్లా నాయకులు సుబ్రహ్మణ్యం, భూమండ్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు నీలం పద్మ నరేందర్, మండల మహిళా అధ్యక్షురాలు బోయిని ఝాన్సీ, బోట్ల కవిత, వివిద గ్రామ శాఖల అధ్యక్షులు,



## పేదల ఆకలిని తీరుస్తున్న ప్రభుత్వం



ఆలేరు ఏప్రిల్ 5 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పేద ప్రజలకు అందిస్తున్న సన్న బియ్యంతో పేదల ఆకలి తీరుతుందని ఆలేరు కాంగ్రెస్ పార్టీ 6 వ వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం మున్సిపల్ 6వ వార్డు బహదూర్ పేట లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. గ్రామంలో నిరుపేదలు ఎక్కువగా ఉన్నారని వారికి సన్న బియ్యం వరం గా మారిందన్నారు. దొడ్డు బియ్యం పంపిణీ సమ యం లో పిల్లలు తినేవారు కాదని, నేడు ఆనందంగా తింటారని పేర్కొన్నారు. కుటుంబానికి సరిపడా బియ్యం కొనాలంటే వందల్లో అవుతుందని, నేడు ఉచితంగా అందిస్తున్న ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజి సర్పంచ్ కుళ్ళ నర్సింహులు, అంగడి ఆంజనేయులు, వట్టిపల్లి సిద్దిరాజు, శివ కుమార్, కమ్మంపల్లి శ్రీరాములు, గజరాజు ప్రకాష్, సారయ్య, ఎన్ ఎస్ యూ ఐ పట్టణ అధ్యక్షులు ఉత పవన్, పర్శి నరేశ్, సంగి రంజిత్, కవిత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

తుర్కపల్లి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం శ్రీ ఆంజనేయ స్వామికి గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి చందనాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పురోహితుడు అప్పల గోపాల శర్మ ,మాజీ సర్పంచ్ సింగం వెంకటేశం, గోధుమ కుంట రాములు ,కోన్నే జనార్ధన్, సురేందర్, సింగం వరుణ్, పోతరాజు రాములు, గ్రామ మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## పేద ప్రజలందరికీ సన్న బియ్యం పంపిణీ

మోటకొండూర్ ఏప్రిల్ 5 ప్రభాతవార్త

పేద ప్రజల కడుపు నింపాలనే లక్ష్యంతో దేశంలోనే ఎక్కడా లేనివిధంగా ప్రజా పంపిణీలో గొప్ప పథకానికి మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు మండల కేంద్రంలోని రేషన్ దుకాణంలో 2లో శనివారం సన్న బియ్యం పథకం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో జై బాపు జై భీమ్, జై సంవిదాన్ జిల్లా ఇంచార్జ సంద్యా రెడ్డి, కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, రాష్ట్ర నాయకులు య్నెల్లల సంజీవ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు కోంతం మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గంగాపురం



మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాస్కరుని రఘునాథరాజు, డైరెక్టర్ లు తండ పాండురంగయ్య, ఇల్లందుల మల్లేష్ గౌడ్, జిల్లా నాయకులు సుబ్రహ్మణ్యం, భూమండ్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు నీలం పద్మ నరేందర్, మండల మహిళా అధ్యక్షురాలు బోయిని ఝాన్సీ, బోట్ల కవిత, వివిద గ్రామ శాఖల అధ్యక్షులు, కార్యదర్శులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా బాబూ జగ్జీవన్ రావు జయంతి



అనంతగిరి ఏప్రిల్ 05 ప్రభాత వార్త:

దివంగత మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్ రావు జయంతిని మండల పరిధిలోని కొత్త గోల్ తండా గ్రామ పంచాయితీలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి అందే సతీష్, కార్యదర్శి స్వాతి ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి అందే సతీష్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఉప ప్రధానిగా, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సమ సమాజ దార్శనికుడిగా జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు మహోన్నతమైనవని కొనియాడారు. చిన్ననాటి నుంచే వివక్షను ఎదుర్కొన్న ఆయన కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారని చెప్పారు. స్వాతంత్ర్య పోరాటంలో క్రియాశీలంగా పాల్గొన్నారని అనంతరం దేశ స్వయంపాలనలో కేబినెట్ మంత్రిగా కార్మిక శాఖలో అనేక సంస్కరణలను తీసుకొచ్చారని కితాబునిచ్చారు. దేశ రక్షణ, వ్యవసాయం, టెలి కమ్యూనికేషన్స్ శాఖలకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని చెప్పారు. ఉప ప్రధానిగా దేశానికి ఎంతో సేవ చేశారని అన్నారు. ఆయన జయంతిని సమతా దివస్ గా జరుపుకోవడం జాతి కోసం వారు చేసిన సేవలకు దర్పణంగా నిలుస్తుందని అన్నారు. అంటరానితనం, కులం పేరుతో కొనసాగుతున్న సామాజిక వివక్ష సంపూర్ణంగా సమసిపోయే దిశగా మనందరం పని చేసినప్పుడే బాబు జగ్జీవన్ రామ్ కు ఘనమైన నివాళి అర్పించిన వారమవుతామని చెప్పారు.

## మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 5 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని 14వ వార్డులో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్, 14వ వార్డు ఇంఛార్జ కోలపూడి యోహాన్‌ల ఆధ్వర్యంలో పేదలకు సన్నబియ్యం అందించిన భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు, పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ గ్యాస్ పథకం, ఉచిత కరెంటు, ప్రతి ఒక్కరికి రూ.10 లక్షల రాజీవ్ ఆరోగ్య బీమా, సిఎం సహాయనిధి వంటి పథకాలతో పేదల జీవితాలలో వెలుగు లు నింపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుగ్గి సైదులు, కోలపూడి కాంతయ్య, ప్రవీణ్, వేముల నరేష్, నిఖిల్, ముువ్వ బాబు, నరేష్, గోపి, జగదీష్, మంగమ్మ, కస్తాల సైదులు, సలికంటి గణేష్, కుడితొట్టి ఏసు, జ్యోతి, పద్మ, కమల, తదితర మహిళలు పాల్గొన్నారు.



## ఆర్ట్‌విభాగంలో హుజుర్‌నగర్ గురుకుల విద్యార్థులకు 15 ఇంటర్నేషనల్ అవార్డ్స్



**హుజుర్‌నగర్ రూరల్,ఏప్రిల్ 05,ప్రభాతవార్త:** ముంబాయి కి చెందిన రంగోస్తవ్ సెలెబ్రేషన్స్ సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచం వ్యాప్తంగా నిర్వహించిన వివిధఆర్ట్ విభాగాల్లో పలుఅవార్డులు లభించినట్లు హుజుర్‌నగర్ తెలంగాణా సాంఘీక సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దున్న వెంకటేశ్వర్లు,డాక్టర్ నాగజాను సూరేపల్లి లు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.ఫిబ్రవరి లో రంగోస్తావ్ సెలెబ్రేషన్స్ సంస్థ వివిధ విభాగాలలో జరిపిన పోటీలలో హుజుర్‌నగర్ గురుకులంలో చదివే స్టూడెంట్స్ కి 15 ఇంటర్నేషనల్ అవార్డులు లభించినట్లు ఆ ప్రకటనలో తెలిపారు.రంగోస్తావ్ సెలెబ్రేషన్స్ సొసైటీ కలరింగ్,టాటూ మేకింగ్, స్కెచ్, గ్రీటింగ్ కార్డ్ మేకింగ్, కొలాజ్, ఫోటోగ్రఫీ, కార్టూన్ మేకింగ్, హ్యాండ్ రైటింగ్ విభాగాలలో ఇంటర్నేషనల్ అవార్డ్ లు లభించాయని పేర్కొన్నారు. స్టూడెంట్స్ కి అవార్డులు రావడానికి కృషి చేసిన ఆర్ట్ టీచర్ డాక్టర్ సూరేపల్లి నాగజాను ని అవార్డు లు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్, సిబ్బంది అభినందించారు.ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్,జూనియర్ ప్రినిపాల్,హౌస్ మాస్టర్లు వెంకన్న,రాంబాబు,డాక్టర్ అంజయ్య, క్రిష్ణయ్య, రాజశేఖర్, నవీన్, బాల లలిత,యాస్మిన్,ప్రమీల,జీనాథ్,రాణి,జ్యోతి, శ్రీనివాస్,పర్వీన్ లు అభినందనలు తెలిపారు.

# పండగ వాతావరణంలో సన్నబియ్యం పంపిణీ



**చింతపల్లి,5ఏప్రిల్,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడతున్న రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ సూచన మేరకు చింతపల్లి మండలంలోని తీదేడు,ఘడియగౌరారం,దేన్యతండా,కుర్మేడుతోపాటు వివిద గ్రామాల్లో లబ్దిదారులకు రేషన్‌షాపులద్వారా సన్నబియ్యంను శనివారం పండుగ వాతావరణంలో అధికారులు,ప్రజా ప్రతినిధులు ప్రారంభించి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ లేదని,మన తెలంగాణలో రాష్ట్రంలో మాత్రమే సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డి పేదల బాధను అర్థం చేసుకుని ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు.పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వారు తెలిపారు.ప్రతి నిరుపేద కుటుంబం సన్నబియ్యంతో భోజనం మూడు పూటలా తినాలని తెలిపారు.దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్‌కు,సిఎం రేవంత్‌రెడ్డికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తీదేడు మాజీ సర్పంచ్ కాయితి జితేందర్‌రెడ్డి,మాల్ మార్కెట్ డైరెక్టర్ రామవత్ హనుమనాయక్,బ్లాక్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు,మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్‌యాదవ్, మాజి సర్పంచ్ రావు వెంకటనరసింహారావు,కొరివి యాదగిరి,ధరణిపతి రమణారావు,సోనాగంవటి గోవర్ధనాచారి,గ్రామ శాఖ అధ్యక్షులు శివర్ల శంకర్‌యాదవ్, యూత్‌కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చింతకుంట్ల రాకేష్,సందే అక్కయ్య,సందే కిరణ్,మల్లిగారి యాదయ్య,గునమోని శ్రీనివాస్,దాసరి ముత్తయ్య,పల్లెటి నర్సింహ,కాయితి శ్రీనివాస్‌రెడ్డి, సోనాగంటి కృష్ణమాచారి,డీలర్లు బొడ్డు యాదగిరి,ముద్దం వెంకటయ్య, సందే ఏసే,సందే భిక్షం,పల్లగుట్టరాములు,బొడ్డు తిరుపతి,బొడ్డు లాలయ్య,వెంకటయ్య, శివర్ల శ్రీను,సందే వెంకట్,గ్రామ ప్రజలు, మహిళలు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలను సాధిద్దాం

**చింతపల్లి,5ఏప్రిల్,ప్రభాతవార్త:** బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను సాధిద్దామని ఎమ్మార్పిఎస్ రాష్ట్ర నాయకులు వింజమూరి కృష్ణ మాదిగ పేర్కొన్నారు.భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 118వ జయంతి సందర్భంగా శనివారం మండల కేంద్రంలో ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి ఎలేని కృషి చేశారని,ఆయన సేవలను యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎర్ర జగన్‌మాదిగ, కాన్సీరాం వ్యవస్థాపక అధ్యక్షులు బావాండ్లపల్లి చెన్నయ్యమాదిగ,సీనియర్ ఎమ్మార్పిఎస్ రాష్ట్ర నాయకులు మాసాని పెద్దయ్య,ఆరెకంటి జంగయ్య,సందే ఏసు,నల్లగొండ జిల్లా ప్రచార కార్యదర్శి కురుమేటి వెంకటరమణ,దేవరకొండ నియోజకవర్గ ఇన్చార్జ ఆరెకంటి యాదగిరి,చింతపల్లి మండల ఉపాధ్యక్షులు నల్ల కాశన్న,పోలె చంద్రశేఖర్, శెట్టిపల్లి రవీందర్,ఎర్ర కిరణ్,మురళి,జగన్, తదితరులు పాల్గొన్నారు.

## తీదేడు గ్రామానికి సీసీ కెమెరాలు బహుకరణ



**చింతపల్లి,5ఏప్రిల్,ప్రభాతవార్త:** జుక పవర్ ప్రైవేట్ లిమిటెడ్ గ్రిస్కో సోలార్ ఆధ్వర్యంలో శనివారం తీదేడు గ్రామపంచాయతీకి 8 సీసీ కెమెరాలు,కంప్యూటర్ సిస్టం, ఫర్నీచర్‌లను మాజీ తాజా సర్పంచ్ కాయితి జితేందర్‌రెడ్డికి అందజేశారు. జుక పవర్ ప్రైవేట్ లిమిటెడ్ గ్రిస్కో సోలార్ ఆధ్వర్యంలో గతంలో పాఠశాలలో బెంచీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుతోపాటు కంప్యూటర్ సిస్టం,ఫర్నీచర్‌లను అందించడం అభినందనీయం అన్నారు.వాటర్ ప్లాంట్ సిస్టం కూడా త్వరలోనే ప్రారంభమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రమావత్ హనుమ నాయక్,దాసరి శ్రీనివాస్ యాదవ్,కొరివి యాదగిరి,సత్తయ్య,మల్లయ్య, పాండయ్య,చంద్రయ్య, బాలవీయ్య,సోలార్ సిబ్బంది పాల్గొన్నారు.

## పగడాల జంగయ్యను పరామర్శించిన కంకణాల



**చింతపల్లి,5ఏప్రిల్,ప్రభాతవార్త:** చింతపల్లి మండల పరిధిలోని చాకలి శేరిపల్లి గ్రామానికి చెందిన పగడాల జంగయ్య ప్రమాదవశాత్తు గాయపడి బృంగి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న బిఆర్‌ఎస్‌పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి శనివారంహాస్పిటల్‌లో పగడాలజంగయ్యను పరామర్శించారు.ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు.మెరుగైన సేవలు అందించాలని వైద్యులతో మాట్లాడారు.ఆయన వెంట బిఆర్‌ఎస్ నాయకులు మాచర్ల శ్రీశైలం,పగడాల వెంకటేష్,పగడాల పెద్ద యాదయ్య,పగడాల పకీరు.పగడాల వినోద్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అదికారుల పర్యవేక్షణ కొరవడడంతో దళారుల చేతుల్లో మోసపోతున్న రైతులు

### హుజూర్‌నగర్ మాజీజెడ్పిటిసి,బిఆర్‌ఎస్ నియోజకవర్గ నాయకులు: కొప్పుల సైదిరెడ్డి



**హుజూర్‌నగర్ రూరల్,ఏప్రిల్05,ప్రభాతవార్త:** ప్రభుత్వఅదికారుల పర్యవేక్షణ కొరవడడంతో ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటుధర లేక దళారులు,మిల్లర్ల చేతుల్లో రైతులు మోసపోతున్నారని హుజూర్‌నగర్ మాజీ జెడ్పిటిసి,బిఆర్‌ఎస్ నియోజకవర్గ నాయకులు కొప్పుల సైదిరెడ్డి ఆరోపించారు.శనివారం హుజూర్‌నగర్ మండలంలోని వేపలసింగారం లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.నియోజకవర్గ వ్యాప్తంగా వరికోతలు పూర్తికావస్తున్నప్పటికి ధాన్యంకొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేదని ఆరోపించారు.దీంతో రైతులు ధాన్యం విక్రయించటానికి రైస్‌మిల్లులను ఆశ్రయిస్తే క్వింటాలకు 2100 నుండి 2200 రూపాయలకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల మేనిపెస్టోలో చెప్పిన విధంగా ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేయాలని ...గిట్టుబాటుధర,బోనస్ వంటి హామీలను అమలుచేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే రుణమాఫీ,రైతుభరోసా హామీలను అమలుచేయకపోవడం వలన రేవంత్ పాలనలో రైతులు మోసపోయారని గుర్తు చేశారు.రైతులు పూర్తిగా నష్టపోకముందే పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మిల్లర్స్ తో చర్చలు జరిపి రైతులకు గిట్టుబాటు ధరతో బాటు బోనస్ చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సమావేశంలో మాజీసర్పంచ్ అన్నెం శిరీషాకొండారెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి,సామల హరిలీలబ్రహ్మారెడ్డి,చడపంగు వెంకటేశ్వర్లు,సారెడ్డి భాస్కర్ రెడ్డితదితరులు పాల్గొన్నారు .

## బాబూ జగ్జీవన్‌రాం సేవలు స్ఫూర్తిదాయకం



**హుజూర్‌నగర్ రూరల్,ఏప్రిల్05,ప్రభాతవార్త:** హుజూర్‌నగర్ ఎంపిపి కార్యాలయంలో మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రాం118వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఇంచార్జీ ఎంపీడీవో లావణ్య ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో,స్వరాజ్యం సిద్ధించాక ఆధునిక భారతదేశ నిర్మాణంలోనూ స్ఫూర్తివంతమైన సేవలు అందించారని కొనియాడారు.జగ్జీవన్‌రాం జీవితపర్యంతం బడుగువర్గాల అభ్యున్నతికై కృషిచేశారని తెలిపారు.బడుగుల సామాజిక సమానత్వం, న్యాయంకోసం జీవిత కాలం పోరాడారని అన్నారు.మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకుపోవాలని అన్నారు. నివాళులు అర్పించిన వారిలో టైపిస్ట్ కేఎస్ నాగాంజనేయులు,కంప్యూటర్ ఆపరేటర్ ప్రసాదు,ఈసీ పిరవి తదితరులు పాల్గొన్నారు .

## ఢిల్లీ జంతర్ మంతర్‌లో బిసిల పోరుగర్జన

**చండూరు,5ఏప్రిల్,ప్రభాతవార్త:** బిసిల ఉద్యమ ప్రభంజనం కులగణన అలుపెరగని పోరాటం అని తెలంగాణ బిసి సంఘాల ఆధ్వర్యంలో జాజుల శ్రీనివాస్ నాయకత్వంలో ఇటీవల తెలంగాణ ప్రభుత్వం బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభలో తీర్మానం చేసి ఆమోదించి,కేంద్రానికి పంపిందని,దీనిని కేంద్రం ఆమోదించాలని ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద బిసి పోరుగర్జన మహాధర్నా కార్యాక్రమం చేపటడ్డం జరిగిందని బిసి విద్యార్థి సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు నల్ల మధు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పాల్గొన్నట్టు తెలిపారు.ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ 2025లో దేశవ్యాప్తంగా జనగణనతోపాటే కుల గణన నిర్వహించి వెనుకబడిన తరగతుల జనాభాదామాషా మేరకు విద్య,ఉద్యోగ,రాజకీయ రంగాల్లో సమాన వాటా ఇవ్వాలని,చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలని ,బిసి మహిళలకు సబ్‌కోటా ఇస్తూ మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.